

# ప్రాణ విజ్ఞానము

(THE SCIENCE OF PRÂNA)



డా॥ బేబి రాధ .ఎ
మణి .డి

ప్రాణ విజ్ఞానము (THE SCIENCE OF PRÂNA)




నేర్పబడే అంశాలు :

- మానసికోన్నతి
- గాయత్రీ యజ్ఞ విద్య
- ధ్యానము
- బయోవేదిక్ థెరపీ

దివ్య జీవన జ్ఞాన విజ్ఞాన కేంద్రము
(Centre for Science and Technology of Living)
Regd. No. 4/2009
ప్లాట్ నెం.235, 5-6-160, వైదేహినగర్,
వనస్థలిపురం, హైదరాబాద్ - 500 070.
మొబైల్: 94409 25876
E-mail: babys_akula@yahoo.co.in

Printed at : Srujana Graphics © 97010 55009




# ఈథరిక్ డబుల్

# ప్రాణ విజ్ఞానము

## (The Science of Prâna)

మూలం
ది ఈథరిక్ డబుల్
ఆర్థర్ ఈ. పావెల్




రచన

డా॥ బేబి రాధ .ఎ (ANGRAU)

మణి .డి (DRDO)



**దివ్య జీవన జ్ఞాన విజ్ఞాన కేంద్రము**

**(Centre for Science and Technology of Living)**

**Regd. No. 4/2009**

ప్లాట్ నెం.235, 5-6-160, వైదేహినగర్
వనస్థలిపురం, హైదరాబాదు - 500 070
మొబైల్: 94409 25876, 99663 07797

e-mail: babys_akula@yahoo.co.in
mani_missionrk@yahoo.co.in

**ప్రాణ విజ్ఞానము**
**(The Science of Prâna)**

రచన
**డా॥ బేబి రాధ. ఎ** (ANGRAU)
**మణి.డి** (DRDO)

మొదటి ముద్రణ
అక్టోబరు 14, 2010, సప్తమి, శరన్నవరాత్రులు
ప్రతులు : 1000

వెల : రూ. 80/-

ప్రతులకు
**దివ్య జీవన జ్ఞాన విజ్ఞాన కేంద్రము**
ప్లాట్ నెం.235, 5-6-160, వైదేహినగర్
వనస్థలిపురం, హైదరాబాదు - 500 070.
మొబైల్: 94409 25876, 99663 07797
e-mail: babys_akula@yahoo.co.in
mani_missionrk@yahoo.co.in

డి.టి.పి
దేవులపల్లి రేవతి శాస్త్రి (ANGRAU)

ప్రింటింగ్
సృజన గ్రాఫిక్స్
2-1-170/సి, ఓల్డ్ నల్లకుంట,
ఫీవర్ హాస్పిటల్ దగ్గర, హైదరాబాద్ - 44.
ఫోన్: 97010 55009

## కృతజ్ఞతలు

ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహకారాన్ని అందించిన నా సోదరుడు, శ్రీ ఎ. రామ్మోహన్ రావు గారికి, శ్రేయోభిలాషి, అనుభవజ్ఞులు, శ్రీ ఎస్.ఎస్. రావు గారు, సైంటిస్టు - ఎఫ్ (Retd., DMRL). సకాలంలో వారు అందించిన అమూల్యమైన ప్రూఫ్ రీడింగ్ సేవకి హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రచురణకు సహాయాన్ని అందించిన మిత్రులు, సహోద్యోగులు, శ్రీ కె.వి.ఎల్.ఎన్.పి. చౌదరి, శ్రీ కె.సతీష్, డా॥ ఉమాదేవి, డా॥ పి.వి.రావు, డా॥ ప్రవీణ్ రావు, డా॥ సుధీర్ కుమార్, డా॥ మాధవి, డా॥ సుజాత, డా॥ వాణి, డా॥ మణి, డా॥ చొక్కారెడ్డి, డా॥ సుహాసిని, శ్రీమతి నీలిమా వైష్ణవి, ఎన్.లక్ష్మీదేవి గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు. గురుదేవుల ఆశీస్సులు.

**దివ్య జీవన జ్ఞాన విజ్ఞాన కేంద్రము**
**హైదరాబాదు - 500 070.**



## విజ్ఞప్తి

ఒక వినూత్న ఒరవడిలో ఈ పుస్తకము, 'ప్రాణ-విజ్ఞానము' రూపు దిద్దబడింది. అందరూ ఆదరించాలనే ఆశయంతో 'ఆర్థర్ ఈ పావెల్' రచించిన 'ఈథరిక్ డబుల్' ఆధారిత అనువాదముతో పాటు, సులువుగా అర్థమవ్వాలని మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారు, ఈ సబ్జెక్టుపై ఇచ్చిన ఉపన్యాసాలు కూడా ఈ పుస్తకములో పొందుపరచబడ్డాయి. ప్రాణము శ్వాస కాదని, ఈ విజ్ఞాన పరమైన విషయము సమగ్రంగా సరియైన రీతిలో అర్థమవ్వాలని, బొమ్మలతో వివరణ ఇవ్వడానికి విశేష కృషి జరుపబడింది. కొంత అనుభవము కూడా జోడించబడింది.

మా జీవిత దృక్పథాన్ని విశాలవంతం చేసిన నవయుగ సూత్రధారి, పూజ్యులు, గురుతుల్యులు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారి అంత:ప్రేరణ వల్లే ఈ పుస్తకము రూపుదిద్దుకోవడం చాలా ముదావహము.

జన్మదిన శుభాకాంక్ష సుమాలుగా గురువు గారికి సమర్పిస్తూ...

ప్రేమతో
**బేబి రాధ**
**మణి**

## విషయ సూచిక


| క్రమ సం. | అధ్యాయము పేరు | పేజి నంబరు |
|---|---|---|
| 1. | ప్రాణమయ కోశము లేక ఈథరిక్ డబుల్ | 01 |
| 2. | ప్రాణ లేక జీవనీ శక్తి | 05 |
| 3. | శక్తి కేంద్రాలు | 11 |
| 4. | ప్లీహ కేంద్రము | 14 |
| 5. | వెన్నెముక అడుగు కేంద్రము | 17 |
| 6. | నాభి కేంద్రము | 18 |
| 7. | హృదయ కేంద్రము | 18 |
| 8. | గొంతు కేంద్రము | 19 |
| 9. | కనుబొమ్మల మధ్య కేంద్రము | 20 |
| 10. | శిరస్సు పై కేంద్రము | 21 |
| 11. | విసర్జనలు | 22 |
| 12. | ఫలితాల పట్టిక | 24 |
| 13. | కుండలిని | 27 |
| 14. | పరమాణువు గూడు | 30 |
| 15. | జననము | 32 |
| 16. | మృత్యువు | 34 |
| 17. | హీలింగ్ | 36 |
| 18. | వశీకరణము | 39 |
| 19. | డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారి ప్రవచనాలు | |
| | (ఎ) సెషన్ – 1 | 43 |
| | (బి) సెషన్ – 2 | 48 |
| | (సి) సెషన్ – 3 | 71 |
| | (డి) సెషన్ – 4 | 80 |

***Money is crystallised Praana***

ఘనీభవించిన ప్రాణ రూపమే డబ్బు

- వేదమూర్తి, తపోనిష్ఠ, యుగఋషి పండిత శ్రీరామశర్మ ఆచార్య



| *Time* | ⇌ | *Money* | ⇌ | *Praana* |
|---|---|---|---|---|
| సమయము | | డబ్బు | | ప్రాణ |

- డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ



అధ్యాయము 1

# ప్రాణమయ కోశము (లేక) ఈథరిక్ డబుల్

ఆధ్యాత్మిక విద్య నేర్చుకొనే ప్రతి విద్యార్థికి, మనిషి ఒక స్థూలదేహమేకాక ఇంకా అనేక సూక్ష్మ, మానసిక శరీరాలు కలిగియుంటాడని, వాటి ద్వారా స్థూలజగత్తులో ఎలా సంచరిస్తాడో ఇతర తలాలలో అదే విధంగా, ఆయా శరీరాలతో సంచరించవచ్చు, అని తెలుసు. ఆధ్యాత్మిక విద్యను నేర్చుకునే సాధకుడు భౌతిక పదార్థమును ఏడు రకాలుగ లేక విభిన్న సాంద్రత కలవిగా గుర్తిస్తాడు. అవి –

ఈ1 అటామిక్ (Atomic)

ఈ2 సబ్‌అటామిక్ (Sub-Atomic)

ఈ3 సూపర్ ఈథరిక్ (Super Etheric)

ఈ4 ఈథరిక్ (Etheric)

వాయుస్థితి (Gaseous)

ద్రవస్థితి (Liquid)

ఘనస్థితి (Solid)

స్థూలశరీర నిర్మాణములో పైన చెప్పిన అన్నిరకాల పదార్థాల కణాలు ఉపయోగించపడతాయి. (బొమ్మ 1) కాని, స్థూలశరీరాన్ని ముఖ్యంగా రెండు భాగాలుగా విభజించవచ్చు.

1. స్థూల, ద్రవ, వాయు కణాలతో నిర్మించబడ్డ అన్నమయ కోశము.

2. మిగతా నాలుగు అతి సూక్ష్మమైన భౌతిక కణాలతో (ఈ1 – ఈ4) నిర్మించబడిన ప్రాణమయ కోశము. ఈ 'ప్రాణమయ కోశాన్నే' (Etheric body) లేక 'ఈథరిక్ డబుల్' (Etheric double) అని అంటారు. ఆధ్యాత్మిక విద్యార్థులకు రెండు సుస్పష్టముగా వేరువేరుగా ఉండే ఈథరిక్ డబుల్, యాస్ట్రల్ బాడీల మధ్య గందరగోళము ఉండకూడదు. భారతీయులు ఆధ్యాత్మికతలో ఈథరిక్ డబుల్‌ని ప్రాణమయ కోశము లేక ప్రాణము యొక్క ఉపాధిగా చెబుతారు. రాజయోగము ప్రకారము ఈథరిక్ డబుల్ (ప్రాణమయ కోశము)ను సాంద్ర శరీరాన్ని (అన్నయమ కోశము) కలిపి ఆత్మ యొక్క 'స్థూల శరీరము'గా చెప్పవచ్చు.

స్థూల శరీరములోని ప్రతి స్థూల, ద్రవ, వాయు కణాలు, ఈథరిక్ ఎన్వలప్ (Etheric envelope) లేక ప్రాణకణముల తొడుగు కలిగి ఉంటాయి. అందువల్ల ప్రాణమయ కోశము స్థూల శరీరము యొక్క ఖచ్చితమైన నమూనాలా (duplicate) ఏర్పడుతుంది. అందుకే దీనిని 'ఈథరిక్ డబుల్' అంటారు. ఈథరిక్ డబుల్, సూర్యుడి నుండి వచ్చే జీవనీ శక్తిని గ్రహించడము, సరఫరా చేయడం వల్ల స్థూల శరీర ఆరోగ్యానికి సంబంధించిన ఆరోగ్య వలయంగా చెప్పుకుంటాం. పరిమాణములో సుమారు ఒక పావు అంగుళము శరీరము లేక ఆరోగ్య వలయము, చర్మము యొక్క ఉపరితలము పైన విస్తరించి ఉంటుంది. కాని సాధారణముగా ఆరోగ్య వలయము చర్మము కంటే పైకి అనేక అంగుళములు విస్తరించి ఉంటుంది. స్థూల, ప్రాణమయ శరీరాలు ఇంత దగ్గరగా పెనవేసుకుని ఉంటాయి కనుక భౌతిక శరీరాన్ని శుద్ధి చేసే చర్యలన్నీ ప్రాణమయ కోశాన్ని (Etheric body) కూడా శుద్ధి చేస్తాయి. 'ఈథరిక్ డబుల్' లో ఉండే ఈథరిక్ పదార్థంలోని నాలుగు విభిన్న కణాలు ఈ విధంగా ఉంటాయి.

1. ఈథరిక్ (ఈ4) : విద్యుత్తుకు, శబ్దానికి వాహకముగా పని చేస్తుంది.

2. సూపర్ ఈథరిక్ (ఈ3) : కాంతికి వాహకము.

3. సబ్ అటామిక్ (ఈ2) : సూక్ష్మ విద్యుత్ వాహకము

4. అటామిక్ (ఈ1) : మస్తిష్కము నుండి మస్తిష్కానికి ఆలోచనల సంప్రేక్షణాలకు వాహకము.



**థియోసఫీ ప్రకారము ఈథరిక్ కణాల ఉదాహరణలు:**

| గుప్తజ్ఞాన రసాయన శాస్త్రము | భౌతిక శాస్త్రము | ఉదాహరణ |
|---|---|---|
| ఈ1 – అటామిక్ | విద్యుత్కణ సంబంధ | ఎలక్ట్రాను |
| ఈ2 – సబ్ అటామిక్ | ధన కేంద్రకం | ఆల్ఫ అణువు |
| ఈ3 – సూపర్ ఈథరిక్ | తటస్థ కేంద్రకం | న్యూట్రాన్ |
| ఈ4 – ఈథరిక్ | పరమాణువు | అప్పుడే ఏర్పడిన నైట్రోజన్ హైడ్రోజన్ పరమాణువు |
| వాయు | అణువు | హైడ్రోజన్, నైట్రోజన్ లేక వాయు పదార్థాలు |

'ఈథరిక్ డబుల్', లేత ఊదారంగులో లేక నీలి-గ్రే రంగులో ఉండి, కొద్దిగా ప్రకాశవంతముగా కనబడుతుంది. స్థూల శరీరాన్ని బట్టి గరుకుగాను లేక నున్నగాను ఉంటుంది.

'ఈథరిక్ డబుల్' రెండు ముఖ్యమైన పనులు నిర్వర్తిస్తుంది.

1. ప్రాణశక్తిని గ్రహించి భౌతిక శరీరానికి సరఫరా చేయడం.

2. కామమయ శరీరానికి (యాస్ట్రల్ బాడీ), స్థూల శరీరము లేక అన్నమయ కోశానికి మధ్య వారధిగా ఉండటం. తద్వారా భౌతిక ఇంద్రియాల అనుభవాలను ఈథరిక్ మెదడు (Etheric brain) ద్వారా, కామమయ శరీరానికి అందించడం. దానిపైన ఉన్న ఉచ్ఛ చేతనత్వ అనుభూతులను భౌతిక మెదడు (Physical brain) మరియు నాడీ వ్యవస్థ (Nervous system) కి అందజేయడం.

ఇంతే కాక, 'ఈథరిక్ డబుల్' తనలో కొన్ని శక్తి కేంద్రాలను అభివృద్ధి పరచుకొని ఈథరిక్ ప్రపంచం మరియు అనేక రకాలైన ఈథరిక్ మూల లక్షణాలను గుర్తించగలుగుతుంది. ఈథరిక్ డబుల్‌కి స్వతంత్ర ఉనికి లేదు. ఇది భౌతిక శరీరములోని భాగము మాత్రమే. సాధారణముగా, ఆరోగ్యవంతమైన వ్యక్తి యొక్క ఈథరిక్ డబుల్‌ని వేరుచేయడం చాలా కష్టము. ప్రమాదము వలన గానీ, మత్తు పదార్థాల వలన గానీ,

మెస్మరిజమ్, హిప్నటిజమ్ (వశీకరణము) వల్ల గానీ ఈథరిక్ డబుల్ వేరుచేయబడవచ్చు. ఈథరిక్ డబుల్ మస్తిష్కానికి, ఉన్నత చేతనత్వానికి (higher consciousness) మధ్య సమన్వయము లేక అనుసంధానకర్త కనుక, స్థూల శరీరములో ప్రాణమయ కోశము వేరుపడినపుడు శరీరము బాహ్య స్మృతిని కోల్పోతుంది. అంతేకాక కామమయ చేతనత్వము యొక్క స్పందనలు బాగా తగ్గిపోతాయి. ఎందుకంటే కామమయ కణాలకంటే ఎక్కువ సాంద్రత కలిగిన ఈథరిక్ కణాలు, కామమయ శరీరాన్ని (Astral body) చుట్టుకుని ఉంటాయి కనుక. అందువలన, ఇచ్చిన మత్తు ప్రభావము తగ్గినపుడు మత్తులో జరిగిన సంఘటనలు స్థూల శరీరము మస్తిష్కములో గుర్తుండవు. ఈథరిక్ బాడీకి స్థూల శరీరానికి ఎంత దగ్గర సంబంధం ఉన్నదంటే ఈథరిక్ డబుల్‌కి దెబ్బ తగిలితే దాని ప్రభావము ఒక వ్రణము (Lesion) లాగ ఏర్పడుతుంది. ఇటువంటి సంఘటనను 'ప్రతిఘాతం' (repurcussion) అంటారు. ఇటువంటి ప్రభావము, కామమయ శరీరము (Astral body) వలన కూడా జరుగవచ్చు. ఈథరిక్ పదార్థము కంటికి కనిపించకపోయినా, భౌతిక పదార్థము కనుక చల్లదనము, వేడి, అధిక సాంద్రతను కలిగిన ఆమ్లములతో ప్రభావితమౌతుంది.

చాలాసార్లు, అవయవచ్ఛేదనం (amputation) జరిగిన తరువాత కూడా తీసివేసిన భాగము యొక్క అంగము లేని ప్రదేశములో నొప్పి కలగటము గమనిస్తూ ఉంటాము. దీనికి కారణమేమిటంటే, భౌతిక అంగము లేకపోయినా దానియొక్క ఈథరిక్ శరీరము అక్కడే ఉండటము. దివ్యదృష్టి గలవారు దీనిని చూడగలుగుతారుకూడ.



అధ్యాయము 2

# ప్రాణ లేక జీవనీ శక్తి

సూర్యుడి నుండి అనేక శక్తిధారలు వస్తున్నప్పటికి అందులో మూడు శక్తిధారలను (బొమ్మ 2) ముఖ్యముగ గుప్తజ్ఞానులు (Occultists) గుర్తించారు, అవి:

1. ఫోహట్ లేక విద్యుచ్ఛక్తి (Fohat or Electricity)
2. ప్రాణా లేక జీవనీ శక్తి (Prana or Vitality)
3. కుండలిని లేక సర్పాగ్ని (Kundalini or serpent fire)

ఈ శక్తులు తమ ప్రత్యేక లక్షణాల వల్ల ఒకదానికొకటి రూపాంతరణ చెందవు.

ఫోహట్ (Fohat) లేక విద్యుచ్ఛక్తి (Electricity) అనగ మనకు తెలిసిన అనేక విధములైన భౌతిక శక్తులు, ఉదా॥ అయస్కాంత శక్తి, కాంతి, వేడిమి, శబ్దము, రసాయనిక చర్యలు, గతి శక్తి మొదలగునవి, ఇవన్నీ భౌతిక శక్తులు కాబట్టి, ఒకదానికొకటి రూపాంతరణ చెందుతాయి.

ప్రాణ లేక జీవనీశక్తిని ఇంకా భౌతిక విజ్ఞాన శాస్త్రజ్ఞులు గుర్తించలేదు. కానీ, వీరిలో కొంతమంది బహుశ దీని ఉనికిని అనుమానిస్తున్నారేమో.

కుండలిని లేక సర్పాగ్ని గురించి చాలా తక్కువమందికి తెలుసు. విదేశీ శాస్త్రజ్ఞులకు దీనిగురించి ఏమి తెలియదు, దీని గురించి ఊహలుకూడ లేవు. ఈ మూడు శక్తులు ఖచ్చితంగ వేరువేరుగా ఉంటాయి. ఈ స్థాయిలో వీటిని ఒకదానికొకటిగ మార్చలేము. ఈ విషయాన్ని గుప్త జ్ఞాన విద్యార్థులు నిరంతరము గుర్తుంచుకోవాలి. ఈ మూడు శక్తులు ఫోహట్, ప్రాణ, కుండలిని – సూర్యుడి యొక్క ప్రమేయము లేకుండా బహిర్గతమయ్యే సహజశక్తులు.

ప్రాణ అనగ జీవించుట (లేక) జీవనీశక్తి. శ్వాస పీల్చుకునే శక్తి. అందువలన ప్రతి తలములో ఉన్న జీవితాన్ని (life), ఆ తలముయొక్క ప్రాణ అనవచ్చు. అందువలన, ప్రతి

ప్రాణిలో ఉన్న శ్వాస (life breath) ప్రాణము. ప్రాణ అనగ సంపూర్ణ జీవన శక్తుల (life forces) కలయిక. శంకరాచార్యులవారు ప్రాణ అనగ – క్రియాశక్తి అని నిర్వచించారు. అంటే పనిచేయగలిగే సామర్థ్యము.

ఆధునిక భాషలో, ప్రకృతిలో ఉన్న ప్రతి భౌతిక కణాన్ని (cell) కలిపి ఒక ఖచ్చితమైన జీవిగా నిలిపి ఉంచేది ప్రాణము. ప్రాణ లేని శరీరము కేవలము కణ సముదాయము మాత్రమే. శరీర పంచకోశాలు, తళ తళ మెరిసే బంగారు జీవితపు గూడు (life web) ఉనికి ప్రాణము వల్లనే సాధ్యము. సూత్రాత్మ యొక్క బుద్ధితల కణాలతో, ఒకే సూత్రముతో నిర్మించబడిన ఈ క్లిష్టమైన జీవితపు గూడుతో కూడిన శరీరాన్ని నిలిపేది ప్రాణమే.

ప్రాణశక్తిని, బ్రతికి ఉన్న ప్రతి జీవి స్వీకరించి, బ్రతుకుతుంది. ప్రాణశక్తి నాడీ వ్యవస్థలో ఎక్కువైనా, రోగాలు, మృత్యువు రావచ్చు. అదేవిధముగ అవసరమైనదానికన్నా తక్కువైనా అలసట, చివరికి మృత్యువు రావచ్చు.


పరమ గురువు హెచ్.పి. బ్లావెట్స్కి ప్రాణమును – ఆక్సిజన్‌తోను, ఈథరిక్‌డబుల్‌ను – నైట్రోజన్‌వాయువుతోను పోల్చారు. నైట్రోజన్ జడ (inert) వాయువు. ఈథరిక్ డబుల్ స్తబ్ధ వాహకము. ప్రాణము జీవనీశక్తి. ఆక్సిజన్ – సక్రియతత్త్వము. నైట్రోజన్ – ఆక్సిజన్‌ల మిశ్రమము మనము పీల్చుకునే గాలిలో చాలా అవసరము.

పిల్లిలో ప్రాణశక్తి చాలా అధికముగా ఉంటుంది కనుకనే పిల్లి హత్యను మహాపాపము అంటాము. ఇందువల్లనే ఈజిప్ట్‌లో పిల్లికి పవిత్రస్థానము ఇవ్వబడింది.


భౌతికతలములో ప్రాణశక్తి ఖనిజాలను నిర్మించడమేగాక వృక్ష, జంతు, మానవ శరీరాలలో రకరకాల కణజాలాలను తయారుజేస్తుంది. వానిలో ఉన్న ఈ ప్రాణశక్తి బాహ్యపరిస్థితులకు స్పందిస్తుంది కూడ.

స్థూల ప్రాణ (Physical praana), కామమయ ప్రాణ (astral praana) తో కలిసినప్పుడు నాడీ పదార్థము (nerve matter) ఏర్పడుతుంది. ఇదే సుఖము, నొప్పిని అనుభవింపజేస్తుంది. ఈ నాడీ పదార్థ కణాలు ఆలోచనల ప్రభావమువలన దారులు లేక పోగులు (fibres) గా అభివృద్ధి చెందుతాయి. ఈ పోగులలో అదే ప్రాణ భౌతిక, కామమయ, మానసిక ప్రాణాల కలయిక.

భౌతిక తలములోని కణాలలో ప్రాణ, సర్పిలంలో తిరుగుతుంటుంది. మన పరిణామక్రమములోని గొలుసులో, పరమాత్మ (monadic life), మొదటి వృత్తంలో ఆత్మ – బుద్ధి – మనస్సు (spiritual triad) ద్వారా ప్రవహించి మొదటి సర్పిలం సమూహాన్ని



బొమ్మ 1 : ఏడు సాంద్రతలను కలిగిన మానవ శరీరము





(spirillae set) జాగృతము చేస్తుంది. వీటిని, భౌతిక శరీరాన్ని ప్రభావితము చేసే ప్రాణిక్ తరంగాలు (pranic currents) ఉపయోగించుకుంటాయి.

రెండవ వృత్తంలో పరమాత్మ రెండవ సర్పిల సమూహాన్ని జాగృతము చేస్తుంది. దీనిద్వారా 'ఈథరిక్ డబుల్'తో సంబంధము ఉన్న ప్రాణ స్పందిస్తుంది. మూడవ వృత్తంలో మూడవ సర్పిలం సమూహం పరమాత్మ ద్వారా జాగృతమైనపుడు, కామమయ ప్రాణ ప్రవహించి సుఖదు:ఖాల అనుభూతిని కలుగజేస్తుంది. నాల్గవ వృత్తంలో పరమాత్మ జీవం, నాల్గవ సర్పిల సమూహాన్ని జాగృతం చేస్తుంది. అప్పుడు ఈ కణాలు కామ-మానసిక ప్రాణాకి వాహకముగా అవుతాయి. ఈ కణాలతోనే ఆలోచించగలగటానికి అనువైన మెదడు తయారవుతుంది.

ఇంతవరకు సాధారణ మానవజాతి చేరుకున్నది. కొన్ని యోగవిధానాలు (వీటిని జాగ్రత్తగా ఉపయోగించాలి లేకపోతే మస్తిష్కము దెబ్బతింటుంది. ఐదవ మరియు ఆరవ సర్పిల సమూహాల్ని జాగృతము చేస్తాయి. ఇవి ఉచ్ఛచేతన రహదారులుగా పని చేస్తాయి.

పరమాణువులోని ఏడు సర్పిలాలను, పరమాణువులో వున్న పది సుడిగుండములు (whirls) ఒకటిగా భ్రమ చెందకూడదు. ఈ "సుడిగుండాల్లో" మూడు ముతకగా (coarser) వుంటాయి. ఏడు సున్నితంగా ఉంటాయి. మూడు ముతక సుడిగుండాలలో మూడు విభిన్న విద్యుచ్ఛక్తులు ప్రవహిస్తువుంటాయి. ఏడు సున్నిత సుడిగుండాలు అన్ని రకాల ఈథరిక్ తరంగాలకు స్పందిస్తాయి. ఉదా :- శబ్దము, వేడిమి, వెలుతురు మొదలైనవి.

స్థూలంగా చెప్పాలంటే, ప్రకృతిలోని, ఇంకా వ్యక్తిలోని సృజనాత్మక జీవనీశక్తియే ప్రాణ. సీక్రెట్ డాక్ట్రిన్ (గోపనీయ సిద్ధాంతం, Secret Doctrine) సూర్యుడిని జీవనీ శక్తి (vital force) యొక్క భాండాగారంగా తెలుపుతుంది. శరీరములో అన్నమయకోశ కణాలతో నిర్మించబడ్డ నాడీ కేంద్రాల నుండి భౌతిక శరీరాన్ని నియంత్రణ చేసేది ఈ జీవనీ శక్తియే.

గమనించవల్సిన విషయము ఏమిటంటే నాడులు, భౌతిక శరీరములో ఉన్నా, భౌతికశరీరము సంవేదనలను అనుభవించలేదు. కేవలము గ్రాహకము మాత్రమే. భౌతిక అనుభూతులను ఈ ప్రాణ సంవేదనలుగా తీసుకువెళ్ళి ప్రాణమయ కోశానికి పైన ఉన్న కామమయ, మనోమయ కోశాలకి అందజేస్తుంది. ఈ విధముగా, ప్రాణ ఇంద్రియ చర్యలను భౌతిక అవయవాలకి, అలాగే భౌతిక తరంగాలను ఇంద్రియ కేంద్రాలకు అందించడంలో మాధ్యమంగా పనిచేస్తుంది.

ఖనిజ, వృక్ష, జంతు శరీరాలలో క్రమక్రమముగ కామమయ చేతనత్వపు ప్రభావాలు,

'ఈథరిక్‌డబుల్' యొక్క ప్రాణని ఉత్తేజపరచి వాటికి తగిన నాడీ వ్యవస్థను తయారుచేసుకుంటాయి.

ఈ విధముగా చేతనత్వముద్వారా ప్రేరణ పొందిన ఇచ్ఛాపరమైన అనుభూతులు కామమయ తరంగాలను కలుగజేస్తాయి. ఇవి మళ్ళీ ఈథరిక్‌పదార్థములో తరంగాలు కలుగజేస్తాయి. వాస్తవానికి, ప్రేరణ (impulse), చేతనత్వము ద్వారా వచ్చినప్పటికి, నాడీ వ్యవస్థ సంరచన ఈథరిక్ లక్షణాల జీవం (etheric nature spirits) ద్వారా చేయబడుతుంది. వాటికి దిశానిర్దేశము మూడవ (మౌలిక) జగత్తు (third elemental kingdom) లో ఉన్న దేవతలు మరియు ఆత్మల సమూహము (group soul) ద్వారా పనిచేస్తున్న బ్రహ్మ (logos) ద్వారా జరుగుతుంది.

మొదట కామమయ శరీరములో బాహ్యజగత్తునుండి వచ్చే స్పందనలను రిసీవ్ చేసుకుని స్పందించే కేంద్రము ఏర్పడుతుంది. ఈ కేంద్రము నుండే తరంగాలు ఈథరిక్ శరీరానికి చేరుకుంటాయి. ఇక్కడ ఈథరిక్ కణాల సుడిగుండాలు ఏర్పడి తమచుట్టూ ఘనభౌతిక కణాలను ఆకర్షించుకుంటాయి. ఈ విధముగ ఆకర్షించబడిన భౌతిక కణాలు, నాడీ కణాలుగా మరియు కణ సమూహాలుగా తయారవుతాయి. ఇవి భౌతికజగత్తునుండి వచ్చే స్పందనలను కామమయ శరీరములోని కేంద్రాలకు అందజేస్తాయి. ఇలా, భౌతిక, కామమయ కేంద్రాలు పరస్పరము చర్య జరుపుకుంటూ తద్వారా భౌతిక, కామమయ కేంద్రాలు ఎక్కువ క్లిష్టంగాను, ఎక్కువ ఉపయుక్తంగాను అవుతాయి. మొదట సహానుభూతి వ్యవస్థ (sympathetic system) యొక్క నాడీకణాలు నిర్మించబడతాయి. ఇవి నిర్మించబడటానికి కారణము కామమయజగత్తునుండి వచ్చే ప్రేరణలు ఆ తర్వాత, సెరిబ్రో–స్పైనల్ వ్యవస్థ (cerebro-spinal system) మానసిక జగత్తునుండి వచ్చే స్పందనల వలన ఏర్పడుతుంది.

సహానుభూతి వ్యవస్థ నిరంతరము కామమయ కేంద్రాలతో ప్రత్యక్షంగా అనుసంధానమై ఉంటుంది. కానీ ఇక్కడ గుర్తుంచుకోవల్సింది ఏమిటంటే, ఈ కామమయ కేంద్రాలు, కామమయ చక్రాలు కావు. ఈ కామమయ కేంద్రాలు కామమయ కోశము యొక్క కణాల సమూహం మాత్రమే. ఇవి తర్వాత భౌతికశరీరములో విభిన్న అంగాలను తయారుచేసే కేంద్రాలుగా ఉపయోగపడతాయి. కామమయ చక్రాలు పరిణామక్రమములో చాలా తర్వాత ఏర్పడతాయి.

ఈ కేంద్రాలనుండి (చక్రాలు కావు) భౌతికశరీరములో పది అవయవాలు ఏర్పడతాయి. అవే జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు. ముద్ర లేక గుర్తులను గ్రహించే



ఐదు జ్ఞానేంద్రియాలు. ఇవి మస్తిష్కములో ఉన్న ఇంద్రియ కేంద్రాలు (sense centres), అనగా: కళ్ళు, చెవులు, నాలుక, ముక్కు మరియు చర్మానికి సంబంధించినవి. చేతనత్వము నుండి బాహ్యజగత్తుకు స్పందనలను అందజేయటానికి ఐదు కర్మేంద్రియాలు లేక క్రియా ఇంద్రియాలు (action senses) ఏర్పడతాయి. ఇవి మస్తిష్కములోని చాలక కేంద్రాలు. ఇవి చేతులు, కాళ్ళు, స్వరపేటిక, జనన మరియు విసర్జన అవయవాలకు సంబంధించినవి.

విద్యార్థులు ముఖ్యముగా గమనించవలసిన విషయమేమిటంటే నరాలలో ప్రవహించే ప్రాణము, వ్యక్తి యొక్క అయస్కాంతత లేక శరీరములోని నాడీ ద్రవము కాదని. ఈ నాడీద్రవము లేక అయస్కాంతత నరాన్ని ఆవృతం చేసే ఈథరిక్ పదార్థ పూతతో రక్తనాళాలలో రక్తము ప్రవహించినట్లు ప్రవహిస్తుంది. ఏ విధముగ నెత్తురు శరీరానికి ఆక్సిజన్ అందజేస్తుందో అదేవిధముగా ఈ నాడీ ద్రవము (nerve fluid) ప్రాణాన్ని అందజేస్తుంది.

భౌతికశరీరములోని కణాలు నిరంతరము ఆహారము, నీరు, గాలి వల్ల లభించే క్రొత్త కణాలతో నిర్మితమౌతాయి. అదేవిధంగా ఈథరిక్ శరీర కణాలు, కొత్త ఈథరిక్ కణాలద్వారా నిర్మించబడతాయి. ఇవి మన శరీరములోకి తీసుకున్న ఆహారము, పీల్చుకున్న గాలి మరియు ప్రాణా ద్వారా లభిస్తాయి. ఇవి జీవనీ శక్తి మాత్రల ద్వారా మనకి లభిస్తాయి.

ప్రాణా లేక జీవనీశక్తి (vitality) అన్ని తలాలలోను, భౌతిక, కామమయ, మానసిక మొదలగు తలలో విభిన్నంగా ఉంటుంది. ప్రాణ లేక ఒకే జీవం, విశ్వం యొక్క చక్రంలోని ఏడు ఆధారాల వంటి చువ్వలతో (spokes) కలుపబడుతుంది (అధర్వణవేదం 11, 4).

కానీ, ప్రస్తుతం భౌతిక జగత్తులోని ప్రాణా ఎలా ఉంటుందో తెలుసుకుందాము. భౌతిక తలములో ఉన్న ప్రాణము కూడ ఏడు రకాలుగ విభజింపబడుతుంది. ఏడు తలాలలోనూ ప్రాణము నలభైతొమ్మిది జీవన శ్వాస (life breaths) గా ఉంటుంది. ప్రాణశక్తి, వెలుతురు, వేడి మొదలగువాటితో పోలిస్తే భిన్నంగా ఉన్నా, భౌతిక తలములో దాని అభివ్యక్తీకరణ సూర్యుని కాంతిపై ఆధారపడివుండటము గమనించవచ్చు. సూర్యకాంతి ఎక్కువగా ఉంటే భౌతిక తలములో ప్రాణశక్తి ఎక్కువగా ఉంటుంది. సూర్యకాంతి తగ్గినప్పుడు ప్రాణశక్తి కూడ సన్నగిల్లుతుంది.

సూర్యుని నుండి ఆవిర్భవించిన ప్రాణము పృథ్వి చుట్టూ ఆవరించివున్న కోటానుకోట్ల మూల భౌతిక పరిమాణువులలోకి (ultimate physical atoms) ప్రవేశిస్తుంది. నాల్గవ తలము (Fourth dimension) నుండి వచ్చే ఈ ప్రాణిక్ శక్తి దివ్య దృష్టి ఉన్నవారికి పరమాణువు లోపలనుండి ఉబికివస్తున్నట్లుగా కనిపిస్తుంది, (బొమ్మ – 3).


ఈ విధంగా పరమాణువు లోనికి రెండు శక్తులు లోనుండి ప్రవేశిస్తాయి. మొదటిది లోగోస్ యొక్క సంకల్పశక్తి. ఇది పరమాణువు స్వరూపము స్థిరముగా ఉండటానికి ఉపయోగపడుతుంది. రెండవది, ప్రాణశక్తి. గుర్తుంచుకోవల్సినది ఏమిటంటే, సంకల్ప శక్తి సూర్య బ్రహ్మ (solar deity) యొక్క మూడవ దిశ (third aspect) నుండి వస్తే, ప్రాణా సూర్యుని యొక్క రెండవ దిశ (second aspect) నుండి వస్తుంది. పరమాణువుల మీద ప్రాణము యొక్క ప్రభావము ఫోహట్ (విద్యుత్తు, కాంతి, వేడి మొదలగునవి) కంటే భిన్నముగా ఉంటుంది. ఫోహట్ యొక్క ప్రభావము పరామాణువు మీద బాహ్యజగత్తు నుండి పడుతుంది. ప్రాణశక్తి ప్రభావము లోపల నుండి వస్తుంది, (బొమ్మ 4).

మూల భౌతిక పరమాణువు యొక్క ఉపరితలము మాత్రమే బొమ్మ (4)లో చూపబడింది. సూర్యునినుండి వచ్చిన ప్రాణము మూల భౌతిక పరమాణువులో ప్రవేశించి దానిని కాంతివంతము చేస్తుంది. మూల భౌతిక పరమాణువులో ప్రవేశించిన ఈ ప్రాణము దానికి ఆకర్షణశక్తిని కలుగజేస్తుంది. తక్షణమే అది ఇంకొక ఆరు మూల భౌతిక పరమాణువులను తన దగ్గరకు లాక్కుంటుంది. దీనినే 'జీవనీశక్తి మాత్ర' (vitality globule) అని అంటారు, (బొమ్మ 5(i), 5(ii)).


సూర్యుడు బాగా వెలుగుతూ ఉన్న రోజు వాటి విశేషమైన కాంతి, సక్రియతల వల్ల ఈ జీవనీ శక్తి మాత్రలను సులభముగానే చూడవచ్చు. వీటిని చూడటానికి సులభ ఉపాయము ఏమిటంటే వీపు సూర్యుని వైపు పెట్టి నీలి ఆకాశము వైపు కళ్ళను కొద్ది అడుగుల దూరములో కేంద్రీకరిస్తే ఇవి స్పష్టంగ కనబడతాయి.

భౌతిక శరీరము మెలకువగా ఉన్నప్పుడు నరాలు, కండరాలు ఒత్తిడికి గురవుతాయి. నిద్రలో భౌతిక పదార్థ నాడులని, కండరాలని విశ్రాంతింపజేసి జీవనీశక్తిని గ్రహింపజేసుకోవడానికి విశేష ప్రయత్నము జరుగుతుంది. నిద్రవల్ల అత్యధిక రోగనివారణశక్తికి కారణము ఇదే.

అన్ని తలాలలోను ప్రాణము ఉంటుంది కనుక భావుకత, మేధస్సు, ఇంకా ఆధ్యాత్మికత, సూర్యుని కాంతి ఎక్కువగ మరియు ఆకాశం నిర్మలంగా ఉన్నచోట, దీని ఉనికి కూడ ఎక్కువగా ఉంటుంది. ఈథరిక్ యొక్క రంగులకీ కామమయ, మానసిక తలాల్లోని రంగులకీ సామ్యము ఉంటుంది. అందువల్ల సరైన భావనలు, ఆలోచనలు భౌతిక శరీరము మీద తమ ప్రభావము చూపి భౌతికశరీరము ఎక్కువ ప్రాణాన్ని గ్రహించేటట్లు చేస్తాయి. తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు. ఒకసారి జీవనీ మాత్ర ఏర్పడితే ఇతర ప్రాణుల ద్వారా ఆకర్షింపబడకపోతే అది తన శక్తిని కోల్పోదు.





బొమ్మ 3 : జీవనీ శక్తి మాత్ర - మూల భౌతిక పరమాణువు





**బొమ్మ 4 : జీవనీ శక్తి మాత్ర**

పరమాణువులోకి జీవనీ శక్తి ప్రవేశించుట




**బొమ్మ 5 : జీవనీ శక్తి మాత్ర**




బొమ్మ 6: శక్తి కేంద్ర నిర్మాణము - రూపం



అధ్యాయము 3

# శక్తి కేంద్రాలు

ఈథరిక్ డబుల్ మరియు ఇతర కోశాలలో కొన్ని శక్తి కేంద్రాలు లేక చక్రాలు ఉంటాయి. ఈ చక్రాలు ఈథరిక్ డబుల్ యొక్క తలముపై చర్మము పైన ఒక పావు అంగుళము దూరములో ఉంటాయి.

వ్యక్తిని బట్టి ఈ చక్రాల పరిమాణము, వాటి క్రియాశీలత మారుతూవుంటుంది. అభివృద్ధి చెందని చక్రాలు మందంగా ప్రకాశిస్తూ వాటిలోని ఈథరిక్ అణువులు అతి నెమ్మదిగా కదులుతూవుంటాయి. కానీ, అభివృద్ధి చెందిన వారిలో ఈ చక్రములు అతి కాంతివంతముగా వుండి సూర్యుని వలే విపరీత తేజస్సుతో ప్రజ్వలిస్తూ ఉంటాయి. వీటి పరిమాణము రెండు అంగుళాల నుండి ఆరు అంగుళాల వ్యాసము గల చక్రముగా ఉంటాయి, (బొమ్మ 6).

ఈథరిక్ చక్రాలు రెండు విశిష్ట విధులను నిర్వహిస్తాయి. ఒకటి – ప్రాణశక్తిని గ్రహించి జీవనీశక్తిని, ఈథరిక్ మరియు అక్కడినుండి భౌతికశరీరములోకి వితరణ చేయడం. తద్వారా భౌతిక శరీరాన్ని ప్రాణంతో ఉంచటం. రెండవది, భౌతిక చేతనత్వములోకి (Physical consciouness) అనువుగా ఉన్న కామమయ కేంద్రాలలో ఉన్న లక్షణాలని ప్రోదిచేయటం. ఈథరిక్ కేంద్రాలు అభివృద్ధి చెందలేకపోవటం వల్లనే కామమయ అనుభూతులను భౌతిక మెదడులోకి దింపుకోలేకపోతున్నాము. మనలో చాలామంది కామమయ తలంలో కామమయ శరీరాన్ని ఉపయోగిస్తూ చాలా సక్రియముగా జీవితాన్ని గడుపుతున్నాము. కానీ నిద్రాణస్థితిలో ఉన్న భౌతిక శరీరాలలోకి తిరిగి వచ్చినప్పుడు కామమయ జీవితములో చేసిన పనులూ, సంఘటనలూ మన మస్తిష్కాలలో గుర్తువుండటము లేదు. దీనికి కారణము అవసరమైన, తగిన ఈథరిక్ వంతెనని నిర్మించుకోకపోవడం. ఈథరిక్ కేంద్రాలు పూర్తిగా అభివృద్ధి చెందితే కామమయ అనుభవాల

యొక్క పరిపూర్ణమైన నిరంతర స్మృతి భౌతిక మెదడులో కూడ ఉంటుంది. ఈథరిక్ చక్రముల అభివృద్ధి, సక్రియతకు, నీతినియమాలకీ ఏమీ సంబంధము ఉన్నట్టుగా ఉండదు.


ప్రాణ ఏడు రకాలుగా ఉంటుంది. ఈ ఏడు రకాల ప్రాణాలు ప్రతి చక్రములోను అన్ని తలాలలోను ఉంటాయి. కానీ ప్రతి చక్రములోను ఏదో ఒక ప్రాణమే చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రాణ చక్ర ఉపరితలానికి లంబుగా ప్రతి చక్రము యొక్క కేంద్రంలోకి చొచ్చుకొని వెళుతుంది, బొమ్మ 7.

కేంద్రమునుండి ఉబికివస్తున్న (welling up) ఈ ప్రాణ చక్రము యొక్క కేంద్రాల నుండి ఏ దిశనుండి అది వచ్చినదో దానికి లంబకోణము (right angles) లో విభిన్న చువ్వల వంటి ఆధారాలుగా విస్తరిస్తుంది (బొమ్మ 8). అనగా, ఈథరిక్ డబుల్ ఏ తలంలో ఉన్నదో అదే తలములో విస్తరిస్తుంది.


ఈ చువ్వల ఆధారాలు చక్రాన్ని పుష్పములోని దళాలలాగా విభిన్న ఖండాలు లేక భాగాలుగా విభజిస్తుంది. అందుకే హిందువులు చక్రమును విభిన్న దళాలుగల పద్మంగా వర్ణిస్తారు.

ఏవిధముగా ఒక అయస్కాంతకడ్డీని, తీగ చుట్టలోకి జొప్పించినప్పుడు విద్యుత్ తరంగాలు అయస్కాంతముయొక్క ఇరుసుకి లంబకోణములో ఉత్పత్తి అవుతాయో, అదేవిధముగా, కామమయతలమునుండి వచ్చే ప్రాథమిక ప్రాణశక్తి చక్రముయొక్క తలములో ద్వితీయ శక్తులను తయారుచేస్తుంది. ఈ ద్వితీయ శక్తులు చక్రము చుట్టూరా చువ్వల వంటి ఆధారాల పైనా, క్రిందనూ, అవంతటికవే అల్లుకుంటూ గిర గిరా తిరుగుతూవుంటాయి, బొమ్మ 9.

ఈ ద్వితీయ శక్తులలో ప్రతీదీ తనకి విశిష్టమైన తరంగ నిడివి (wave length) కలిగి సరళ రేఖ (straight lines) లోనే కాక దాని తరంగ నిడివికి అనేక రెట్లలో పెద్ద అలల వలే తిరుగుతూవుంటాయి. సాధారణముగా చక్రాలకు భౌతిక అంగాలతో సంబంధము పెడతాము (పట్టిక). కానీ నిజానికి ఈ చక్రాలు ఈథరిక్‌డబుల్ యొక్క ఉపరితలములో ఉంటాయి.





బొమ్మ 7 : శక్తి కేంద్రము - నిర్మాణము
లోపలికి తోసుకొని వెడుతున్న జీవనీ శక్తి





**బొమ్మ 8 : శక్తి కేంద్రము - నిర్మాణము**

ఆధారాలు (చువ్వలు) ఏర్పడు విధానము




**బొమ్మ 9 : శక్తి కేంద్రము - నిర్మాణము**

ద్వితీయ శక్తులు ఏర్పడు విధానము





**పట్టిక: చక్రాలు - సంస్కృత పేర్లు**

| క్ర. సంఖ్య | దగ్గరలో ఉన్న భౌతిక అవయవాలు | సంస్కృత పదం |
|---|---|---|
| 1. | వెన్నెముక అడుగున | మూలాధార |
| 2. | పునరుత్పత్తి అవయవాలు | స్వాధిష్ఠాన |
| 3. | నాభి | మణిపూరక |
| 4. | గుండె | అనాహత |
| 5. | గొంతు | విశుద్ధి |
| 6. | భృకుటి | ఆజ్ఞా |
| 7. | తలపైన | సహస్రారం |
| 8. | ప్రాముఖ్యత లేని అవయవాలు | |
| 9. | ప్రాముఖ్యత లేని అవయవాలు | |
| 10. | ప్రాముఖ్యత లేని అవయవాలు | |

ఎనిమిది, తొమ్మిది, పది సంఖ్య గల చక్రాలను తంత్రము (white magic) లో ఉపయోగించరు. కానీ ప్రత్యేక విధానాలలో వీటిని ఉపయోగిస్తారు. వీటి జాగరణ చాలా ప్రమాదముతో కూడుకొన్నది.

చక్రాలలో ప్రవహిస్తోన్న ఈ ప్రాణశక్తి ద్వారా జరిగే అభివృద్ధి, కుండలిని జాగరణతో చక్రాలలో వచ్చే మార్పు కంటే చాలా భిన్నమైనది.

అధ్యాయము 4

# ప్లీహ కేంద్రము

ముందుగా వివరించబడిన ఏడు చక్రాలలో ప్లీహ కేంద్రం గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ప్లీహ కేంద్రానికి ఆరు చువ్వల ఆధారాలు ఉంటాయి, (బొమ్మ 10). అందువల్ల, ఇవి అదే సంఖ్యలో దళాలు లేక అలలలాగా ఉంటాయి. చూడడానికి సూర్యుడిలాగా అతి ప్రకాశవంతంగా ఉంటుంది. ప్లీహ చక్రము యొక్క విలక్షణత ఏమిటంటే ఇది వాతావరణమునుండి జీవనీ శక్తి మాత్రలను గ్రహించి విఘటితము చేసి ఆ ప్రత్యేకమైన ప్రాణాని శరీరములోని విభిన్న అంగాలకు పంపిణీచేసే అతి ముఖ్యమైన విధిని నిర్వహిస్తుంది, బొమ్మ 11,12.

ముందుగా, ప్లీహకేంద్రములోకి జీవనీ శక్తి మాత్రలు ఆకర్షించబడతాయి. తరువాత ఏడు భాగాల పరమాణువులుగా విభజనచెందుతాయి. ప్రతి పరమాణువు ఏడు రకాల ప్రాణాలలోని ఏదో ఒక రంగు ప్రాణాతో నింపబడి తిరుగుతున్న ద్వితీయ శక్తులతో బంధింపబడుతుంది. ఏడు ప్రాణాల రంగులు, ఈ క్రింది విధముగా ఉంటాయి.

| | |
|---|---|
| గాఢ ఊద | నీలము |
| ఆకుపచ్చ | పసుపుపచ్చ |
| నారింజ | గాఢ ఎరుపు |
| గులాబి ఎరుపు | |

బొమ్మలోని (13), ఊద రంగు ప్రాణా, వంగ మరిము నీలము ప్రాణా కిరణములు గానూ, మరియు ఎరువు ప్రాణ, గాఢ ఎరువు, గులాబీ ఎరువు ప్రాణాగా విభజింపబడతాయి.

ప్లీహ చక్రములోని ఆరు చువ్వల ఆధారాలు ఒక రకానికి చెందిన ప్రాణా పరమాణువును స్వాధీనము చేసుకుని ఆ ప్రాణశక్తిని శరీరములో అవసరమైన భాగానికి



లేక దాని దగ్గరగా ఉన్న చక్రానికి అందజేస్తాయి. ఈ విధంగా ఆరు రకాల ప్రాణాలు పంపిణీ చేయబడతాయి. ఏడవ రకం ప్రాణా ఏదైతే గులాబీ రంగులో వున్నదో, అది మాత్రము ప్లీహ చక్రం యొక్క కేంద్రంలోకి ప్రవేశించి మొత్తము నాడీవ్యవస్థకి వితరణ చేయబడుతుంది. ఈ గులాబీరంగు పరమాణువే తన చుట్టూ ఆరు భౌతిక పరమాణువులను తెచ్చుకొని జీవనీ శక్తి మాత్రగా ఏర్పడటానికి కారకమైన మూల పరమాణువు. దీన్నిబట్టి గులాబీ రంగు ప్రాణాయే నాడీవ్యవస్థకి జీవనీశక్తిని ఇస్తోంది. ఈ రకమైన ప్రాణానే ఒక వ్యక్తి ఇతరులకి ఇవ్వగలడు. ఈ గులాబీ రంగు ప్రాణా నరాలకు సరిపడా లభించకపోతే అది సున్నితమై తీవ్రంగా ప్రేరణకు స్పందిస్తుంది. రోగికి చిన్న శబ్దము లేక స్పర్శ కూడ బాధ కలుగజేస్తుంది. ఆరోగ్యముగా ఉన్న ఏ వ్యక్తి అయినా ఇటువంటి రోగికి అతని నాడీ వ్యవస్థకు గులాబీరంగు ప్రాణా ప్రవాహముతో తక్షణమే అతని బాధను నివారించవచ్చు.

ఏడు రకాలైన ప్రాణాలున్నా, ముఖ్యమైన ప్రాణధారలు, ఐదుగా చెప్పవచ్చు. దీనికి కారణము ఏమిటంటే, భారతీయ పుస్తకాలలో వర్ణించబడినట్లు, ప్లీహ చక్రమునుండి బహిర్గతమయ్యే నీలము, వంగ ప్రాణధారలు ఒక ధారగా ఏర్పడతాయి. అదేవిధంగా నారింజ, గాఢ-ఎరువు ధారలు కలిసి ఒకే ధారగా ఏర్పడతాయి. ఈ విధంగా ఏడు ప్రాణ ధారలు, ఐదుగా గుర్తించబడ్డాయి. ఈ ప్రాణశక్తి ధారలు ప్లీహ కేంద్రం నుండి సమాంతరంగా బహిర్గతమౌతాయి, (బొమ్మ 29). ఏ రంగు ప్రాణశక్తిధార ఏ గమ్యానికి వెళుతుందో వాటి పేర్లతో దిగువ ఇవ్వబడినది.

| క్ర.సం. | ప్రాణధార పేరు | రంగు | గమ్యం |
|---|---|---|---|
| 1 | ఉదాన | ఊదా-నీలం | గొంతు కేంద్రం |
| 2 | సమాన | ఆకుపచ్చ | నాభి కేంద్రము, సాధారణంగా పొత్తి కడుపు |
| 3 | ప్రాణ | పసుపు | హృదయ కేంద్రం |
| 4 | అపాన | నారింజ, గాఢ-ఎరువు గాఢ-ఊదా | వెన్నెముక అడుగున |
| 5 | వ్యాన | గులాబీ ఎరువు | నాడీ వ్యవస్థ |

విద్యుత్ శక్తి వలే విభిన్న ప్రాణాతో నిండిన పరమాణువులు అవసరమైన చోట వితరణ కాబడి అదేవిధముగా విస్తరణ కూడ చేయబడతాయి. ప్రాణా ఈథరిక్ డబుల్‌కి జీవం ఇచ్చి తద్వారా భౌతిక శరీరానికి జీవనీశక్తిని ఇస్తుంది. భౌతిక శరీరముయొక్క అంగాలలోని ఆరోగ్యము అక్కడికి పంపిణీ చేయబడిన ప్రాణ పరిమాణము మీద ఆధారపడి

ఉంటుంది. ఈ విషయము, భౌతిక ఆరోగ్యము మరియు రోగనివారణ విధానాలలో ఉపయోగపడుతుంది.

గులాబీ రంగు ప్రాణ నరాలగుండా ప్రవహిస్తోన్నప్పుడు తమ ప్రాణాన్ని విడుదల చేసుకుంటూ క్రమక్రమముగా తమ రంగును కోల్పోతాయి. చివరికి చర్మములోని రంధ్రముల గుండా (మిగతా విధానాలు కూడ ఉన్నాయి) బయటకు విడుదల అవుతాయి. ఇది ఒక వివర్ణమైన నీలి తెలుపుతో వెదజల్లబడి ఆరోగ్యవలయంలా కనిపిస్తుంది.

పూర్తి ఆరోగ్యమైన వ్యక్తియొక్క ప్లీహము, శరీర అవసరాల కంటే ఎక్కువ ప్రాణశక్తిని తయారుచేస్తుంది. అవసరమైన ప్రాణాలను శరీరము ఉపయోగించుకొని మిగతావి బయటకు విడుదల అవుతాయి. అందువల్ల, పరిపూర్ణమైన ఆరోగ్యము గల వ్యక్తి తన చుట్టుప్రక్కల ఉన్నవారికి ఆరోగ్య కేంద్రమౌతాడు. ఈ విధానాన్ని ఇతరులకి ఆరోగ్యము ఇవ్వాలి అని అనుకునేవారు చాలా బాగా ఉపయోగించుకోవచ్చు.

దీనికి విపరీతముగా, సరైన మోతాదులో ప్రాణ లేని వ్యక్తి తన చుట్టుప్రక్కలున్న వారి ప్రాణశక్తి మీద ఆధారపడతాడు. ఇటువంటి కోవకు చెందినదే వేంపైర్ అనే జాతి. తమ చుట్టుప్రక్కలున్న వారి ప్రాణశక్తిని పీల్చుకుని ఒక్కొక్కసారి వారి మరణానికి కారణము కావచ్చు. కొన్ని వృక్షాలు, ముఖ్యంగా పైన్ (pine), యూకలిప్టస్ (eucalyptus), జీవనీశక్తి మాత్రలను ఆకర్షించుకుని వాటికి ఉపయోగపడని గులాబీరంగు ప్రాణ పరిమాణువులను విడుదల చేస్తాయి. ఇవి మన నరాలకి చాలా శక్తినిస్తాయి. అందువల్ల, ఈ వృక్షాలకు దగ్గరగా ఉండటము నరాల బలహీనత గల వ్యక్తులకు చాలా మంచిది.

విసర్జించబడిన ప్రాణ కణాలతో ఏర్పడిన ఆరోగ్యవలయం రోగనిరోధక కవచముగా పనిచేస్తుంది. సాధారణముగా ఆరోగ్యవలయం శరీర ఉపరితలానికి లంబ కోణంగా విడుదలైన కణములతో ఏర్పడుతుంది. ఇది రోగ కారకాలు, చెడు భౌతిక ప్రభావాలు మొదలగువాటిని బయటకు తోస్తుంది. బలహీనత వల్లకానీ, అత్యంత అలసట వల్లకానీ, దెబ్బ వల్లకానీ, మానసిక రుగ్మతవల్లకానీ, అస్తవ్యస్త జీవన శైలి వల్లకానీ అత్యధిక ప్రాణశక్తి కోల్పోవడమువలన ఆరోగ్య వలయం బలహీనపడి రోగనిరోధక శక్తి తగ్గుతుంది.

ఈథరిక్ పదార్థము మరియు ప్రాణా వ్యక్తి యొక్క సంకల్పానికి సులభముగా లొంగుతాయి. అందువల్ల, పైన చెప్పిన ప్రమాదాల నుండి సంకల్పశక్తితో ఆరోగ్య వలయం గోడలను రోగాలు ప్రవేశించకుండా నిర్మించుకోవచ్చు. ప్లీహ కేంద్ర అభివృద్ధి వల్ల మనిషి కామమయ స్మృతులు లేక దర్శనాలని గుర్తుంచుకొనగలుగుతాడు. ఇంకొక్క విషయము, ప్లీహ కేంద్రానికి అనుగుణంగా ఉన్న కామమయ కేంద్రము వల్లనే సంపూర్ణ కామమయ శరీరానికి జీవనీశక్తి అందజేయబడుతుంది.



అధ్యాయము 5

# వెన్నెముక అడుగు

వెన్నెముక అడుగునున్న మూలాధారచక్రములోని మూలకేంద్రము శక్తి (లేక) ప్రాథమిక శక్తి నాలుగు శక్తులుగా వ్యాప్తి చెందుతుంది. ఇది మూలాధారచక్రమును నాలుగు పాదాలుగా విభజిస్తుంది, (బొమ్మ 14).

పరిపూర్ణముగా మూలాధార చక్రము జాగృతమైనప్పుడు దీని కేంద్రము నారింజ ఎరుపు జ్వాలగా కనిపిస్తుంది. ఈ ప్రాణా రంగు ప్లీహ కేంద్రము నుండి వచ్చే గాఢ-ఎరుపు మరియు నారింజ జీవనీశక్తికి సామ్యము కలిగివుంటుంది.

ఇంతేకాక, గాఢ ఊదా ప్రాణశక్తి కూడా ఈ కేంద్రానికి రావడము గమనించవచ్చు. మూలాధార కేంద్రమునుండి నారింజ, ఎరుపు కిరణములు జనన అవయవాలకి ప్రవహించి కామ ప్రభావానికి శక్తినిస్తుంది. ఈ నారింజ, ఎరుపు కిరణాలే రక్తములోని ఉష్ణతకు కారణము. ఏ వ్యక్తి అయితే నీచ స్వభావాలకు నిరంతరము లొంగకుండా ప్రయత్నిస్తాడో మూలాధారచక్రము యొక్క ఈ మూడు కిరణములు అద్భుతమైన విలక్షణమైన మార్పుచెందుతాయి. ఈ మూడు కిరణాలు మస్తిష్కము వైపు ప్రయాణించి ప్రతిఫలిస్తాయి. నారింజ రంగు - శుద్ధ పసుపు వర్ణముగ మారి మేధా శక్తిని పెంపొందిస్తుంది. గాఢ ఎరుపు-ఇటుక ఎరుపు రంగులోకి మారి నిస్వార్థ వాత్సల్యాన్ని పెంపొందిస్తాయి. గాఢ ఊదా అత్యంత సుందరమైన లేత ఊదాగా మారి, వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక ప్రవృత్తిని వేగవంతము చేస్తుంది.

కుండలిని లేక సర్పాగ్ని మూలాధార చక్రములో ఉంది. పైన చెప్పిన మార్పులు జరిగినప్పుడు భౌతిక సంవేదనలు అతనిని ప్రభావితము చెయ్యలేనప్పుడు, కుండలిని జాగరణకు ప్రయత్నించినచో అతను ఎదుర్కొనే అత్యంత భయంకరమైనటువంటి పరిస్థితినుంచి తప్పించుకోగల్గుతాడు. (బొమ్మ 15).

ఈ మార్పు సాధించిన వ్యక్తియొక్క నారింజ-ఎరుపు కిరణము మూలాధార చక్రము యొక్క కేంద్రములో తిన్నగా చొచ్చుకొనిపోయి అక్కడ్నుంచి వెన్నెముక నాళములో ఉన్న ఖాళీ ప్రదేశము గుండా తిన్నగా మస్తిష్కానికి వెళుతుంది.

అధ్యాయము 6

## నాభి కేంద్రము

నాభి లేక సోలార్ ప్లెక్సస్ (solar plexus) దగ్గరున్న చక్రము తన ప్రాథమిక శక్తిని స్వీకరించి పది దళాలుగ విభజింపబడుతుంది. దీనియొక్క ప్రధానరంగు వివిధ ఎరుపు రంగుల కలయిక. అధిక పరిమాణములో ఆకుపచ్చరంగు కూడా ఉంటుంది. ప్లీహము నుండి ఆకుపచ్చ కిరణాలను కూడా ఇది స్వీకరిస్తుంది. ప్లీహ కేంద్రము యొక్క ఆకుపచ్చ కిరణము ఉదరానికి ప్రవహింప చేయటమే కాక కాలేయము, మూత్రపిండాలు మొదలగునవి సక్రియము చేస్తుంది.

ఈ కేంద్రము భావ సంవేదనలకి సంబంధించినది. దీని సంబంధిత కామమయ కేంద్రము అనుభూతిని చెందే సామర్థ్యాన్నిస్తుంది, (బొమ్మ 16).


అధ్యాయము 7


## హృదయ కేంద్రము

హృదయకేంద్రము లేక అనాహత చక్రానికి పన్నెండు దళాలుంటాయి. బంగారు రంగులో మెరిసిపోతూ ఉంటాయి.

ప్లీహ కేంద్రము నుండి పసుపురంగు కిరణాన్ని స్వీకరించి హృదయానికి దృఢత్వాన్ని, నియమాన్ని ఇస్తుంది. హృదయచక్రము చుట్టూ తిరుగుతూ రక్తముతో కలసి శరీరమంతా వ్యాపిస్తుంది. ముఖ్యముగా మస్తిష్కములో మొత్తము విస్తరించి సహస్రార మధ్యలో ఉన్న ద్వాదశదళపద్మాన్ని సక్రియము చేస్తుంది. మెదడులో ఇది అత్యంత ఉచ్చ ఆధ్యాత్మిక దర్శనాత్మక భావాలను కలుగజేస్తుంది.

దీని యొక్క సంబంధిత కామమయ కేంద్రము మనిషికి సహజంగా–ఇతర కామమయ ఉనికి యొక్క భావాలను అర్థము చేసుకునే సామర్థ్యాన్నిస్తుంది. ఈ ఈథరిక్ కేంద్రము భౌతికజగత్తులో మనిషికి ఇతరుల సుఖ–దు:ఖాలను అనుభూతి చెందే సామర్థ్యాన్ని ఇవ్వటమేకాక కొన్నిసార్లు అతనిలో ఇతరుల భౌతిక బాధలనుకూడ తనలోనూ ఉదయింపజేసే సామర్థ్యాన్నిస్తుంది, (బొమ్మ 17).







జీవనీ శక్తి మాత్రలు కేంద్రములోకి గ్రహించబడిన తరువాత విఘటితమైనప్పుడు, సంబంధిత అణువులు ద్వితీయ శక్తుల వల్ల సుడిగుండాలుగా తిరుగుతాయి


**బొమ్మ 12 : ప్లీహ కేంద్రము**

**విఘటితమయిన జీవనీ శక్తి మాత్రలు**




**బొమ్మ 13 : ప్లీహ కేంద్రము**

**జీవనీ శక్తి మాత్రల పరిచ్ఛేదము**






అధ్యాయము 8

# గొంతు కేంద్రము

గొంతు కేంద్రాన్ని విశుద్ధిచక్రముగా చెప్పుకోవచ్చు. ఇది పదహారు దళాలను కలిగివుంటుంది. ఇవి అధికభాగము నీలిరంగులో ఉంటాయి. సాధారణముగా మెరుస్తున్న వెండిలాగ కనిపిస్తుంది.

ఈ కేంద్రము, ప్లీహము నుండి ఊదా నీలి కిరణాలను స్వీకరిస్తుంది. ఈ కిరణము రెండుగా విభజింపబడి లేతనీలం తిన్నగా గొంతు చక్రమును జాగృతము చేస్తే, గాఢ నీలము మరియు వంగ ఇంకా ముందుకు మెదడుకి వెళ్తాయి. లేత నీల కిరణము, గొంతు పరిసరాలకు ఆరోగ్యము కలుగజేస్తుంది. చాలా గొప్ప గాయకుడు లేక వక్త యొక్క స్వరపేటిక యొక్క దృఢత్వమునకు ఈ లేత నీలము కిరణము కారణము.

గాఢనీలము దిగువ మధ్యస్థ మెదడు భాగాలకి మరియు ఊదా కిరణము మస్తిష్కము యొక్క ఎగువ భాగాన్ని జీవింప చేయటమేకాక సహస్రారచక్రానికి ప్రత్యేకంగా శక్తినిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. ఇందువల్ల సహస్రారచక్రము యొక్క బాహ్యపరిధిలో ఉన్న బాహ్యదళాలు 960గా విభాజితం అవుతాయి. సాధారణమైన ఆలోచనలు నీలి కిరణాలతో కలిసివున్న పాక్షిక పసుపు కిరణము ద్వారా (అనాహత చక్రము నుండి) ఏర్పడతాయి. దీనిని కృష్ణుని యొక్క నీలిఛాయ పీతాంబరముతో అవగాహన చేసుకోవచ్చు.

ఉచ్చస్థాయి ఆలోచనలు, భావనలు ఈ ఊదా రంగు కిరణాలపై ఆధారపడివుంటాయి. దీని సరియైన కామమయ కేంద్ర జాగరణ - కామమయ ధ్వనులను వినే సామర్థ్యమునిస్తుంది.

దీని ఈథరిక్ కేంద్రము జాగృతమైనప్పుడు మనిషి తన భౌతిక చేతనత్వములోనే అనేకరకాల ధ్వనులు వినవచ్చు. కొన్నిసార్లు ఆ ధ్వనులు అతనికి కొన్ని సూచనలను కూడా ఇవ్వవచ్చు. రకరకాల సంకేతాలు లేక మధురంగా లేని శబ్దాలను వినవచ్చు, (బొమ్మ 18).



అధ్యాయము 9

# కనుబొమ్మల మధ్య కేంద్రము

కనుబొమ్మల మధ్య ఉన్న ఆజ్ఞా చక్రానికి తొంభై ఆరు దళాలున్నాయి. కానీ భారతీయ వాఙ్మయములో దీనిని రెండు దళాల కేంద్రంగా వర్ణిస్తారు. ఎందువల్లనంటే ఇన్ని దళాల వల్ల రెండుగా విభజించబడినట్లుగా కనిపిస్తుంది. ఇందులో ప్రముఖంగా, ఒకటి రోజా రంగు ఎక్కువగా ఉండి దానితోపాటు పసుపు రంగుకూడ కలిపి వుంటుంది. రెండోది నీలి ఊదాగా ఉంటుంది. దీనికి అనుగుణమైన కామమయ కేంద్రము - కామమయ ప్రపంచము లోని వస్తువులని స్పష్టముగా చూడగలిగే శక్తినిస్తుంది. ఈథరిక్ కేంద్రము దూరదృష్టిని అభివృద్ధి చేస్తుంది. దృష్టి యొక్క ద్విగుణీకృతం ఈ కేంద్రం వల్లనే జరుగుతుంది, (బొమ్మ 19).





అధ్యాయము 10

# శిరస్సుపై కేంద్రము

భారతీయ పుస్తకాలలో శిరస్సుపై కేంద్రాన్ని సహస్రారచక్రంగా వర్ణించారు. అంటే వెయ్యి దళాలున్న పద్మమని అర్థం. కానీ ప్రాథమిక శక్తి యొక్క బాహ్యపరిధిలో ఉన్న కాంతి పుంజాల యొక్క సంఖ్య 960. కేంద్రములో ఉన్న చిన్న సుడిగుండములో పన్నెండు అలలు (ప్రకంపనలు) ఉంటాయి, (బొమ్మ 20). కేంద్రములో ఉన్న పన్నెండు దళాలు తెలుపు, బంగారు రంగులో మెరుస్తూ ఉంటే చుట్టూ ఉన్న 960 దళాలు అద్భుతమైన కాంతులీనుతు ఉంటాయి. బాహ్యభాగము, గొంతులోనుంచి వచ్చే ఊదా కిరణాలతో జాగృతమైతే, కేంద్రములో ఉన్న పన్నెండు దళాలు, హృదయం నుంచి వచ్చే పసుపురంగు కిరణాల ద్వారా జాగృతమౌతుంది.

సరియైన కామమయ చక్రజాగరణ జరిగితే కామమయ జీవితం పట్ల సమర్థవంతంగా అన్నిరకాల సహజ శక్తులు పెంపొందించబడతాయి. దీనియొక్క ఈథరిక్ కేంద్రము జాగృతమైనప్పుడు మనిషి పరిపూర్ణమైన చేతనత్వముతో భౌతిక శరీరము నుండి వేరు అవ్వగలడు. దీనివలన అతని చేతనత్వములో రాత్రీ, పగలు మార్పు లేకుండా నిరంతరము వుంటుంది. గుండు గొరిగించుకొనుట ఈ చక్ర అవరోధాన్ని తొలగించుటకే.


అధ్యాయము 11

# విసర్జనలు


ఏవిధముగా భౌతికశరీరము పదార్థములను స్వీకరించి వ్యర్థపదార్థములను తన పంచ విసర్జన అవయవాలు (చర్మము, ఊపిరితిత్తులు, కాలేయము, ప్రేగులు మరియు మూత్రపిండాలు) ద్వారా విసర్జిస్తుందో, అదేవిధముగ ఈథరిక్ శరీరము భౌతికాహారము మరియు జీవనీశక్తి మాత్రల ద్వారా లభించిన ప్రాణాన్ని ఉపయోగించుకుని విభిన్న రకాలుగా విసర్జన చేస్తుంది. శ్వాస ద్వారా మరియు చర్మముయొక్క రంధ్రములద్వారా ప్రాణ కణాలు విసర్జించబడతాయి, (బొమ్మ 21). జీవనీశక్తి మాత్రల నుండి ప్రాణము పీల్చివేసుకోబడిన కణాలు తెలుపు, నీలము వర్ణాలలో ఉంటాయి. ఇలా విసర్జించబడిన కణాలలో ఇంకా గులాబిరంగు, ప్రాణము ఉంటుంది. ఇది శరీరము తనకు కావల్సిన 'ప్రాణ' ను తీసుకున్నాక వదిలివేయబడిన మిగులు భాగము.

అంతేగాక గొంతు కేంద్రము నుండి నీలికిరణాలు వదిలి వేసిన పరమాణువులు కూడా విసర్జించబడతాయి. ఆకుపచ్చ కిరణాల ద్వారా ఖాళీచేయబడిన పరమాణువులు క్రింది విసర్జన అవయవాల ద్వారా విసర్జించబడతాయి. జీర్ణ వ్యవస్థ ద్వారా అలాగే సాధారణ మానవుని విషయములో ఎరువు, నారింజరంగు కిరణాలు బహిర్గతమౌతాయి. నడినెత్తిమీదనుండి గాఢ ఎరుపు కిరణాల కణాలు బహిర్గతమౌతాయి. అభివృద్ధి సాధించిన వ్యక్తి నారింజ-ఎరుపు కిరణాలు, నడినెత్తి మీద నుంచి బహిర్గతమౌతాయి. బుద్ధుడు, ఇతర సాధుపుంగవుల శిరస్సు వెనుక చూపబడే తేజోవలయాలు ఈ నారింజ-ఎరుపు కణాల ప్రభావమే.

ప్రాణాన్ని కోల్పోయిన పరమాణువులు మళ్ళీ మొదటి స్థితికి చేరుకుంటాయి. ఇదే కాకుండా ఈథరిక్ డబుల్ యొక్క పదార్థకణాలు కూడ చర్మము యొక్క రంధ్రము నుండి





బొమ్మ 15 : వెన్నెముక అడుగు కేంద్రము
పురోగతి పొందిన మానవుడు





కామమయ కేంద్రము బాధ్యత : సాధారణ సున్నితత్వ భావన
ఈథరిక్ కేంద్రము బాధ్యత : కామమయ అనుభవం
కనిపించే విధము : రకరకాల ఎరుపు, ఎక్కువ మోతాదులో ఆకుపచ్చ
చువ్వల వంటి ఆధారాలు : 10

## బొమ్మ 16 : నాభి కేంద్రము




కామమయ కేంద్రము బాధ్యత : కామమయ తరంగాలను అర్థము చేసుకోగలగటం
ఈథరిక్ కేంద్రము బాధ్యత : ఇతరుల చేతనత్వ భావాలను గ్రహించడం
కనిపించే విధము : మెరుస్తున్న బంగారు పసుపు
చువ్వల వంటి ఆధారాలు : 12
గమనిక : పసుపు కిరణము రక్తములో కలిసి, శరీరమంతా వ్యాపిస్తుంది

## బొమ్మ 17 : హృదయ కేంద్రము



బొమ్మ 18 : గొంతు కేంద్రము



వాయువుల వలే విసర్జించబడతాయి. అందువలన ఒకరి దగ్గరగా ఒకరు ఉన్న వ్యక్తులు వారిద్వారా బహిర్గతమౌతున్న ఈథరిక్ వికిరణాలను గ్రహించుకుంటారు.

ఈథరిక్ పదార్ధపు వికిరణాలు కాళ్ళు, చేతులు వేళ్ళనుండీ అత్యధికముగా ఉంటుంది. అందువలన గోళ్ళక్రింద మట్టి ఉన్న వ్యక్తులు నిరంతరము ఈథరిక్ ప్రపంచంలో అనారోగ్యకరమైన వికిరణములను ప్రవహింపచేస్తారు. అందువలన కాళ్ళు, చేతుల గోళ్ళ విషయంలో పరిశుభ్రతనెక్కువగా పాటించాలి.

**ప్రొఫెసర్ గేట్స్ ఇలా అన్నారు -**

(ఎ) ప్రాణుల శరీరములోనుండి బహిర్గతమయ్యే ఈ కణాలు వారి మానసికస్థితి మరియు ఆరోగ్యముమీద ఆధారపడి ఉంటాయి.

(బి) వీటిని సిలీనియమ్ లవణాలతో జరుపబడే రసాయనిక చర్యలద్వారా పరీక్షించవచ్చు.

(సి) మానసిక పరిస్థితులనుబట్టి ఈ చర్యలను విభిన్న రంగులుగా గుర్తించి వర్గీకరించవచ్చు.

(డి) సుమారు 40 విభిన్న భావసంవేదనలని వారు గుర్తించగలిగారు (49 మరుద్గణాలు).

అధ్యాయము 12

# ఫలితాల పట్టిక

ఇప్పటివరకు అర్థము చేసుకున్న విషయాలను, సారాంశాన్ని పట్టిక, బొమ్మలు 22, 23 రూపములలో గమనిద్దాము.

**ఈథరిక్ డబుల్‌లోని కేంద్రాల వివరాలు**

| క్రమ సం. | స్థానము | చువ్వల వంటి ఆధారాలు | కనిపించే విధము | గ్రహించే జీవనీ శక్తి | బయటకు పంపే జీవనీ శక్తి |
|---|---|---|---|---|---|
| 1. | వెన్నెముక అడుగు భాగాన | 4 | తీవ్ర నారింజ-ఎరుపు | నారింజ, ఎరుపు ఇంకా వంగ ప్లీహము నుండి | . . . |
| 2. | నాభి | 10 | రకరకాల ఎరుపు, కాని ఎక్కువ ఆకుపచ్చ | ప్లీహ కేంద్రము నుండి ఆకుపచ్చ | . . . |
| 3. | ప్లీహము | 6 | సూర్యుని వలే ప్రకాశ వంతంగా | . . . | గొంతుకకి ఊదానీలము, హృదయానికి పసుపు, సోలార్ ప్లెక్సస్‌కిఆకుపచ్చ, నాడీవ్యవస్థకు గులాబీరంగు, వెన్నెముక అడుగున నారింజ-ఎరుపు ఇంకా గాఢ ఊదా |
| 4. | హృదయం | 12 | మెరుస్తున్న బంగారు పసుపు | ప్లీహకేంద్రము నుండి పసుపు | రక్తానికి, మెదడుకి శిరస్సు మధ్యస్థ పై భాగానికి పసుపు |



| కమ సం. | స్థానము | చువ్వల వంటి ఆధారాలు | కనిపించే విధము | గ్రహించే జీవనీ శక్తి | బయటకు పంపే జీవనీ శక్తి |
|---|---|---|---|---|---|
| 5. | గొంతు | 16 | మెరుస్తున్న వెండి | ప్లీహ కేంద్రం నుండి ఊదా-నీలము | క్రింద, మధ్య మెదడుకి గాఢనీలము. పై మెదడు,శిరస్సు మధ్యస్థ పై ఉపరితలానికి వంగ |
| 6. | కను బొమ్మల మధ్య | 96 | సగము:గులాబీ, ఎక్కువగా పసుపు సగము: ఊదా నీలము | | . . . |
| 7. | శిరస్సుపైన | 12<br>960 | మధ్యన: మెరుస్తున్న బంగారు వన్నె<br>బాహ్యభాగం: వర్ణించ నలవిగాని వివిధరంగులు | హృదయ కేంద్రం నుండి పసుపు<br>గొంతు కేంద్రం నుండి ఊదా | . . . |
| 8.<br>9.<br>10. | | | | | |
| | పురోగతిని సాధించిన మనిషిలో వెన్నెముక అడుగున | 4 | లేత నారింజ ఎరుపు | ప్లీహము నుండి నారింజ ఎరుపు మరియు గాఢ ఊదా | . . . |


**పట్టిక: ఈథరిక్, కామమయ కేంద్రాల బాధ్యతలు**

| క్రమ సం. | జీవం పొందిన భాగము | కామమయ కేంద్రం విధి (లేక) బాధ్యత | ఈథరిక్ కేంద్రము విధి (లేక) బాధ్యత |
|---|---|---|---|
| 1. | సెక్స్ అవయవాలు రక్తము, శరీర ఉష్ణోగ్రత | కుండలిని నివాస స్థానము, కుండలిని ప్రతి కేంద్రానికి వెళ్ళి జీవం ఇస్తుంది. | కుండలిని నివాస స్థలం ప్రతి కేంద్రానికి వెళ్ళి జీవం ఇస్తుంది |
| 2. | సోలార్ ప్లెక్సస్, కాలేయము, మూత్ర- పిండాలు, ప్రేగులు, పొత్తికడుపు | భావన: సాధారణ సున్నితత్వము | కామమయ అనుభవాలు |
| 3. | . . . | కామమయ శరీరానికి జీవనీ శక్తిని ఇచ్చుట, జాగృత చేతనత్వముతో ప్రయాణ సామర్థ్యం | భౌతిక శరీరానికి జీవనీ శక్తి, కామమయ ప్రయాణాల స్మృతి |
| 4. | హృదయము | కామమయ తరంగాలను అర్థం చేసుకోగలగడం | ఇతరుల చేతనత్వ భావాలను గుర్తించడం |
| 5. | . . . | వినికిడి | ఈథరిక్, కామమయ వినికిడి |
| 6. | . . . | చూపు | దివ్యదృష్టి ద్విగుణీకరం |
| 7. | . . . | సంపూర్ణ సమగ్ర సహజ శక్తుల అభివృద్ధి | ఎల్లపుడూ చేతనత్వస్థితి |
| 8. | . . . | . . . | . . . |
| 9. | . . . | . . . | . . . |
| 10. | . . . | . . . | . . . |

వెన్నెముక నాళము ద్వారా నారింజ, మెదడుకి: పసుపుగా మారి మేధస్సును పెంచుతుంది.


వెన్నెముక నాళము ద్వారా గాఢ ఎరుపు, మెదడుకి: ఇటుక రంగుగా మారి వాత్సల్యాన్ని పెంపొందిస్తుంది.

వెన్నెముక నాళము ద్వారా వంగ, మెదడుకి: లేత ఊదాగా మారి ఆధ్యాత్మికతను వృద్ధి పరుస్తుంది.





కామమయ కేంద్రము బాధ్యత : చూపు
ఈథరిక్ కేంద్రము బాధ్యత : దివ్య దృష్టి ద్విగుణీకరం
కనిపించే విధము : సగము గులాబి, ఎక్కువగా పసుపు, నీలి ఊదా ఎక్కువగా.
చువ్వల వంటి ఆధారాలు : 96

**బొమ్మ 19 : కనుబొమ్మల మధ్య కేంద్రము**





కామమయ కేంద్రము బాధ్యత : సంపూర్ణ సహజ శక్తుల అభివృద్ధి
ఈథరిక్ కేంద్రము బాధ్యత : ఎల్లప్పుడు చేతనత్వ స్థితి
కనిపించే విధము : మధ్య భాగము : మెరుస్తున్న తెలుపు, బంగారు వన్నె
వెలుపలి భాగము : అన్నిటికంటే మనోహరంగా, వర్ణించనలవి గాని వివిధ వర్ణ ప్రభావాలు
చువ్వల వంటి ఆధారాలు : మధ్యలో 12, బాహ్య పరిధిలో 960

**బొమ్మ 20**
**శిరస్సు పైన కేంద్రము**




**బొమ్మ 21 : విసర్జనలు**



బొమ్మ 22 : ప్రాణ వంతెన



అధ్యాయము 13

# కుండలిని

కుండలిని లేక సర్పాగ్ని సూర్యుని నుండి బహిర్గతమయ్యే శక్తిధారల్లో ఒకటి. ఇది ఫోహట్ లేక ప్రాణ అనే మిగతా రెండు శక్తిధారలనుండి పూర్తిగా భిన్నమైనది. ఇప్పటివరకు తెలిసిన వివరాలనుబట్టి ఈ మూడు ఒకదానికొకటిగా పరివర్తనము లేక మార్పు చెందవు.

కుండలిని – సర్పాగ్ని, తీక్షణమైన సామర్థ్యం వల్ల ప్రపంచ మాతగా (World's mother) గుర్తింపబడుతుంది. దివ్యదృష్టిగలవారికి, ద్రవీభవించిన అగ్నివలె శరీరములో సర్పిలాకారముగా కుండలీకృతమైన పామువలె ముందుకు చొచ్చుకుపోవుట కనిపిస్తుంది.

కుండలిని అన్ని తలాలలోను ఉంటుంది. అంతేకాక అది ఏడు పొరలుగా లేక ఏడు తలాల శక్తిగా ఉండటము గమనించవచ్చు.

మొట్టమొదట కామమయ శరీరము ఒక జడపదార్థము మాత్రమే. కాని, కుండలిని మూలాధారకేంద్రములో, కామమయ పరిధిలో సంబంధిత కేంద్రంలో జాగృతము చేయబడుతుంది. అప్పుడది బొడ్డు వద్దనున్న రెండవ కేంద్రానికి కదులుతుంది. దానివలన కామమయ శరీరానికి అనుభూతి చెందగల్గే శక్తి ఉత్పన్నమవుతుంది.

తరువాత, కుండలిని ద్వారా మూడవ (ప్లీహము), నాల్గవ కామమయ (హృదయము), ఐదవ (గొంతు), ఆరవ (కనుబొమ్మల మధ్య), ఏడవ (శిరస్సుపైన) ఉన్న కేంద్రాలు ఒకదాని తర్వాత ఒకటి జాగృతమగుటవలన ఇదివరకటి అధ్యాయములో చెప్పబడిన శక్తులు ఉత్పన్నమవుతాయి.

భౌతికశరీరములో విశిష్టమైన అవయవాలు ఉన్నట్లుగా కామమయ శరీరములో ఉండవు. కామమయ శరీరములో ప్రతి కణము నిరంతరము గతిశీలమై మరుగుతున్న నీటివలె (నిరంతరము) కంపిస్తూ ఉంటుంది. ప్రతికణము ప్రతి శక్తికేంద్రం గుండా

ప్రయాణిస్తుంది. ప్రతికేంద్రానికి కామమయ శరీరము కణాల నుండి వచ్చే తరంగాలకు స్పందిస్తుంది. భౌతికశరీరములో మనము కాంతి, శబ్దము వేడిమి మొదలగు తరంగాలను ఎలా గుర్తించగల్గుతామో వాటికి కూడా అదేవిధంగా స్పందించగల్గే సామర్థ్యము ఉంటుంది.

కాబట్టి, కామమయ కేంద్రం జాగృతమై సక్రియమైతే ఈ సామర్థ్యాలన్నీ కామమయ శరీరములోని ప్రతి కణములోనూ ఉంటాయి. ఇందువలన కామమయ శరీరము క్రియాశీలము అయిన ప్రతి వ్యక్తి తన ముందు, వెనుక, పైన, క్రింద అన్ని దిక్కులలో ఉన్న ప్రతి వస్తువునూ చూడగలడు. కామమయ శరీరము యొక్క ఈ సామర్థ్యాన్ని వ్యక్తి స్థూల భౌతిక చేతనత్వములోనికి దింపుకోవాలంటే వాటికి సరితూగే ఈథరిక్ కేంద్రాలు జాగృతము కావాలి. అప్పుడే కామమయ శరీరము అనుభూతులను మస్తిష్కములోకి దింపుకోగలడు. కామమయ శరీరము ఎలా జాగృతము చేసుకున్నామో, అదేపద్ధతిలో ఈథరిక్ శరీరములోని లోని మూలాధారచక్రములో నిద్రాణమై ఉన్న ఈథరిక్ కుండలినినీ, జాగృతము చేసుకోవాలి. దీనికి చాలాకాలము పాటు పట్టుదలతో మూలాధారచక్రాన్ని ముందుగా జాగృతము చేసుకోవాలి. ఒక్కసారి, ఇది జాగృతమైతే దానియొక్క ఉధృతమైన శక్తిధారలు అన్ని చక్రాలను జాగృతము చేసేస్తాయి. తద్వారా కామమయ చక్రముల జాగరణవలన జాగృతమైన శక్తులను, సిద్ధులను భౌతికచేతనత్వములోకి దింపుకొనగలము.

కానీ ఈ కుండలిని శక్తి ధార ఏ చక్రాలగుండా ఏ చక్రములోకి ప్రవహింప చేసుకోవాలి అనేది వ్యక్తి వ్యక్తికీ మారుతుంది. అందువలన ఈ శక్తి జాగరణ విధానము తెలిసినవారు చక్రములగుండా కుండలిని ప్రయాణమును గురించి ఏవిధమైన సూచన ఇవ్వరు. ఎందువల్లనంటే అకాలంగా కానీ, ప్రమాదవశాత్తుకానీ కుండలిని జాగరణ వలన జరిగే ప్రమాదాలు అతి భయంకరమైనవి. తగిన సమయము వచ్చినప్పుడు, అదికూడ ఒక సమర్థ గురువు లేక గుప్తజ్ఞాన నిపుణుని మార్గదర్శనములో సాధనలు చెయ్యాలి అనేది గుర్తుంచుకోవాల్సిన విషయము.

కుండలిని సాధనకు పూనుకునే ముందు నైతిక నిబద్ధతలో ఒక నిశ్చితస్థితికి చేరుకోవాలి (యమనియమాలు). రెండవది ఉద్భవించే ఆ ఉధృతమైన శక్తిధారను నియంత్రణ చేయగల్గే సంకల్పశక్తిని అభివృద్ధి చేసుకోవాలి. సర్పాగ్ని జాగృతమైనప్పుడు వచ్చే ప్రమాదాలలో కొన్ని భౌతికమైనవి నియంత్రణ లేని గతి వల్ల విపరీతమైన భౌతిక



బాధలను కలుగజేయవచ్చు. కణజాలాన్ని ఛిద్రము చేస్తాయి. ఒక్కొక్కసారి భౌతిక జీవితాన్నే పరిసమాప్తి చేయవచ్చు. అంతేకాక, భౌతిక శరీరమే కాక మిగతా వాహకాలు కూడా దెబ్బతినవచ్చు. అపరిణత కుండలిని జాగరణ పైకి వెళ్ళే దారి లేక క్రిందికి దుమికినప్పుడు వ్యక్తి తన పరిపూర్ణ నియంత్రణను కోల్పోతాడు. ఒకవేళ కొన్ని అతీంద్రియశక్తులు లభించినా, అవి నీచ మానవ జగత్తుతో మానవుడు సంపర్కము పెట్టుకోకూడని వాటితో ప్రమాదము కొనితెచ్చుకున్నట్టు అవుతుంది. వాటి వలలో చిక్కుకున్నవారు దానినుండి బయటపడటానికి మళ్ళీ కొన్ని జన్మల కాలము పడుతుంది.

అపరిణత కుండలిని జాగరణ అనేక మానసిక దుర్గుణాలను పెంపొందిస్తుంది. ఉదా॥ మహత్వకాంక్ష. అందుకే గురువు ఖచ్చితముగ ఉండితీరాలి. సాయి, శ్రీ శంకరాచార్యులుగార్లు అటువంటి గురువులు.

కుండలిని జాగరణ ప్రక్రియ ప్రతి జన్మలోనూ చేసుకోవాలి. ఎందువల్లనంటే ప్రతిజన్మలోను కోశములు క్రొత్తగా ఏర్పడతాయి. కానీ, ఇది త్వరగా జరుగుతుంది. కుండలిని వల్ల భౌతికశరీరములో జీవాత్మ లేక ఈగో (Ego) యొక్క కలయికలాగే ఈగో–పరమాత్మ (*Ego-Monad*) తోను, పరమాత్మ–బ్రహ్మ (Monad-Logos) తోను సంబంధము పెట్టుకుంటుంది.

వయస్సుతో పెద్ద ప్రాధాన్యత లేదు కాని ఆరోగ్యము కుండలిని జాగరణకు ముఖ్యము. ధృడమైన శరీరమే కుండలిని శక్తిని తట్టుకోగలదు.

అధ్యాయము 14

# పరమాణువు యొక్క గూడు

## (ది ఆటమిక్ వెబ్)

ఈథరిక్ డబుల్ మరియు కామమయ శరీరాల మధ్య ఉన్న చక్రాలకి అతి సన్నిహిత సంబంధాలున్నాయని గమనించాము. కామమయ శరీరానికి, ఈథరిక్ డబుల్‌కి మధ్య భౌతికపరమాణువులు, ఒక పొరలాగ అతి దగ్గరగా ఉంటాయి. ఈ పొర ఒక విశిష్ఠమైన ప్రాణతో నింపబడి ఒక వెబ్ లేక షీల్డ్ లాగా ఏర్పడి ఉంటుంది. దీనినే ఈథరిక్‌వెబ్ లేక ప్రాణమయ గూడు అంటారు, (బొమ్మ 24).

భౌతిక తల పరమాణువులు స్పందించలేనటువంటి శక్తులు కామమయ తలం నుండి భౌతిక తలములోనికి ఈ కవచం ద్వారా రాలేవు. కామమయ తలము నుండి భౌతిక తలములోనికి వచ్చే ప్రాణ రెండు తలాలలోని పరమాణువులూ స్పందించగలిగినప్పుడే వస్తుంది. మిగతా అన్ని శక్తులకి ఇది ఒక పరమాణు కవచంగా పనిచేస్తుంది.

భౌతిక పరమాణువులు, ఉచ్చతలములోని పరమాణువుల వలె ఒక విశిష్ట శక్తిధారకు స్పందించగలిగేటట్లు అభ్యసించటమే విద్య. ఆ విద్య నేర్చుకున్నప్పుడు, ఆ విశేష శక్తిధారలు ఈథరిక్ వెబ్ గుండా భౌతికతలములోనికి రాగలుగుతాయి.

ఈవిధముగా కామమయ, భౌతికతలాల మధ్య సరైన సమయానికి ముందే అనుసంధానము ఏర్పడకుండా ఉండేటందుకు ప్రకృతి ఏర్పరచిన రక్షాకవచమే ఈ ఈథరిక్ గూడు. ప్రకృతియొక్క ఈ తెలివైన సదుపాయము వలన భౌతిక చేతనత్వము అనేక ప్రమాదకరమైన కామమయ ప్రభావాలనుండి రక్షణ పొందుతున్నది.



అంతేగాక దీనివలన నిద్రలో జరిగిన సంఘటనల స్మృతులు కూడ మస్తిష్కములో ఉండవు. కలల గురించి ఉన్న స్మృతులు కూడ గుర్తు తెచ్చుకోవటానికి ప్రయత్నించినా గుర్తు రాకపోవడానికి కారణము–భౌతిక మెదడులోని పరమాణువుల స్పందనలు, అతి సూక్ష్మ పరమాణువుల స్పందనలను తుడిచివేస్తాయి.

దీన్ని బట్టి ఈ రక్షణ కవచానికి ఏమాత్రము దెబ్బతగిలినా ఘోర అనర్థాలకు దారితీస్తుందనే విషయము అర్థమౌతోంది. తీవ్రమైన సంవేదనలు, కామమయ శరీరంలో ఒక విస్ఫోటాన్ని కలుగజేస్తాయి. తద్వారా ఈ వెబ్ చిరిగి ఒక్కొక్కప్పుడు మతిభ్రమణమునకు కూడ కారణమౌతుంది. చాలాకాలముపాటు అవగాహన లేని సాధనవల్ల కూడ వెబ్‌కు ప్రమాదము కలుగవచ్చు. మత్తు పదార్థాలు, ముఖ్యంగా ఆల్కహాలు, పొగాకు వంటి మాదక ద్రవ్యాలలో ఉన్న ఆల్కలాయిడ్స్ విభజన వలన ఆవిరియై, భౌతిక తలము నుండి కామమయ తలానికి చేరుతాయి. అతిగా, ఈ పదార్థాలను సేవించినప్పుడు, చక్రాల నుండి వ్యతిరేక దిశలో బహిర్గతమై ప్రాణ కవచాన్ని నాశనము చేస్తాయి. రెండు విధాలుగా ప్రాణకవచం దెబ్బతింటుంది.

1. ఈ పదార్థాలు ఆవిరియై, కవచాన్ని దహనము చేసి ప్రకృతి యొక్క రక్షా కవచాన్ని నాశనము చేస్తాయి.
2. మత్తుపదార్థాలలోని ఆవిరి అయ్యే గుణమున్న పదార్థాలు వెబ్‌లోని ఆటమ్స్‌ని గట్టిపరచి వాటిద్వారా ప్రవహించే విశిష్ట ప్రాణాకి అవరోధము కల్పించి, వాటిగుండా ప్రవహించగలిగే కామమయ ప్రాణాని రాకుండాచేస్తాయి. వీటిని సులభముగా గుర్తించవచ్చు. మొదటి రకము పదార్థాలను కూడా సులభముగా గుర్తించవచ్చు.

మతిభ్రమ, ఒబ్సెషన్ వంటి కొన్నిరకాల పిచ్చివల్ల ఉదాత్తభావాలు తగ్గుతాయి. భౌతికత, క్రూరత్వము, స్వనియంత్రణ కోల్పోవుట జరుగుతుంది. అందువలన సాధకులు తీవ్రప్రయత్నము చెయ్యకుండా, క్రమపద్ధతిగా జీవించడము నేర్చుకుంటే, ఈథరిక్‌వెబ్ నుండి ఉదాత్తభావనలు కలుగజేసే కామమయ కణాలు సులభముగా ప్రవహిస్తాయి కూడా. అంతేగాక ఈథరిక్‌వెబ్ పటిష్టంగా ఉండటంవలన హానికరమైన నీచ తరంగాల నుండి రక్షణ పొందగలుగుతాము.

## అధ్యాయము 15

# జననము

ఈథరిక్ డబుల్ "రాబోయే ఈగో" కంటే ముందుగా నిర్మించబడుతుంది. ఈగో నిర్మాణము, మూలము (ఆది) యొక్క సంయుక్త ఆలోచనా రూపమైన నాలుగు 'దేవ రజస్' తో జరుగుతుంది. ప్రతి 'దేవరజస్' భౌతిక పదార్థము యొక్క ఒక్కొక్క ఈథరిక్ తలానికి అధ్యక్షతగా ఉంటుంది. ఈ నిర్మాణమూలము యొక్క ప్రధాన బాధ్యత ప్రపంచంలో అడుగిడబోయే పసికూనయొక్క పసి శరీరానికి తగిన ఈథరిక్ మూసను తయారుచేయడం.

ఈ మూలము యొక్క రూపము, రంగు చాలా రకాలుగా ఉంటుంది. ఇది పసికూన శరీరము పరిమాణం, ఆకృతిని కలిగి వుంటుంది. దివ్యదృష్టిగలవారు ఒక చిన్న బొమ్మలాంటి ఆకృతి, మొదట తల్లి శరీరము బయట, తర్వాత లోపల, దీని కదలికా గమనిస్తారు. కొన్నిసార్లు దీనిని భౌతిక శరీరము మూసగా కాకుండా రాబోయే శిశువుయొక్క ఆత్మగా భ్రమచెందుతారు. దీన్నిబట్టి గర్భము ధరించిన స్త్రీ తన ఆలోచనలను, పరిసరాలను ఎంత జాగ్రత్తగా గమనించుకోవాలో తెలుస్తుంది.

పిండము – మూసకి అనుగుణ్యంగా ఎదగవలసిన పరిమాణమునకు ఎదిగాక జన్మించడానికి సిద్ధముగా ఉన్నప్పుడు, ఆ శరీరము తర్వాత స్థాయిలో ఏ పరిమాణము, ఆకారము, స్థితిలో ఉండాలో మూలము నిర్ణయిస్తుంది. ఆ తర్వాత మూలము విశ్రాంతి పొందుతుంది. శరీర నిర్మణ బాధ్యతను 'ఈగో' తన నియంత్రణలోకి తీసుకుంటుంది. ఈ రెండు పరిస్థితులలోను మూలము తనకు తానే మూసగా మార్చుకుంటుంది.

ఈథరిక్ శరీరము నిర్మించడానికి ఉపయోగించుకునే ఈథరిక్ పదార్థము యొక్క నాణ్యత (quality) రెండు విషయాల మీద ఆధారపడివుంటుంది.



1. నిలువు విభజన లేక ఏడు కిరణాల యొక్క వివరాలు. దానికి తగిన పదార్థ నిర్మాణము.

2. అడ్డముగా విభజన లేక ఈథరిక్ పదార్థము యొక్క గరుకు లేక సున్నితత్వము. భౌతిక శాశ్వత పరమాణువు ఏ కిరణమో నిర్ణయిస్తే, రెండవది మనిషియొక్క భూతకాలపుకర్మ మీద ఆధారపడి వుంటుంది. మూలనిర్మాణము మనిషి అవసరానికి తగిన భౌతికశరీరమును నిర్మించే బాధ్యత వహిస్తుంది.

ఉదా॥ మూల నిర్మాణము ఏ ఈథరిక్ పదార్థాన్ని ఎంపిక చేసుకుంటుందో దానినిబట్టి అది సహజముగానే తెలివిగావుంటుందా? మూర్ఖముగా ఉంటుందా? శాంతముగా ఉంటుందా? లేక అసహనముగా ఉంటుందా? సక్రియముగా ఉంటుందా? బద్ధకముగా ఉంటుందా? సున్నితంగా ఉంటుందా? లేక బాధ్యతారహితముగా ఉంటుందా? అనేది ఆధారపడిఉంటుంది.

'ఈగో' తను భవిష్యత్తులో ఉపయోగించుకునే శరీరాన్ని పుట్టబోయే ముందే ఆక్రమించుకుంటుంది. మూలము కొన్ని లక్షణాలనే శరీరము మీద విధించదల్చుకుంటే, పుట్టగానే శరీరాన్ని వదిలేసి వెళ్ళిపోతుంది. శరీరము ఈగో నియంత్రణలోకి వస్తుంది. కానీ కొన్ని విశేష హద్దులలో (limitations) శరీరములో పొందుపరచవల్సివుంటే మూలము అప్పుడు ఏడు సంవత్సరాల వయస్సు వచ్చేంతవరకు శరీర నిర్మాణములో 'ఈగో'తో పాటు పాలుపంచుకుంటూనే ఉంటుంది. పసికూన శరీర నిర్మాణములో మూలము తల్లియొక్క శరీరములోంచి ఈథరిక్‌మేటర్‌ని తీసుకుంటుంది. అందువలన తల్లి అత్యంత పరిశుద్ధమైన ఆహారము, ఆలోచనలను ఉంచుకోవడము మంచిది. మూలానికి అత్యంత విలక్షణమైన శరీరాకృతి, నిర్మాణానికి బాధ్యత ఇవ్వకపోతే, సాధారణముగా తల్లియొక్క ఆలోచనలు, తల్లిచుట్టూ తిరిగే ఆలోచనల పరంపర ప్రభావమే పిల్లల శరీరాకృతికి ప్రధాన కారణమౌతుంది.

ఈథరిక్ డబుల్‌తో, త్వరలోనే క్రొత్త కామమయ శరీరము, సంబంధమైన శరీర నిర్మాణములో పాలుపంచుకుంటుంది. అదేవిధముగా మానసిక శరీరము, నాడీ వ్యవస్థలని మస్తిష్కము తయారు చేసుకుంటుంది.

అధ్యాయము 16


# మృత్యువు


కొన్ని విశేష పరిస్థితులలో ఈథరిక్ డబుల్‌ని భౌతిక శరీరము నుంచి వేరు చెయ్యవచ్చు. కానీ భౌతిక శరీరము మరియు ఈథరిక్ డబుల్ ఎల్లప్పుడూ ఈథరిక్ పదార్థము యొక్క ఒక దారముతో కలవబడివుంటాయి. చనిపోయినప్పుడు ఈథరిక్ డబుల్, భౌతికశరీరమునుంచి పూర్తిగా బయటికొచ్చి ఉదారంగు పొగమంచు వలె వదిలేసిన శరీరాకృతిని పోలి ఉంటుంది. భౌతికశరీరముతో కలుపబడివున్న మెరుస్తున్న దారము మృత్యుక్షణములో తెగిపోతుంది.

మరణించినప్పుడు బుద్ధిక్ జీవన గూడు, ప్రాణముతో సహా స్థూలశరీరముతో విడిపోయి హృదయములోని శాశ్వత పరమాణువు చుట్టూ చేరుతుంది. పరమాణువు గూడు మరియు ప్రాణ, ద్వితీయ సుషుమ్నానాడి గుండా మస్తిష్కము యొక్క మూడవ భాగంలోకి చేరి అక్కడ్నుంచి కుడ్య (పెరైటల్) మరియు ఆక్సిపిటల్ సూదనాల జంక్షన్‌నుంచి చివరగా శరీరము నుంచి విడుదల అవుతుంది. జీవన గూడు, భౌతిక శాశ్వత పరమాణువుతో కామమయ శరీరములో ఉండి మళ్ళీ క్రొత్త శరీరము నిర్మాణమయ్యేటంతవరకు అక్కడే ఉంటుంది.

ఈథరిక్ డబుల్ ప్రాణముతో బహిర్గమనము చెందినప్పుడు భౌతికశరీరము కణాలు కల్గివుండే శక్తిని కోల్పోతాయి. ఆ కణాలు తమ వ్యక్తిగత అస్తిత్వాన్ని నిలుపుకుంటాయి. మెల్లమెల్లగా ఖచ్చితముగా వ్యవస్థీకృతముగా (organized) ఉన్న శరీర కణాలు విడిపోతాయి.

ఈథరిక్ డబుల్ శరీరమునుంచి విడిపోతున్న తరుణములో వ్యక్తియొక్క గతజన్మ అతి వేగముగా 'ఈగో' ముందు పునరావృతమౌతుంది. మర్చిపోయిన ప్రతి చిన్న విషయము







స్మృతిలో నుంచి బయటకొస్తుంది. ఈ కొద్ది క్షణాలలో 'ఈగో' మళ్ళీ తన పరిపూర్ణ జీవితము యొక్క జయాలు, అపజయాలు, ప్రేమ, ద్వేషము, తన జీవితములో శాసిస్తున్న ఆలోచనలు అన్నీ స్పష్టముగా విశ్లేషణ చేసుకుంటాడు. దీన్నే పూజ్య గురుదేవులు, పండిత శ్రీరామ శర్మ ఆచార్యగారు "ప్రతిరోజు క్రొత్త జన్మ - ప్రతి రాత్రి క్రొత్త మృత్యువు" అన్నారు. దీని తర్వాత కొద్ది క్షణాలనుంచి కొద్ది వారాల వరకు వ్యక్తి ఈథరిక్ డబుల్ ఒరలో శాంతిచిత్తుడై ఉంటాడు. అంతవరకు సాధారణముగా భౌతికశరీరము పరిసర ప్రాంతాలలోనే ఉంటాడు. రోజులు గడుస్తున్నకొద్దీ శవము నుంచి మిగతా కోశాలు వేరవుతాయి.

భౌతిక శరీరమును దహనము చేయుటవలన ఈథరిక్‌బాడీ తొందరగా విచ్ఛేదము చెందుతుంది. ఈథరిక్ శరీరము తొందరగా నాశనము అవ్వకపోతే కొంతమంది తాంత్రికులు దానిని ఉపయోగించుకోవచ్చు. ఇదంత మంచిదికాదు. దహనము వలన ఈ ప్రమాదముకూడా నివారింపబడుతుంది. పూర్తిగా భౌతికవాదుల కామమయ శరీరములో ఈథరిక్ కణాలు కలసిపుంటాయి. అప్పుడు ఈథరిక్ డబుల్‌ను కామమయ శరీరం నుండి వేరుచేయడము కష్టమౌతుంది. కామమయ శరీరములోని కోరికలను ఈథరిక్ బాడి ఉండుట వలన వాటిని తీర్చుకోవాలని ప్రయత్నిస్తాడు. కానీ భౌతిక శరీరము లేకపోవుటవలన వాటిని తీర్చుకోలేకపోతాడు. ఇదే మన నరకము.

శరీరముగల, శరీరములేని అనేక మంచి ఆత్మలు అతనికి సహాయపడాలనుకున్నా ఆ సహాయము స్వీకరించే స్థితిలో అతడు ఉండడు. అందువలన శరీరముతో ఉండగానే ఈ వివరాలు తెలుసుకోవాలి.

ఇటువంటి వ్యక్తులు ఒక్కొక్కసారి మాధ్యమంగా ఇతర శరీరాలను ఆవహిస్తాయి. బలహీనమైన 'ఈగో' గల వ్యక్తులు సాధారణముగా ఇటువంటి ఈథరిక్ యాస్ట్రల్ సంయుక్త శరీరాలకు మాధ్యమాలుగా మారుతారు. ఒక్కొక్కసారి ఇటువంటివి జంతువులలో కూడా ప్రవేశించవచ్చు. జంతు శరీరాలలో దూరిన ఇలాంటి ఆత్మలు అంత సులభముగా జంతు శరీరాలనుంచి విడివడవు.

## అధ్యాయము 17

# హీలింగ్

ఆరోగ్యవంతుడైన మనిషి శరీరములోనుంచి విడుదలయ్యే జీవ ఉద్గారాలలో (emanations) గులాబి రంగు ప్రాణ ఉంటుంది. ఈ ప్రాణ నాడీ వ్యవస్థకి బలము చేకూరుస్తుంది. అందువలన, అతనికి దగ్గరగా ఉన్న వ్యక్తులకు పోషణ లభించటమేగాక చిన్నచిన్న అనారోగ్యాలు కూడ నయమైపోతాయి. అంతే కాక, రోగనివృత్తి తొందరగా జరిగిపోతుంది. ఆసుపత్రిలో ఉన్నవారిని, అనారోగ్యముతో బాధపడేవారిని, పరామర్శించడానికి వెళ్ళటమనేదానిలోని అంతరార్థమిదే! ప్రాణశక్తిధారలే సంకల్పశక్తికి సులభముగా లొంగుతాయి గనుక వ్యక్తి తనద్వారా బహిర్గతమయ్యే ఈ ప్రాణశక్తిధారలకు దిశనివ్వగలడు, వాటి పరిమాణమును తన సంకల్పశక్తితో వ్రాదిచెయ్యగలడు. రోగి యొక్క ప్లీహము సరిగ్గా పనిచెయ్యదు గనుక ఆరోగ్యవంతుడైన వ్యక్తి తన శక్తిధారలను రోగి వైపుకు ప్రవహింపజేసి తనంతటతాను కావాల్సిన ప్రాణశక్తిని సమకూర్చుకొనేటంతవరకు సహాయపడవచ్చు. ఈ విషయ సంబంధిత అవగాహన ఏమిటంటే,

1) చాలాసార్లు ఆరోగ్యవంతుల ఉనికే ఆరోగ్యాన్ని కలుగజేస్తుంది.

2) చాలాసార్లు రోగిలోనికి జీవశక్తి ధారలను ప్రవహింపజేయుట ద్వారా రోగనివారణ చేయవచ్చును.

హీలర్ లేక రోగనివారణ చేసేవారు కొన్నిసార్లు అనారోగ్యముగా ఉన్న శరీర భాగానికి ప్రాణశక్తి పంపవచ్చును. సాధారణ రోగాలకు ప్రాణశక్తి ప్రవాహాన్ని పెంచితే చాలు. హీలర్ రోగి యొక్క అనారోగ్య ఈథరిక్ పదార్థాన్ని తీసివేసిన తరువాత ఆయన శరీరములో లేకుండా జాగ్రత్త పడాలి. లేనిచో హీలర్‌లో ఆ రోగము ప్రవర్ధనము అవ్వొచ్చు.



అన్ని నాడీ సంబంధిత రోగాలు ఈథరిక్‌డబుల్ కిక్కిరిసిన (లేక) సరియైన ప్రవాహము లేకపోవడం వల్లనే. (బొమ్మ 25) అనేక జీర్ణకోశ ఇబ్బందులు మరియు నిద్రలేమికి కూడా ఈ నాడీవ్యవస్థలోని ప్రాణశక్తి అవరోధమే కారణము. తలనొప్పులు మొదలైనవి దీనివలన రావచ్చు. హీలర్ ద్వారా, ఒక బలమైన ప్రాణిక్ కరెంట్‌ని లేక తరంగాలని తలనొప్పి ఉన్న వ్యక్తికి ప్రవహింపజేస్తే తక్షణమే అతని తలనొప్పి తగ్గిపోతుంది.

ఈ హీలింగ్ విధానాలు చాలా సులభము. నైపుణ్యమున్న హీలర్ ముఖ్యముగా అతను దూరదృష్టిని కలిగి ఉంటే ఈ విధానాలను చాలా అభివృద్ధి చెయ్యవచ్చు. ప్రజ్ఞగల హీలర్ పైన చెప్పిన విధానములో అనేక మార్పులు తీసుకురావచ్చు. కొంచెము అనాటమీ, ఫిజియాలజీ తెల్సున్న హీలర్ రోగగ్రస్థ అవయవము ఆరోగ్యవంతముగా ఎలా ఉంటుందో ఊహించుకొని ఈథరిక్ పదార్థాన్ని ఆ మూసలో మలిచి, రోగగ్రస్తమైన అంగాన్ని తానూహించిన మూసలో మాదిరిగా మారుతుందని భావన చేయాలి.

ఇంకా నైపుణ్యంగల హీలర్ ఆ అంగాన్ని మానసిక పదార్థముతో నిర్మించి దానికి కామమయ పదార్థాన్ని సమకూర్చి, ఈథరిక్ మేటర్‌తో గట్టిపరచి ఆ మూసలోకి శరీరములో ఉన్న వాయు, ద్రవ, ఘన పదార్థములను ఉపయోగించి అవసరమున్న లేక తగ్గిన పదార్థములను బయటనుంచి చేర్చి అంగనిర్మాణము చెయ్యాలి. (శిరిడిసాయి ఖండయోగము, ఇతర చమత్కారములు).

ప్రతిభావంతమైన క్రమపద్ధతిలో ఈ విధమైన హీలింగ్ చెయ్యదలచుకున్నవారు దిగువ విధానాన్ని అనుసరించాలి.

1. రోగి సుఖాసనములో కూర్చోవాలి. లేదా పడుకొనిగాని ఉండాలి.

2. యోగనిద్రా విధానమునుసరించి అతను పరిపూర్ణముగా విశ్రాంతిగా ఉండేటట్లు.

3. హీలర్ సంకల్పశక్తిని జోడించి రోగిమీద చేతులను ఒక పద్ధతిప్రకారము కదుపుతూ రోగి శరీరములోనుంచి కిక్కిరిసిన లేక అనారోగ్య ఈథరిక్ పదార్థాన్ని తీసివేస్తున్న భావన చేసుకోవాలి.

రోగిని ముట్టుకోకుండా చేతులు గూడ కదపవచ్చు. కానీ, రోగి చర్మముమీద తగిలితగలకుండా చెయ్యిని నడిపితే ఎక్కువ సత్ఫలితాలనిస్తుంది. ప్రతీసారి హీలర్ తాను

బయటకు తీసిన ఈథరిక్ పదార్థాన్ని పూర్తిగా కడుక్కోవాలి. లేకపోతే ఏ బాధను తాను తగ్గించాడో అదే బాధ హీలర్‌లో అభివృద్ధి కావచ్చు. ఈ విషయములో జాగ్రత్తలు వహించనటువంటి హీలర్స్ ఒక్కొక్కసారి తీవ్రంగా అనారోగ్యము పాలవ్వవచ్చు. చేతులను గట్టిగా విదిలించుట, క్రిందివైపు తనకు దూరముగా విదిలించుట, ఉప్పునీటి బేసిన్‌లోకి విదిలించుకొనుట, చికిత్స ఇచ్చిన తర్వాత చేతులు పూర్తిగా కడుక్కొనుట మొదలైన కొన్ని విధానాలు పాటించుట అవసరము.

స్థానికంగా ఈథరిక్ డబుల్ కిక్కిరిసినప్పుడు చేతులు ఆ అవయవానికి ఒకవైపుకానీ లేక దానికి ఇరువైపులా కానీ పెట్టి బలమైన ప్రాణా తరంగాలను ప్రవహింపజేయవచ్చును.

4. ఈవిధముగా రోగి ఈథరిక్ బాడీని శుభ్రము చేసిన తర్వాత హీలర్ ప్రాణశక్తిధారలు తనలోంచి రోగిలోనికి పంపించాలి. కానీ ఇక్కడ సంకల్పశక్తిని ఎక్కువగా ఉపయోగించాలి. ఎప్పుడు కుడినుండి ఎడమవైపుకు శక్తిధారను ఉపయోగించాలి. సవ్యమైన ఆహారము, కోరికలు, ఆలోచనలు, మనో, వాక్, కర్మలలో అహింస, ఆసన, ప్రాణాయామ, ధ్యానవిధానాలు నిత్యమూ పాటించాలి. ఈ విధంగా చేసుకుంటువుంటే, వ్యక్తి తాను పరిపూర్ణ ఆరోగ్యవంతుడవడమేగాక అనేకమందికి ఆరోగ్యాన్నివ్వగల్గుతాడు.



అధ్యాయము 18

# వశీకరణము (మెస్మరిజమ్)

విద్యార్థి తొలుత, మెస్మరిజమ్ ఇంకా హిప్నటిజమ్ మధ్య గల తేడాను జాగ్రత్తగా అర్థము చేసుకోవాలి. హిప్నటిజమ్ గ్రీకు పదము 'హుప్‌నోస్' (hupnos) నుండి గ్రహించబడింది. హుప్‌నోస్ అనగా నిద్ర. అంటే నిద్రింపచేసే కళ అని అర్థము.

కళ్ళలోని నరాలను పాక్షికంగా ఒత్తిడికి గురిచేయడం ద్వారా లేక ఒతర పద్ధతులతో నరాలను పక్షవాతానికి గురిచేసి నిద్రింపచేయవచ్చు. ఈ స్థితి ప్రమాదకరమైనది కాకపోయినా, ఒక్కొక్కసారి మిశ్రమ ప్రభావాలను కలుగజేయవచ్చు. ఈ పద్ధతి నొప్పికి అతీతముగా చేసి, విశ్రాంతిని కలుగచేస్తుంది. కాబట్టి లాభదాయకమనే చెప్పవచ్చు. ప్రాథమికంగా, ఇది స్వతఃసిద్ధమైన స్థితి. ఫలితంగా సబ్జెక్టుని ఎక్కువ మోతాదులో లేక తక్కువగా ఒక పరిధివరకు, ఆపరేటర్ ఆధీనంలో ఉండడంవల్ల, ఆపరేటర్ ఇష్టానుసారంగా సబ్జెక్టు ప్రవర్తిస్తాడు. ఈ పరిధి యొక్క గరిష్ఠత, వివిధ అంశాలైన, హిప్నాసిస్ యొక్క తీవ్రత, చేసేవారి సామర్థ్యము, మొదలైన అంశాలపై ఆధారపడి ఉంటుంది.


కాని, మెస్మరిజమ్ ఆధార సూత్రము వేరు. ఈ పదము ఫెడరిక్ మెస్మర్ (1734-1815) గారి నుండి ఉద్భవించింది. ఈయన వియన్నాకు చెందిన వైద్యుడు, 18వ శతాబ్ది చివరలో కనుగొన్నదేమిటంటే, చేతి ప్రభావముతో నివారణ సాధ్యమని. దీన్నే 'జంతు అయిస్కాంత' అని అన్నారు. గ్రహింపదగిన విషయమేమిటంటే, మెస్మరిస్టు, రోగిలోని అయస్కాంతతను లేక జీవద్రవాన్ని వెనక్కు తీసివేసి, తన ద్రవముతో భర్తీచేస్తాడు. దీనివల్ల రోగి ద్రవాన్ని తీసివేసిన చోట స్పర్శని కోల్పోతాడు. ఇంతకు ముందు గ్రహించినది, స్పర్శను అనుభవించే శక్తి కామమయ కేంద్రాలనుండి, ఈథరిక్ డబుల్ ద్వారా ప్రవహిస్తుందని. ఎప్పుడైతే ఈథరిక్ డబుల్‌ని తీసిమేస్తామో, సహజంగా సాంద్రమైన

భౌతిక శరీరము, కామమయ శరీరాల మధ్య అనుసంధానము నశిస్తుంది. జీవనీద్రవాన్ని తీసివేయడం వల్ల రక్తప్రవాహానికి ఎలాంటి అంతరాయము కలగదు. శరీరములోని ఆ భాగము వేడిమిని కోల్పోదు.

చేయి లేక కాలు భాగాల నుండి ఈథరిక్ పదార్థాన్ని తీసివేసినప్పుడు అపస్మారక స్థితి ఏర్పడుతుంది. కేవలము ఆ ప్రత్యేక అంగము మాత్రమే అపస్మారక స్థితిలో ఉన్నా, ఈ వశీకరణ విధానంలో మెదడు మాత్రము జాగృతంగానే ఉంటుంది. ఒక్కొక్కసారి, వ్యక్తి యొక్క మొత్తము అయస్కాంత ద్రవాన్ని తీసివేయగలిగినప్పుడు ఆ వ్యక్తి వశీకరణము చేసే వారి ఆధీనంలోకి వచ్చేస్తాడు. ఇలాంటి స్థితిలో జరిగే విచిత్రమేమిటంటే, సబ్జక్టులో కలిగే ఉత్తేజాన్ని చేసే ఆపరేటర్‌లోను అలాగే ఆపరేటర్‌లో కలిగే ఉత్తేజాన్ని సబ్జక్టు కూడ అనుభూతి చెందుతారు. ఈ స్థితిలో ఆపరేటర్ నాడీ ఈథర్ నుండి ఆదేశాలను స్వంత ఆదేశాలుగా భావించి తదనుగుణ్యంగా స్పందించగలుగుతాడు. ఈ ప్రత్యేక ప్రక్రియని అయస్కాంత సహానుభూతి (sympathy) అని అంటారు.

వశీకరణంలో అనుభవజ్ఞులు, చేతులతో కాకుండా చూపు, సంకల్ప బలముతో కూడ వశీకరణము చేస్తారు. మెస్మరిస్టు రోగిలోని శ్వాస, రక్తప్రసరణ మొదలగు అతిముఖ్య ప్రక్రియలకు అంతరాయము చేయలేడు. ఎందుకనగా, శరీరములోని ఈథరిక్ విభాగాలు రెండు. మొదటి విభాగము అపస్మారక సహానుభూతికి సంబంధించినది. రెండవది స్మారక లేక అనియంత్ర, సెరిబ్రోస్పైనల్ వ్యవస్థకి సంబంధించింది. మెస్మరిస్టు కేవలము ఈ రెండవ విభాగాన్ని మాత్రమే వశీకరణము చేయగలడు. దీన్నే థియోసాఫీవారి ప్రకారము ఎలా చెప్పగలమంటే, స్థూలశరీరములోని ప్రాణ మరియు ప్రాణమయకోశము లేక ఈథరిక్ డబుల్ లోని ప్రాణాగ హీలర్ నుండి ప్రాణతో పాటు ఉద్గారాలు (emanations) కూడ రోగిలోనికి ప్రవహిస్తాయి కాబట్టి ఆరోగ్యంగా ఉండడము చాలా అవసరము. ప్రాణమయ, మనోమయ శరీర సంబంధిత పదార్థము కూడ సబ్జెక్టులోకి వెడుతుంది. కనుక, మానసిక వ్యాధులు లేకుండా జాగ్రత్త వహించాలి. ఈ విధంగా వశీకరణము స్వస్థతను చేకూర్చడానికి మానవాళి శ్రేయస్సుకూ మాత్రమే వాడాలి తప్ప అన్యధా కాదు.

ఈ విధానంతో మొక్కలకి కూడా స్వస్థతను చేకూర్చవచ్చు.



# డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ గారి పరిచయం

అనాదిగా, ఆధ్యాత్మికతకు అలవాలమైన కాశీ పట్టణములో, శ్రీరామకృష్ణ మాష్టారు గారి ఆధ్యాత్మిక జీవనము బాల్యము నుండి యవ్వనము వరకు 38 గురువుల సాంగత్యములో తీర్చిదిద్దబడింది. బెనారస్ హిందూ యూనివర్సిటీ నుండి ఎం.ఎస్.సి., ఎలక్ట్రో మాగ్నెటిక్ కెమిస్ట్రీలో పి.హెచ్.డి చేశారు. ఈ నేపథ్యం వారు వైజ్ఞానిక ఆధ్యాత్మికతను అర్థము చేసుకొని వేలాది జిజ్ఞాసులకు ఆధ్యాత్మిక రహస్యాలను తెలియజేయడంలో వారి విశిష్ట వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడానికి దోహదపడింది. అందుకే, వారు శిష్యుల వ్యక్తిత్వాన్ని కూడా, తీర్చిదిద్దగలుగుతున్నారు.

గురువుగారి ఆదేశానుసారం మాష్టారుగారు గుంటూరులోని టి.జె.పి.యస్. కళాశాలలో రీడర్‌గా పనిచేసి 2001లో వి.ఆర్.ఎస్. తీసుకున్నారు.

సాధన, ఉపాసన, ఆరాధనల ద్వారా ఆధ్యాత్మిక వైజ్ఞానిక జ్ఞానాన్ని అందజేయడానికి, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రదేశాలలో 12 ముఖ్య

ఆశ్రమాలను, వందకు పైగా శక్తి పీఠాలను స్థాపించి, మార్గదర్శనము చేస్తున్నారు. విశ్వమందలి గురువుల ఉపదేశసారాన్ని ఆచరణాత్మక రీతిలో సాధనా శిబిరాల ద్వారా ఎప్పటికప్పుడు అందిస్తూ, "డెమోక్రటిక్ స్పిరిచ్యుయల్ లీడర్" గా అభినందించబడుతున్నారు. వీరి ఆధ్యాత్మిక వైజ్ఞానిక దృక్పథానికి మాలాంటి శిష్యులు అభిమానంగా "స్పిరిచ్యుయల్ సైంటిస్ట్" అంటారు.

మౌనంగా, నిరంతరము అత్యంత శక్తివంతంగా, ఆంతరంగిక ఆత్మసంబంధాలతో, నిస్వార్థంగా అఖండ గురుసత్తా యొక్క లక్ష్యాన్ని సాధించడానికి శ్రీరామకృష్ణ మాష్టారు ఇచ్చిన ఉపన్యాసాలు, రచించిన వివిధ రచనలు పాఠకుల మీద అప్రతిహతమైన ముద్ర వేస్తున్నాయి అనడంలో అతిశయోక్తిలేదు. సహనము, చురుకైన, సునిశితమైన ఆలోచనాశక్తితో అన్నిటినీ సమన్వయము, సంతులనము చేసుకుంటూ, నవయుగ సూత్రధారిగా, యుగశిల్పిగా సమర్థవంతముగా జీవించడం వారి విశిష్టత.

గురువులు, సంస్థలు వేరైనా, 'సత్యం' ఒక్కటేనని, విశ్వ ఏకీకరణ ద్వారా 'జీవన దేవత' యొక్క లక్ష్యాన్ని సాధించాలనే వారి లక్ష్యానికి జోహార్లు.

ప్రేమ, కృతజ్ఞతలతో

బేబి రాధ

మణి





## ఈథరిక్ డబుల్ గురించి

## మాస్టరు, డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ గారి ఉపన్యాసాలు

## గుంటూరు, 2006

### సెషన్ - 1

ఆధ్యాత్మిక విద్య యొక్క ఆవశ్యకత మనము ఈనాడు గుర్తించవలసి వున్నది. ఈ ఆధ్యాత్మిక విద్యను మనము జీవించే కళగా (Art of living) గుర్తించడము లేదు. ఇది, మనము నిరంతరము మనసులో గుర్తించుకోవాలి. ఆధ్యాత్మిక విద్య అంటే చనిపోయిన తరువాత ఎక్కడో ముక్తి లభిస్తుందనీ, జీవన్ముక్తి లభిస్తుందనీ కాదు. ముక్తి అనేటటువంటి మాటకి మనము స్వస్తి చెప్పవలసినటువంటి అవసరము ఉంది.

ఆధ్యాత్మిక మార్గంలోవచ్చిన వాడికి బాధ్యతలు పెరుగుతాయి తప్ప తగ్గవు. ఇది మనము గుర్తుంచుకోవాలి. ఎందుకంటే ఆధ్యాత్మికత అంటే ముసలితనము వచ్చాక ఇంద్రియాలు నిష్క్రియమైపోయిన తరువాత ఇంక ఎవరూ మన గోడు పట్టించుకోవటంలేదు అన్నాక, కాలక్షేపం కోసం చేసేటటువంటి అందరు మెచ్చేటటువంటి ఒక కార్యక్రమముగా భావిస్తున్నాము. అది తప్పు. ఉపనిషత్తులో కూడా "నయమాత్మ బలహీనే నలభ్యతా", బలహీనులకు ఆత్మ జ్ఞానము రాదు. ఆధ్యాత్మికత శక్తి మొత్తము కూడా శక్తి సాధన మీద ఆధారపడి వుంటుంది. ఈ శక్తిని ఎలా సంపాదించుకోవాలి? ఈ శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి? అనేటటువంటివే దేవాలయాలు. అందుచేత దేవాలయాల నోమెన్క్లెచర్ (nomenclature) మనము కొంచెము మార్చవలసి వస్తుందేమో. ఎందుకంటే దేవాలయాలు అనుకుంటే మనకి శక్తి గుర్తురావటములేదు. మనకి ఏమి గుర్తుకు వస్తాయి అంటే మనలాగే కోరికలు, రాగద్వేషాలు వున్నటువంటి, మనకంటే ఎక్కువ శక్తి సామర్థ్యాలు ఉన్నటువంటి వ్యక్తులు గుర్తుకువస్తున్నారు తప్ప, దేవతలు అంటే ప్రాకృతిక శక్తులు

అని, మనము మర్చిపోయాము. పూర్తిగా ఆధ్యాత్మిక వేత్తలు కూడా మర్చిపోయారు. కానీ దేవాలయాలు అంటే ప్రాకృతిక శక్తులను ఎలా ఉపయోగించుకోవాలో నేర్పేవి. అగ్నిదేవత అంటే అగ్నిని ఎలా ఉపయోగించుకోవాలో చెప్పేటటువంటి దేవాలయాలు. యజ్ఞవిద్యను నేర్పేటటువంటి దేవాలయాలు. వాయుర్దేవత. వాయువు కూడ ఒక దేవత అని మనము చెప్తాము. వాయువు కూడ ఒక శక్తి. పృధ్వి ఒక శక్తి. జలము ఒక శక్తి. అగ్ని ఒక శక్తి. వాయువు ఒక శక్తి. ఆకాశము ఒక శక్తి. ఈ ఐదు శక్తులతో ప్రపంచము నిర్మించబడి వున్నది అని ఆధ్యాత్మిక విద్య చెప్తోంది. ఏ విధంగా అయితే మోడ్రన్ సైన్స్ పాజిటివ్ మరియు నెగటివ్ ఎలక్ట్రిసిటీతో సంపూర్ణ సృష్టి ఏర్పడింది అని చెప్తోందో, ఈ శరీరంలో వున్నటువంటి ప్రతి కణము కూడా పాజిటివ్ మరియు నెగటివ్ ఎలక్ట్రాన్స్ కలయికే. దానినే ఆటమ్స్ అంటాము. అంటే పాజిటివ్ ఎనర్జీ మరియు నెగటివ్ ఎనర్జీ యొక్క కలయిక. ఈ రెండు శక్తుల గురించి సైన్స్ తెలుపుతుంది.

మన యోగులు ఏం చెప్తున్నారు అంటే మన శరీరాలు, ఈ మొత్తము ప్రపంచము, ఈ మొత్తము ప్రపంచ సృష్టి కూడా ఈ పంచభూతాల ద్వారా నిర్మించబడి ఉన్నది. ఫన్డమెంటల్ బిల్డింగ్ బ్లాక్స్ ఏమిటి అంటే, ఈ ఐదు. ఏ పదార్థాన్ని మీరు చూసినా, మీ స్థూల దృష్టికి అది కనిపిస్తూ ఉండీ, దానికి ఈ ఐదు వుంటాయి. ఆకాశము అందులో ఉంటుంది. వాయువు అందులో ఉంటుంది. అగ్ని అందులో ఉంటుంది. జలము అందులో ఉంటుంది. పృధ్వి అందులో ఉంటుంది. ప్రపంచం గురించి ఫండమెంటల్ బేసిక్‌ను మనం పర్‌ఫెక్ట్‌గా తెలుసుకోవాలి. దీనినే వేదిక్ లాంగ్వేజ్‌లో పంచీకరణము అంటాము. ఈ ప్రపంచము ఎలా నిర్మించబడినది? ఈ పంచతత్వాలను ఉపయోగించుకుని, వెలుతురు మీద రుచి వున్నటువంటి వ్యక్తులను భారత, భా అంటే వెలుతురు, రత అంటే ఇష్టము. భారత అంటే వెలుతురు మీద ఇష్టము వున్నటువంటి వాళ్ళు. కేవలము వాళ్ళకు ఇష్టము వుంటే సరిపోదు. వాళ్ళేం చేయాలి? మహాభారతాన్ని నిర్మించాలి. నేను మీకు మహా అనేటటువంటి పదాన్ని చెప్పాను. ఏదైతే కంట్రోలింగ్ ఫాక్టర్ వుంటుందో, దానిని మహా అనే విశేషణతో చెప్తాము. మానవుడు, మహామానవుడు. మానవులను కంట్రోల్ చేసేటటువంటి వాడు మహా మానవుడు. ఋషి, మహర్షి, ఋషులను కంట్రోల్ చేసేటటువంటి వాడు మహర్షి అంటే ఈ మహా అనేటటువంటి ఎడ్జక్టివ్ మనము ఎక్కడ వాడతాము అంటే, దేనికా ఎడ్జక్టివ్ వాడుతున్నామో, దానిని నియంత్రణ చేసేటటువంటి వ్యక్తి. వ్యక్తి మహావ్యక్తి, ఆత్మ-మహాత్మ-మానవుడు-మహామానవుడు.



భారతం-మహాభారతం. అంటే మహాభారతము అంటే అర్థమేంటి అంటే భారతాన్ని నియంత్రణ చేసేటటువంటి శక్తి. మనము ఈ నిర్వచనాలు మర్చిపోయాము. మనము కొత్త, కొత్త నిర్వచనాలు ఇవ్వటము మొదలు పెడతాము. స్వర్గము అంటే మన దృష్టిలో ఏమిటి అంటే సుఖముగా వుండేటటువంటి స్థలము. కాని ఆధ్యాత్మిక దృష్టిలో స్వర్గము అంటే ఏమిటి అంటే అమరులు వుండేటటువంటి స్థలము. అమరులు అంటే మృత్యువు లేనటువంటి వాళ్ళు. మృత్యువు లేనటువంటి వాళ్ళు ఏవిధమైనటువంటి కార్యక్రమాలు చేస్తారు? అటువంటి కార్యక్రమాలు మనము ఇక్కడ పృథ్విలో చేసుకోగలిగితే పృథ్వి కూడ స్వర్గంగా మారుతుంది. అందుచేత కొంచెము నిర్ణయాలు, నిర్వచనాలు మనము రీకాలిబ్రేట్ చేసుకోవాలి.

సైంటిఫిక్ భాషలో రామాయణము అంటే గుర్తొచ్చేది ఏమిటి అంటే రామ రావణ యుద్ధము. మహాభారతము అంటే మనకు గుర్తొచ్చేది ఏమిటి అంటే అన్నదమ్ముల మధ్య యుద్ధము. ఎవ్వరికి కూడా రామాయణము అంటే రామరాజ్యము అనే భావనే రావటం లేదు. ఈ కాలంలో రామాయణము ఎందుకు చదువుకోవాలి అంటే రామరాజ్య స్థాపన ఎలాగో తెలుసుకోవటానికి చదువుకోవాలి. కాని మనకి ది ఎండ్ ఎక్కడ వస్తుందా అంటే రామాయణం సినిమా తీసినా అసలు కథ అక్కడే మొదలైనది. రావణాసురుడు వధతో డిస్ట్రక్షన్ పార్ట్ మాత్రమే అయినది. ఒక ఇల్లు కట్టాలి అనుకుంటే ఒక స్థలము కొన్నారు మీరు. ఆ స్థలంలో పాత బిల్డింగ్ వున్నది. మీరు ఇల్లు కట్టుకోవాలి అంటే మొదట మీరు ఏమి చెయ్యాలి? ఆ బిల్డింగ్‌ని కూలగొట్టాలి. కంప్లీట్‌గా బుల్‌డోజర్ పెట్టి, మీరు దానిని చదును చేసేశాక, మళ్ళీ పునాదులు తీశాక, అంటే వున్న బిల్డింగ్ పడగొట్టటము, మళ్ళీ పునాదులు తియ్యటము వరకు యుద్ధమే అది. కన్‌స్ట్రక్షన్ పార్ట్ కాదది. డిస్ట్రక్షన్ పార్టే. కాని పునాదులు ఒకటీ తవ్వేశాక, మనము రామాయణము అంటే రావణ వధే చూస్తాం.

రామాయణం రావణాసురుడు చనిపోవటంకాదు, రామరాజ్యస్థాపన రామాయణము. మరి ఆ భావంతో ఎక్కడ రామాయణము చదువుతున్నాము మనము. అది అర్థం చేసుకుని, ఈ రామరాజ్య స్థాపన చేసేటటువంటి వాళ్ళకి ఒక విశేషమైనటువంటి బోనస్ లభిస్తుంది. అప్పుడందరూ చిరంజీవులైపోతారు. రామాయణం మనకి చెప్పేది అది. హనుమంతుడు రాముడి పని చేస్తూ వుంటాడు. చిరంజీవిగా వుంటాడు. శ్రీ రాముడు 11,000 సం॥లు రామరాజ్యస్థాపనకి అలా నిరంతరము పనిచేస్తూవున్నాడట. చనిపోవాలని మర్చిపోయాడట. రామాయణము మనకి చెప్తుంది అది. వి ఫర్గెట్ దట్. అప్పుడు యముడు వచ్చి నాయనా,

ఒక పద్ధతి ఉంది. ఫృథ్వి మీద నువ్వు అలా బతుకుతూ వెళ్ళిపోతే అది పద్ధతి కాదు. తప్పు అది. అందుచేత నువ్వు చనిపోవాలి అన్నాడు. ఆ రామాయణంలో వున్నటువంటి రామకార్యము చేస్తూవుంటే మృత్యువుని కూడా మీరు ఎలా దాటగలరు అనేది మర్చిపోయాము.

భరతుడు 14 ఏళ్ళ పాటు రాముడు యొక్క పాదుకలు తన శిరస్సుపై పెట్టుకుని, రాముడి బదులు ఆ పాదుకలు సింహాసనము మీద పెట్టి, తను కూడా రాముడి వలె నందిగ్రాంలో ఉండి రాముడు మళ్ళీ వచ్చేంతవరకు కూడ తను వనవాసము చేస్తే రాముడు ఉంటే ఎలా ఉండేదో అలా రాజ్యం పాలించాడు. అందుచేత రామాయణాన్ని ఈ దృష్టి కోణంతో చదవాలి. అన్నదమ్ములు ఎలా వుండాలి. కుంభకర్ణుడు, రావణాసుకుడు, విభీషణుడు. లక్ష్మణుడు, శత్రుఘ్నుడు, రాముడు, భరతుడు. అంటే అందరు కూడా ఒకే కార్యక్రమానికి దోహదపడ్డారు. నలుగురు అన్నదమ్ములు. రాముడి యొక్క కార్యక్రమానికి భరతుడు సహాయపడ్డాడు. శత్రుఘ్నుడు సహాయపడ్డాడు, లక్ష్మణుడు సరే డైరక్ట్‌గానే సహాయపడ్డాడు. అక్కడో, రావణాసురుని యొక్క కార్యక్రమానికి ఒక తమ్ముడు అసలు ఎందుకు పనికిరాలేదు. వాడు నిద్రపోతూనే ఉన్నాడు. యుద్ధం జరుగుతూ ఉన్నా కూడా నిద్రపోతూనే ఉన్నాడు.

ఈనాడు అన్నదమ్ములు లాగే, రామాయణము యొక్క ఈ మానసిక పరిస్థితిని మార్చేటటువంటి మన శరీరములో ఉన్నటువంటి ఆరు కేంద్రాలు వున్నాయి. రామాయణంలో ఆరు సర్గలున్నాయి. ఏడోది కూడా కలుపుకుంటే ఉత్తరాకాండ అని ఏడు సర్గలంటాము. ఈ ఏడు సర్గలు కూడా మన శరీరములో ఉన్నటుంటి షట్చక్రాల యొక్క ప్రతీకలు. మన శరీరానికి, రామాయణానికి మధ్య ఉన్నటువంటి మొత్తము సంబంధాన్ని మర్చిపోయాము. దానిని మళ్ళీ మనము రివైవ్ చేసుకోవలసినటువంటి అవసరము ఉన్నది.

ఈ ఆరు చక్రాలు కలిగినటువంటి ఈ శరీరములో, నిన్న నేను మీకు మూడు సబ్ లెవెల్స్ ఉంటాయని చెప్పాను. మొట్టమొదటిది ఏమిటి అంటే బ్లడ్ వెస్సెల్ సిస్టమ్. సర్క్యులేటరీ సిస్టమ్. అంటే మన శరీరంలో హృదయం కొట్టుకుంటూ వుంటుంది. నెత్తురు సరఫరా అవుతుంది. ఎంతవరకు సరఫరా అవుతుంది? కణకణానికి సరఫరా అవుతుంది. ఎవ్రీ యాటం, ఎవ్రీ మాలిక్యూల్, ఎవ్రీ సెల్ మన శరీరములో ఉన్నటువంటి 300 కోట్లానుకోట్ల సెల్స్ అన్నిటికీ కూడా నెత్తురు సరఫరా అవుతుంది. దేనికి కూడా



నెత్తురు సరఫరా అవకుండా ఉండదు. నెత్తురు ఏ సెల్‌కి వెళ్ళదో ఆ సెల్ చనిపోతుంది. ఈ నెత్తురు సరఫరా చేసేటటువంటి బ్లడ్ సర్క్యులేటరీ సిస్టంకి పారలెల్‌గా ఎక్కడెక్కడైతే బ్లడ్ వెసల్ వెళుతుందో, అక్కడక్కడ పారలెల్‌గా నాడీవ్యవస్థ కూడా ఉన్నది. నాడీ వ్యవస్థ మెదడు నుంచి వస్తోంది. మెదడు, మెదడు నుంచి వెన్నుపూసలోని స్పైనల్ కార్డ్, ఆ స్పైనల్‌కార్డ్ లో ఉన్నటువంటి ఆ ఆరు చక్రాలు, దానినే మనము ప్లెక్సస్ అని పిలుస్తూ ఉంటాము. నాడీ ప్లెక్సస్ అని మోడ్రన్ ఎనాటమీ చెప్తోంది. ఆ నెర్వ్ ప్లెక్సస్‌లో ఎలక్ట్రికల్ ఇంపల్సెస్ రన్ అవుతూ ఉంటాయి. అంటే బ్లడ్ వెసల్స్‌లో నెత్తురు ప్రవహిస్తూ వుంటుంది. ఎక్కడనుంచి ప్రవహిస్తుంది? హృదయంనుంచి ప్రవహిస్తుంది. తమాషా ఏమిటంటే, మీకు ఆశ్చర్యము వేస్తుంది. హృదయము ఒకసారి కొట్టుకున్న ప్రతిసారి కూడా 60,000 మైళ్ళ రక్త నాళాల పొడుగువున్నటువంటి మన బ్లడ్ సర్క్యులేషన్ సిస్టమ్‌లో నెత్తురు ప్రవహిస్తుంది. అంటే నిముషానికి 72 సార్లు మీ హృదయములో ఉన్నటువంటి నెత్తురు, ఎన్ని వేల మైళ్ళు ప్రయాణము చేస్తుందో తెలుస్తోందా మీకు. 60,000×72 మైళ్ళు ప్రయాణం చేస్తుంది.

మిస్‌యూస్ చేయకుండా హృదయాన్ని ఎలా ఉపయోగించుకోవాలో చెప్పేది ఆదిత్య హృదయము. ఆదిత్య హృదమును కార్డియాలజిస్ట్ చేతులలో కనుక పెడితే ఎన్ని మ్యాజిక్‌లు చెయ్యగలరో. ఈ యాంగిల్‌లో చదివితే ముఖ్యంగా తెలుసుకోవలసింది గ్రీన్ కలర్ గురించి. హార్ట్‌కి గ్రీన్ కలర్‌కి చాలా దగ్గర సంబంధము ఉన్నది. రామాయణంలో ఇలాంటి చిత్ర విచిత్రాలు ఎన్నోవున్నాయి. అందుచేత రావణాసురుడు అనేటటువంటి టాక్సిన్ తీసెయ్యటానికి మనకు కావలసినది ఏమిటంటే ఆదిత్య హృదయం కావాలి. అథర్వణ వేదంలో హార్ట్ ప్రాబ్లమ్ ఉన్నవాళ్ళకి ఒక చిట్కా చెప్పబడి ఉన్నది. రామచిలుకకు హార్ట్‌పేషంట్ ప్రతిరోజు ఒక పచ్చి మిరపకాయ పెడితే మీకు హార్ట్ ట్రబుల్ క్యూర్ అవుతుందని. ఆదిత్యహృదయంలో రామాయణం యొక్క హార్ట్ ఉంది.

# సెషన్ - 2

ఈనాడు వైజ్ఞానికులందరు కూడా ఇక్కడున్నారు. సాలిడ్, లిక్విడ్, గాషియస్ ఈ తలంలో ఉంది, ఇప్పుడు ప్రస్తుతం మొత్తం మానవ జాతి యొక్క అవగాహన. ఆ అర్ధం చేసుకోండి ముందు మనం చదువుకోబోయేటువంటి విషయం ఎక్కడవుంది అంటే ఐన్‌స్టీన్ లాంటి జీనియస్‌లు కూడా ఇక్కడే ఉన్నారు. దిస్ ఈజ్ వేర్ దే ఆర్ ది ఎన్‌టైర్ ప్రకృతిలో ఉన్నటువంటి అతి గొప్ప మేధావి ఇన్ ఎనీ ఫీల్డ్ ఏ ఫీల్డ్‌లో ఉన్నటువంటి మేధావి అయినా ఈ మూడు తలాలలోనే ఉన్నాడు. ఇంకా ఎన్ని తలాలు ఉన్నాయి? ఈ మధ్యన ఇది ఉంది. ఈ బిట్ చూడకండి ఇది చూస్తున్నారు కదా ఈ బిట్, ఈ బిట్టే ప్రాణమయ కోశముగా చెప్పబడుతుంది. మన థియసాఫికల్ సొసైటీలో, బ్లావెట్స్‌కి ఇన్ యాస్ట్రల్ బాడీ లిమిట్స్ అని శరీరము గురించి చెప్పినా తరవాత క్లారిటీ వచ్చాకా ఈ బిట్‌ని మనము ప్రాణమయకోశము అంటాము. ఈ బిట్‌ని మనము స్థూలప్రాణ అంటాము. అందుచేత ఈ రెండు కలిపితే వచ్చేటటువంటిదాన్ని చాలామంది వేదాంతంలో అన్నమయ కోశము అని పిలుస్తున్నారు. కానీ యాక్చుయల్‌గా వేదాంత భాషలో కూడా అన్నమయ కోశము, ప్రాణమయ కోశానికే ప్రతీక. మనం చదువుకోబోయేటటువంటి ఈథరిక్ డబుల్ ఈ నాలుగు తలాలు. ఈ నాలుగు తలాల గురించి చదువుకునే ముందు ది కన్స్టిట్యూషన్ ఆఫ్ మేన్ (బొమ్మ 26)లో ఆది, అనుపాదక, ఆత్మ, బుద్ధి, మనస్సు, కామ, స్థూల. ఈ గడి మొత్తము కూడ కలుపుకుంటే ఏమొస్తుంది అంటే, కాస్మిక్. ఫిజికల్ ప్లేన్ అంటాం దాన్ని. కాస్మిక్ తలంలో కూడా ఆది ఫిజికల్ ప్లేన్. ఈ ఆది, అనే మనం గొప్పగా చెప్పుకునేటువంటి డివైన్ ప్లేన్ కూడా కాస్మిక్ ఫిజికల్ ప్లేన్ యొక్క మధ్యస్థ భాగము తరువాత కాస్మిక్ యాస్ట్రల్. ఇంక అలా మల్టిప్లై చేసుకోండి. కాస్మిక్ ఇమోషనల్ తరువాత కాస్మిక్ మెంటల్. దీని తరువాత కాస్మిక్ ఇన్‌ట్యూషనల్. దాని తరువాత కాస్మిక్ స్పిరిచ్యుయల్ దీని తరువాత కాస్మిక్ మొనాడిక్ అను అనుపాదక, లేకపోతే కాస్మిక్ ఆది. ఈ డెప్త్‌ని అర్థం చేసుకోండి అంచేత మనం ఎప్పుడైనా మెంటల్ ప్లేన్ అని చెప్తే కాస్మిక్ ఫిజికల్ ప్లేన్‌లోని మెంటల్ ప్లేన్ అని గుర్తుండాలి. అందుచేత ఈ కాస్మిక్ ఫిజికల్ ప్లేన్ అనే మాట మనం వాడం ఇంక. కానీ మనం ఎప్పుడు మాట్లాడినా కూడా కాస్మిక్ ఫిజికల్ ప్లేన్ గురించే మాట్లాడుకుందాం. ఈ కాస్మిక్ ఫిజికల్ ప్లేన్‌లో ఈ ఏడు తలాలున్నాయి.



డివైన్, ఇదేంటిది, మొనాడిక్, స్పిరిచ్యుయల్, ఇన్‌ట్యూషనల్, మెంటల్, ఇమోషనల్, ఫిజికల్. ఈ ప్రతీ తలానికీ కూడా మళ్ళా ఏడు, సబ్ డివిజన్స్ ఉంటాయి. అంటే ఆది తలంలో, డివైన్ తలంలో ఇక్కడ ఏడు సబ్ డివిజన్స్ ఉన్నాయి చూడండి. అలాగే మొనాడిక్‌లో ఏడు సబ్ డివిజన్స్ ఉన్నాయి, స్పిరిచ్యుయల్‌లో ఏడు సబ్ డివిజన్స్ ఉన్నాయి, ఇన్‌ట్యూషనల్‌లో ఏడు సబ్ డివిజన్స్ ఉన్నాయి, మెంటల్‌లో ఏడు సబ్ డివిజన్స్ ఉన్నాయి, ఇమోషనల్‌లో ఏడు సబ్ డివిజన్స్ ఉన్నాయి, ఫిజికల్‌లో ఏడు సబ్ డివిజన్స్ ఉన్నాయి. అంటే మొత్తం మీద ఏమౌతోందన్నమాట మనకి $7 \times 7 = 49$ సబ్ డివిజన్స్ ఉన్నాయి. ఇక్కడ ప్రతీ సబ్ డివిజన్‌లోనూ ఒక జీవనీ శక్తి ఉంటుంది. ప్రతీ సబ్ డివిజన్‌లోనూ అంటే ఎన్ని జీవనీ శక్తులుంటాయి? $7 \times 7$ అంటే 49 సబ్ డివిజన్స్ ఆఫ్ వైటాలిటీ ఉంటాయి. ఇంకా స్పెసిఫిక్‌గా మనం మాట్లాడదలచుకుంటే నలభై తొమ్మిది రకాల ప్రాణాలుంటాయి. దీన్నే మన పురాణాలలో, వేదాలలో మరుద్గణాలు అన్నారు. నలభై తొమ్మిది మరుద్గణాలు అన్నారు. ఈ నలభై తొమ్మిది మరుద్గణాలు.

మనం ఇవాళ కేవలం ఈ నాలుగింటి మీదే కాన్సెన్‌ట్రేట్ చేస్తాము. అందుచేత ఈ నాలుగింటి మీదే కాన్సెన్‌ట్రేట్ చేస్తే మనం కాన్సెన్‌ట్రేట్ చేయనివి ఎన్నున్నాయి పట్టించుకోనటువంటివి నలభై ఐదు కదా. నలభై తొమ్మిది ప్రాణాలున్నాయి, దాంట్లో నలభై తొమ్మిది మరుద్గణాలు. ఈ నలభై తొమ్మిది మరుద్గణాలని చెప్తున్నాం కానీ, అవన్నీ కూడా వైటలైజింగ్ ప్రిన్సిపల్స్. అంటే ఒక్కొక్క తలంలో ఒక్కొక్క వైటలైజింగ్ ప్రిన్సిపల్ ఉంది. ఈ వైటలైజింగ్ ప్రిన్సిపల్‌లో దేని గురించి మనం చదువుతున్నామో, దానినే ఎనర్జైజింగ్ ప్రాణ అంటాం. దేని గురించి మనం చదవటంలేదో, దాన్ని అన్‌కాన్‌షస్ ప్రాణ అంటాం. అన్‌కాన్‌షస్ ప్రాణ అని ఎందుకు అంటున్నామంటే వాటిని మనం అధ్యయనం చేయటంలేదు. అందుచేత ఇది స్టడీ చేస్తున్నాం అనుకోండి ఇన్హ్యూషన్‌లో, ఫస్ట్ అప్పుడు ఇది ఏమౌతుంది ఎనర్జైజింగ్ ప్రాణ అవుతుంది. మిగతావన్నీ అన్‌కాన్‌షస్ ప్రాణ అవుతాయి. భావం అర్థమౌతోంది కదా? ఈ విధంగా మాట్లడుతోన్నప్పుడు ఈ ఏడు తలాలకీ సంబంధించినటువంటి భౌతిక తలంలో ఉన్నటువంటి ఏడు ప్రాణాలు. ఇక్కడ ఏడు సబ్ డివిజన్స్ అని చెప్పుకున్నాం కదా! ప్రతి దానికీ ఏడు సబ్ డివిజన్స్ ఉన్నట్టే ఈ భౌతిక తలంలో కూడా ఏడు సబ్ డివిజన్స్ ఉన్నాయి. అందుచేత యాచ్యుయల్ దాన్ని మనం ఎలాగ అనుకోవచ్చు భౌతికములో ఆది ఇది. భౌతికములో ఇది అంటే అనుపాదక, భౌతికములో ఆత్మ, ఇది భౌతికములో బుద్ధి, ఇది భౌతికములో మనస్సు,

ఇది భౌతికములో కామ, ఇది భౌతికములో స్థూల. ఈ పర్మనెన్ట్ డివిజన్ ఎప్పుడు గుర్తుంచుకోండి. మన థియోసాఫికల్ లిటరేచర్‌లో కానీ ఈ మధ్య వస్తోన్నటువంటి మెటా ఫిలసాఫికల్ లిటరేచర్ చదువుకున్నప్పుడు ఇదే నామెన్‌క్లేచర్ వాడబడుతుంది. కొంచెం అటు ఇటుగా. అందుచేత ఇక్కడ ఏదైతే మనము ఆటామిక్ అన్నామో, ఇక్కడ ఏమంటున్నాం, ఫస్ట్ ఈథర్, సెకండ్ ఈథర్, థర్డ్ ఈథర్, ఫోర్త్ ఈథర్ ఇవే ఈ నాలుగు. నామన్‌క్లేచర్ మారింది అర్థమౌతోంది కదా? విషయం మారలేదు. ఏదైతే డివైన్ తలంలో ఆటమిక్ అన్నామో ఫిజికల్ తలంలో ఫస్ట్ ఈథర్ అన్నాము. కానీ ఫస్ట్ ఈథర్ అన్నా ఆటమిక్ అన్నా ఒకటే. ఆ భావం అర్థమౌతోందా? ఫిజికల్‌లో ఏదైతే ఫస్ట్, సెకన్డ్, థర్డ్, ఫోర్త్ ఈథరిక్ అని చెప్పుకుంటున్నామో, ఆది తలంలో, ఏమని చెప్పుకుంటామంటే థర్డ్ సబ్‌ప్లేన్, ఫోర్త్ సబ్ ప్లేన్ అని చెప్పుకుంటాము. కన్ఫ్యూజన్ లేదు కదా చెప్పిన దాంట్లో. ఇక్కడ చెప్పుకునేటటువంటి నాలుగింటినే ఇక్కడ ఈథరిక్ వన్, ఈథరిక్ టు, ఈథరిక్ త్రీ, ఈథరిక్ ఫోర్ అని చెప్పుకుంటున్నాం.

ఇక్కడ సైంటిస్టులు ప్రస్తుతం ఈథరిక్ ఫోర్‌ని అర్థం చేసుకున్నారు. ఈథరిక్ ఫోర్ అంటే ఎలక్ట్రిసిటీ ఎండ్ ఇట్స్ ఇంటర్‌చేంజబల్ ఎనర్జీస్; సౌండ్, లైట్, మ్యాగ్నెట్స్ అంటే ఆల్ టైప్స్ ఆఫ్ ఇంటర్‌కన్వర్ట్‌బుల్ ఎనర్జీస్ ఆర్ ఈథరిక్ ఫోర్. అందుచేత ఇప్పుడు, ఈ ఎలక్ట్రిసిటీ ఉంది ఇదేంటిది ఈథరిక్ ఫోర్. మన బ్రేయిన్‌లో న్యూట్రాన్స్ పని చేస్తూ ఉంటాయి. ఎలక్ట్రాన్స్‌ని అదేంటది ఈథరిక్ ఫోర్. అందుచేత ఎప్పుడో సైంటిస్టులు ఈ ఈథరిక్ ఫోర్‌కి వచ్చేసారు. కానీ అది ఈథరిక్ ఫోర్ అన్న మాట వాళ్ళు వాడటంలేదు, వాళ్ళు వాడేటటువంటి మాట ఏది అంటే ఎలక్ట్రిసిటీ అని. ఆ ఎలక్ట్రిసిటీలోనే ఇంకా మూడు లెవల్స్ సైంటిస్టులు కనిపెట్టవలసి ఉన్నది. థియోసాఫికల్ సొసైటీ సైంటిస్టులకి ఇచ్చేటటువంటి ఛాలెంజ్ ఏమిటంటే, మీరు ఒకరకమైన ఎలక్ట్రిసిటీని పట్టుకున్నారు. మూవ్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రాన్స్‌తో ఉండేటటువంటి ఎలక్ట్రిసిటీని పట్టుకున్నారు, కానీ ది ఫైనల్ యాస్పెక్ట్ ఆఫ్ ఎలక్ట్రిసిటీని ఇంకా మీరు తెలుసుకోలేదు.


బ్యావెట్స్కీ ఏం చెబుతున్నారంటే థియోసాఫికల్ సొసైటీ ఆఫ్ సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఎలక్ట్రిసిటీ ఈజ్ ఎన్ ఎన్‌టిటీ అని చెబుతుంది. ఎన్‌టిటీ అంటే మీకు తెలుసుకదా ప్రాణమున్నటువంటి ఒక వ్యక్తిత్వము. అది మీరు గమనించుకోండి అని చెబుతుంది. మనం ఎలక్ట్రిసిటీని ఒక ఎనర్జీగా చూస్తున్నాం. కానీ థియోసాఫికల్ సొసైటీ ఏం చెబుతుంది ఎలక్ట్రిసిటీ ఒక ఎనర్జీ మాత్రమే కాదు ఇట్ హేజ్ గాట్ ఇట్స్ ఓన్ ఇన్టెలిజెన్స్. ఆ ఇన్టెలిజెన్స్‌ని



పట్టుకుని దాని యొక్క మిగతా మూడు లెవెల్స్‌ని కనక మనం అవగాహన చేసుకోగలిగితే ప్రాణమయ కోశము అనేటటువంటి కాన్సెప్ట్‌ని మనం అర్థం చేసుకోగలుగుతాం. ఎందుకంటే ఈ లెవెల్స్ ఆఫ్ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ మ్యాన్‌లో ఈ పాయింట్ చూడండి జీవాత్మ అంటాము. ఈ జీవాత్మ ఎక్కడనుంచి వచ్చింది? పరమాత్మ నుంచి వచ్చింది. గ్రూప్ సోల్ నుంచి వచ్చింది.


ఈ జీవాత్మ, పరమాత్మ అనే దానికి ఒక చిన్న బ్యాక్‌గ్రౌండ్ గుర్తుంచుకొండి. ఏంటంటే ఈ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ మ్యాన్‌లోనే ఈ ఏడు ప్లేన్స్ ఉన్నాయి కదా, ఈ ఏడు తలాలు, ఇది ఆది కణములతో నిర్మించబడినటువంటి తలము. ఇది మొనాడిక్ కణములతో నిర్మించబడినటువంటి తలము. ఇక్కడ ఆత్మ కణాలు, ఇక్కడ బుద్ధి కణాలు, ఇక్కడ మానసిక కణాలు, ఇక్కడ కామ కణాలు, ఇక్కడ స్థూల కణాలు. చెప్పింది అర్థమైందా? అంటే ఈచ్ ప్లేన్ ఆ ప్లేన్ కి తగిన కణాలతో నిర్మించబడి ఉంటుంది. స్థూల జగత్ స్థూల కణాలతో. నిర్మించబడి ఉంటుంది. కామ జగత్ కామమయ కణాలతో నిర్మించబడి ఉంటుంది, మానసిక జగత్ మానసిక కణాలతో నిర్మించబడి ఉంటుంది, (ఇన్‌ట్యూషనల్) లేక బుద్ధిక్ తలము బుద్ధిక్ కణాలతో నిర్మించబడి ఉంటుంది. స్పిరిచ్యుయల్ తలము, స్పిరిచ్యుయల్ కణాలతో నిర్మించబడి ఉంటుంది. అలాగే మొనాడిక్ తలము అనుపాదక తలము, అనుపాదక కణాలతో నిర్మించబడి ఉంటుంది. ఆపైన ఆది తలము, ఆది తలము కణాలతో నిర్మించబడి ఉంటుంది. ఇది ఇన్నిసార్లు నేను రిపీట్ ఎందుకు చేస్తున్నాను అంటే, మీకు చాలా స్పష్టంగా ఒక అవగాహన ఉండాలి. స్థూల జగత్‌లో ఉన్నటువంటి కణాలు కామమయ కణాలతో సంబంధం లేదు. కామమయ కణాలు కామమయ కణాలే. స్థూల కణాలు, స్థూల కణాలే. నీళ్ళలో నూనె పోశాము మనం. నీళ్ళ కణాలు నీళ్ళ కణాలుగానే ఉంటాయి, నూనె కణాలు నూనె కణాలుగానే ఉంటాయి. రెండూ పక్కపక్కనే ఉన్నా. నూనె (ఆయిల్ డ్రాప్) ఆయిల్ లాగే బిహేవ్ చేస్తుంది. నీరు, నీరు లాగే బిహేవ్ చేస్తుంది. కానీ ప్రతి తలములో ఆ కణాలు మళ్ళీ ఏడు కణాలుగా ఉంటాయి. అందుచేత ఆది తలములో ఆది కణాలు ఏడు రకాలుగా ఉన్నాయి. ఈ ఏడు రకాల ఆది కణాలలోని వ్యత్యాసం ఏంటి? పై నుంచి కిందకి వస్తూ ఉంటే ఆ కణము డెన్స్ అవుతూ ఉంటుంది, స్థూల పడుతూ ఉంటుంది, గట్టిపడుతూ ఉంటుంది. ఇక్కడలాగే ఫస్ట్ ఈథర్ నుంచి స్థూల జగత్తుకి వచ్చేసరికి, ఈ ఫస్ట్ ఈథర్ స్థూలంగా గట్టిపడుతూ ఉంటుంది. కానీ గుర్తుంచుకోవలసింది మీరు ఏంటంటే, ప్రాణమయ కణాలు ఈ నాలుగు. ఈ నాలుగు ప్రాణమయ కణాలు, ఇవి స్థూల కణాలు.

స్థూల శరీరములో రెండు భాగాలున్నాయి. ఒకటి స్థూల శరీరము. రెండవది దీని యొక్క ఎగ్జాక్ట్‌గా రెప్లికా అయినటువంటి ప్రాణమయ కోశము. అది ప్రాణమయ కణాలతో నిర్మించబడి ఉంటుంది కనుక, స్థూల శరీరానికి ఎగ్జాక్ట్‌గా రెప్లికా అది కనుక అది డబుల్ అంటాము. ఈథరిక్ కణాలతో నిర్మించబడి ఉంది కనుక ఈథరిక్ డబుల్ అంటాము. అంటే యాక్చువల్‌గా ఈథరిక్ డబుల్ కూడా స్థూల శరీరమే. కానీ సూక్ష్మ కణాలతో నిర్మించబడినటువంటి కోశము. ఈ మిగతా కోశాలు (బొమ్మ 29) మీరు వేరు చేయవచ్చు. మీరు వేరుగా యాస్ట్రల్ ప్లేన్‌లో జీవించవచ్చు. మీరు వేరుగా మెంటల్ ప్లేన్‌లో జీవించవచ్చు. మీరు వేరుగా బుద్ధిక్ తలంలో జీవించవచ్చు. మీరు వేరుగా స్పిరిచ్యుయల్ తలంలో జీవించవచ్చు. దాని పైన ఉన్నటువంటి అనుపాదక, ఆది తలాలలో కూడా సెపరేట్‌గా జీవించవచ్చు. భావం అర్థమౌతోందా ఏం చెప్తున్నానో? మీరు ఈ స్థూల శరీరాన్ని ఇక్కడ వదిలేసి కామమయ శరీరములోకి వెళ్ళవచ్చు. స్థూల తలంలో ఇక్కడ ఎలా జీవిస్తున్నారో, కామమయ శరీరముతో అక్కడ అలా జీవించవచ్చు. కామమయ శరీరాన్ని వదిలేసి మనోమయ శరీరములోకి వెళ్ళిపోవచ్చు. మనోమయ శరీరములో ఈ రెండు శరీరాలను మీరు ఇంటి దగ్గర కోటు వదిలేసినట్టు వదిలేయవచ్చు. ఆ పైన కూడా మీరు ఏమేమి చేయవచ్చు. అయా కోశాలలోకి వెళుతూ ఉంటే కింది కోశాలను వదిలేయవచ్చు. భావం అర్థమైందా? ఇది ఉంది అంటే ఈ పైన ఆరు ఉన్నట్టే. ఇది ఉంది అంటే పైన ఐదు ఉన్నట్టే. ఈజ్ ఇట్ క్లియర్? భావం అర్థమౌతోందా? స్థూల శరీరము ఉంది అంటే ఖచ్చితంగా మీకు కామమయ శరీరము ఉంది; మనోమయ శరీరము ఉంది; ఇన్ట్యూషనల్ శరీరముంది; స్పిరిచ్యుయల్ శరీరముంది; మొనాడిక్ శరీరముంది; ఆది శరీరముంది. ఇదే ఒక డాగ్మ అని చెప్తుంది. డాగ్మ అంటే ఏంటో మీకు అర్థం కాకపోయినా మీకు మూఢవిశ్వాసం మాత్రం కాదు. దిస్ ఈజ్ ఎ డాగ్మ అని చెప్తున్నాం కదా. అంటే ఏంటి? ద లోయర్ ఆల్వేస్ కంటేన్స్ ఆల్ ద హయ్యర్. బట్ ద హయ్యర్ కెనాట్ డు. అంటే ఆత్మ తలంలో ఉందనుకో ఏదైనా దాని కింద శరీరాలుండవు. అనుపాదక తలంలో ఏదైనా, ఉంటే దానికి డివైన్ శరీరమైతే ఉంటుంది కానీ, కింద శరీరాలుండవు. భావం క్లియర్‌గా అర్థమైంది కదా! లోయర్ ఉంటే పైది ఖచ్చితంగా ఉన్నట్టే. ఈ మైక్ ఇక్కడుండి నేను మాట్లాడుతున్నాను అంటే, ఈ మైక్ యొక్క ప్రతి కణానికి కూడా యాస్ట్రల్ కౌంటర్‌పార్ట్ ఉంటుంది, మెంటల్ కౌంటర్‌పార్ట్ ఉంటుంది, ఇన్ట్యూషనల్ కౌంటర్‌పార్ట్ ఉంటుంది, స్పిరిచ్యుయల్ కౌంటర్‌పార్ట్ ఉంటుంది, మొనాడిక్ కౌంటర్‌పార్ట్ ఉంటుంది, లోగో కౌంటర్‌పార్ట్ ఉండి తీరుతుంది. ఇది ఒక యాక్సెప్టెన్స్ అన్నమాట.



(i) ఆరోగ్యవంతమైన శరీరం (ii) అనారోగ్య శరీరం

## బొమ్మ 25 : ఆరోగ్య వలయము




**బొమ్మ 26 : మానవుని నిర్మాణము**



ఎలక్ట్రిసిటీ ఫ్లో అవుతూ ఉంటే ఖచ్చితంగా దానికి 98 డిగ్రీస్‌లో మాగ్నెటిక్ ఫీల్డ్ ఉంటుంది. మాగ్నెటిక్ ఫీల్డ్ ఉంటే దానికి పెర్పెండిక్యులర్‌గా ఈథరిక్ ఫీల్డ్ ఉంటుంది, మనకి కనిపించినా కనిపించకపోయినా. ఇక్కడ ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చాను అంటే, ఇవన్నీ వేరు చేయచ్చు మీరు, కానీ దీన్ని వేరు చేయలేరు. ప్రాణమయ కోశాన్ని, స్థూల శరీరాన్ని మీరు వేరుచేయలేరు. మరి ఇది ఏం చేస్తుంది ఈ ప్రాణమయ కోశము? ఈ ఈథరిక్ బాడీ, ఏం చేస్తుంది అంటే మన ఫిజికల్ బ్రెయిన్, యాస్ట్రల్ కౌంటర్‌పార్ట్ నుంచి వచ్చేటటువంటి ఎక్స్పీరియన్సెస్‌ని ఫిజికల్ బ్రెయిన్ అంటే ఇక్కడ, మన బ్రెయిన్ ఈ మూడు పార్ట్స్‌తోను తయారయింది. ఫిజికల్ యాటమ్స్-బ్లడ్, లిక్విడ్ యాటమ్స్, ఎండ్ సమ్ వేపర్స్. పార్షియల్ ప్రెషర్ అదీ ఉంటుంది కదా బ్లడ్‌లో, అందుచేత, మన ఫిజికల్ బ్రెయిన్ ఈ మూడింటితో తయారైంది. దీనిపైన ఇది ఒక లేయర్ లాగా ఉంటుంది ఒక ట్యూబ్ లాగా ఉంటుంది. పైన ఒక కవరింగ్‌లాగా ఉంటుంది. ఈ కవరింగ్, ఇది ఎప్పుడు కలిసే ఉంటాయి. మీరు సెపరేట్ చేయలేరు దాన్ని, సెపరేట్ చేస్తే దీనికి ఎగ్జిస్టెన్స్ ఉండదు. అందువల్ల దీన్ని డబుల్ అంటాం. డబుల్ అంటే రెండూ ఎప్పుడూ కలిసే ఉంటాయి. ఫిజికల్ పోర్షన్‌తో ఈథరిక్ పోర్షన్ ఎప్పుడూ కలిసే ఉంటుంది.

ఫస్ట్ డయాగ్రామ్ (బొమ్మ 2). ఇక్కడ సైంటిస్టులు ముఖ్యంగా రాబోతున్నటువంటి సైంటిఫిక్ రీసర్చి వర్క్ అంతా కూడా మొత్తం సూర్యుడి మీద ఆధారపడి ఉంటుంది. అది ఎంత తొందరగా ఈ కాలం సైంటిస్టులు అర్థం చేసుకోగలిగితే, అంత తొందరగా మానవ జాతి పురోగాభివృద్ధి చెందుతుంది. ఏంటిక్కడ చెప్పేది మీకు, ఇక్కడ సూర్యుడినుంచి మూడు శక్తి ధారలు ప్రవహిస్తూ ఉంటాయి; ఫోహట్, ప్రాణా, కుండలినీ. ఇవి మూడూ సూర్యుడి నుంచి వచ్చేటటువంటి మూడు విశిష్టమైనటువంటి శక్తి ధారలు. (బొమ్మ 2) ఇందులో ఈ ఎలక్ట్రిసిటీ, కన్వర్టబిలిటీ హీట్, సౌండ్, లైట్, మోషన్ అందరికీ తెలుసుకదా ఎనర్జీ కెన్ నైదర్ బి క్రియేటెడ్ నార్ డెస్ట్రాయిడ్. దే కెన్ బీ ఇంటర్ కన్వర్టబుల్ అనేటటువంటిది, ఫోహట్ గురించి చెప్తున్నారు. మన వేదాంతిక భాషలో దీనిని మూల ప్రకృతి అని కూడా అంటారు. దీనిమీద సైంటిస్టులకి ఇప్పుడు పరిపూర్ణమైనటువంటి అవగాహన వచ్చేసింది. కానీ, మూల ప్రకృతి అనేటటువంటిది, ఈ ఎలక్ట్రికల్ వైబ్రేషన్స్ అనేటటువంటి దానినే బ్రహ్మ అంటాము. క్రియేషన్ అంటాం, క్రియేటివిటీ అంటాం. బ్రాహ్మీ శక్తి అన్నా, ఎలక్ట్రికల్ ఎనర్జీ అన్నా ఒకటే. అది కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

మనకి ఒకసారి ఆ ఎలక్ట్రికల్ ఇమ్‌పల్స్ మీద అవగాహన వచ్చినప్పుడు ముఖ్యంగా ఆటామిక్ స్ట్రక్చర్స్‌లో ఎప్పుడైతే సైంటిస్ట్‌లకి దాని ఎలక్ట్రికల్ కౌంటర్‌పార్ట్స్ అర్థమైయ్యాయో యాటమిక్ న్యూక్లియస్ ఉంటుంది, న్యూక్లియస్‌లో పాజిటివ్ ప్రోట్రాన్స్, న్యుట్రాన్స్ ఉంటాయి. చుట్టూరా ఎలక్ట్రాన్స్ ఉంటాయి. అంటే, యాటమ్స్ యొక్క ఏంటి అర్థమైంది, మీకు ఎలక్ట్రానిక్ స్ట్రక్చర్ అర్థమైంది. ఎప్పుడైతే యాటమ్స్ యొక్క ఎలక్ట్రానిక్ స్ట్రక్చర్ మీకు అర్థమైందో మీరు కావలసిన గిమ్మిక్స్ చేసుకోగలుగుతున్నారు. ఇప్పుడు జరిగేటటువంటి మ్యాజిక్ ఇన్క్లూడింగ్ ద కంప్యూటర్, ఎలక్ట్రానిక్ జిమ్మిక్స్‌గా. అంటే, మన థియసాఫికల్ లిటరేచర్ ప్రకారం దేని జిమ్మిక్స్? ఫోహట్. ఎప్పుడూ గుర్తుంచుకోండి. మనం చాలామంది ఫిలాసఫీలో, ఫోహట్ అంటే కన్‌ఫ్యూజ్ అవుతారు. ఫోహట్ ఈజ్ నథింగ్ బట్ ఎలక్ట్రిసిటీ. కానీ ఇక్కడ ఒక చిన్న కరెక్షన్. ఇక్కడ మీరు గుర్తుంచుకోవలసింది ఏంటంటే, ఇప్పుడు సైంటిస్టులు కనిపెట్టిన ఎలక్ట్రిసిటీ కంటే ఇంకా పైన మూడు ఈథరిక్ త్రీ, ఈథరిక్ టు, ఈథరిక్ వన్ అనే, ఇంకా మూడు ఎలక్ట్రిసిటీస్ ఉన్నాయి, అవి ఇంకా సైంటిస్టులు కనిపెట్టలేదు. వాటి ఉనికి మాత్రము క్వాన్‌టమ్ కెమిస్ట్రీలో కొంచెం కొంచెం అర్థమౌతోంది. ఇది ఎక్కడి నుంచి వస్తోంది? సూర్యుడి నుంచి వస్తోంది. ఇప్పుడు ఈ ఫోహట్ ఏం జరిగింది అంటే ఫస్ట్ లైఫ్ వేవ్ అని థియోసాఫికల్ సొసైటీలో చెప్తాం మనం. ఇందాకా నేను మీకు ఏడు తలాలు చూపించానే ఆది, అనుపాదక... స్థూల (బొమ్మ 27). ఈ ఏడు తలాల్లో ఉన్నటువంటి యాటమ్స్ క్రియేట్ అవటానికి కారణం ఈ ఫోహట్. భౌతిక జగత్‌లో ఉన్న ఎలక్ట్రిసిటీయే కాదు దాని ఈక్వలెంట్ ఇన్ హయ్యర్ ప్లేన్స్. ఆది తలము నుంచి స్థూల తలము వరకు వచ్చేటటువంటి ఈ నలభై తొమ్మిది రకాల పరమాణువులను తయారు చేసేటటువంటి శక్తి ఈ ఫోహట్. పరమాణువులను మాత్రమే. అందులో లైఫ్ లేదు. వైటాలిటీ లేదు. సూర్యుడి దగ్గరనుంచి వచ్చేటటువంటి ఈ ప్రాణా (బొమ్మ 2) ఈ నలభైతొమ్మిది రకాల యాటమ్స్‌కి వైటాలిటీ ఇస్తుంది. జీవనీశక్తి ఇస్తుంది. తేడా అర్థమైందా? ఇది ఫిజికల్ యాటమ్స్‌ని తయారుచేస్తోంది ఇన్ ఆల్ ప్లేన్స్. యాటమ్స్ అంటే భావం అర్థం చేసుకోండి. విథౌట్‌లైఫ్. కానీ, వెరైటీస్ ఆఫ్ యాటమ్స్. ఆది యాటమ్స్, అనుపాదక యాటమ్స్, ఈ ఏడు తలాలలో తయ్యారైయేటటువంటి ఫిజికల్ యాటమ్స్ అంటే డివైన్ ఫిజికల్ యాటమ్స్, అనుపాదక ఫిజికల్ యాటమ్స్, ఆత్మ ఫిజికల్ యాటమ్స్, మనోమయ ఫిజికల్ యాటమ్స్, కామమయ ఫిజికల్ యాటమ్స్, స్థూల ఫిజికల్ యాటమ్స్ అన్నీ కూడా బ్రాహ్మి శక్తితో తయారవుతాయి. ఇప్పుడు, ఈ పరమాణువులన్నిటినీ కలిపి ఒక విశిష్టమైనటువంటి ఆర్గన్‌గా తయారుచేసి ఒక ఆర్గానిజమ్



ఏర్పడాలి అంటే ప్రాణా కావాలి, వైటాలిటీ కావాలి. ప్రాణశక్తి అంటే అర్థమైంది కదా!

ఈ శరీరముంది, మనలోపల జీవనీశక్తి ఉంటే ఆ ప్రాణశక్తి ఉంటే వీ ఆర్ ఎలైవ్. ఎప్పుడైతే ఆ ప్రాణశక్తి లేదో ఏం జరుగుతుంది డిసింటిగ్రేట్ అవుతుంది. అంటే ఈ మొత్తం ఆర్గన్స్ కలిపి ఉన్నటువంటి ఆర్గానిజమ్‌ని పట్టి ఉంచినటువంటి శక్తి ఏమిటి అంటే, ప్రాణా. సో దట్ ద డెఫినిషన్ ఆఫ్ ప్రాణా అర్థమౌతోంది కదా! దట్ విచ్ యునైట్స్ ది ఫిజికల్ యాటమ్స్. ఎనీ కాంబినేషన్ పర్మిటేషన్‌లో ఎన్ని రకాల కణాలైనా ఒక్క ఆర్గన్‌గా ఏర్పడి, ఆ ఆర్గాన్ యొక్క వైటాలిటీని కలిగి ఉండటానికి కారణమేమిటి అంటే, ప్రాణా. ఈ ప్రాణా ఎందులోంచి ప్రవహిస్తుందో అది ఈథరిక్ పార్టికిల్స్. ఆ తేడా కొంచెం జాగ్రత్తగా అర్థమైతే బ్లడ్ వెస్సెల్స్, బ్లడ్ కన్‌ఫ్యూజన్ లేదు కదా! బ్లడ్ వెస్సెల్స్‌లోనుంచి నెత్తురు ప్రవహిస్తుంది. ఈథరిక్ వెస్సెల్స్‌లో నుంచి ప్రాణా ప్రవహిస్తుంది. భావం అర్థమౌతోంది కదా? ఏ విధంగా అయితే బ్లడ్‌వెస్సెల్స్ ఉన్నాయో అలాగే ఈథరిక్ వెస్సెల్స్ కూడా ఉంటాయి. ఖచ్చితంగా అవి మన కంటికి కనిపించవు. దానినే మన యోగులు నాడులు అన్నారు. డెబ్భైరెండువేల నాడులు ఉంటాయి. ఈ డెబ్భైరెండు వేల ఈథరిక్ పార్ట్స్ తో నిర్మించబడినటువంటి ట్యూబ్స్ అనుకోండి. అందుచేత, ఈ ఈథరిక్ పార్ట్స్ తో నిర్మించబడినటువంటి ట్యూబ్స్‌లో నుంచి ప్రాణా ప్రవహిస్తుంది.

ఇంకాస్త మీరు జాగ్రత్తగా కనుక అవగాహన చేసుకోగలిగితే, మదర్ లోపల తయారయ్యేటటువంటి బాడీకి మొట్టమొదట ఈ ఈథరిక్ డబుల్ ఫామ్ అవుతుంది. కంటికి కనిపించనటువంటి ఈథరిక్ డబుల్. కానీ, అందులో ఏమున్నాయి, ఈథరిక్ ట్యూబ్స్, వెస్సెల్స్ ఉన్నాయి. ఒకటి, రెండు కాదు, వేలాదివేల ఈథరిక్ ట్యూబ్స్ ఉన్నాయి. ఆ ఈథరిక్ ట్యూబ్స్‌లో ఏం ప్రవహిస్తుంది. ప్రాణా ప్రవహిస్తున్నది. ఈ ఈథరిక్ ట్యూబ్స్‌లో ప్రవహించేటటువంటి ప్రాణా, ఫిజికల్ బాడీలో నెర్వస్ సిస్టమ్‌గా మారుతుంది. అంటే ద నెర్వస్ సిస్టమ్ ఈజ్ ఎగ్జాక్ట్‌లీ ద కౌంటర్‌పార్ట్ ఆఫ్ ద ఈథరిక్ డబుల్. ఈథరిక్ డబుల్ ఎలా ఉన్నదో, ఈథరిక్ కాన్టూర్స్ ఎలా ఉన్నాయో మీ యొక్క ఫిజికల్ బాడీలో ఉండేటటువంటి ఆర్గన్ కూడా అలాగే ఉంటుంది. అంటే ఇప్పుడు నాచేతికి ఐదు వేళ్ళు ఉన్నాయంటే అక్కడ బ్లడ్ వెస్సెల్స్ ఉన్నాయి. బ్లడ్ వెస్సెల్స్‌తో పాటు అనాటమీ సెల్స్, ఆల్‌దిసెల్స్ ఎన్డ్ ఆల్మోస్ట్ పారలల్‌గా ఏమున్నాయంటే నెర్వ్స్ ఉంటాయి. ఈ నెర్వ్స్‌కి ఇంకా మనం సూక్ష్మీకరణ కనక మనం చేయగలిగితే, అవి ఈథరిక్ కణాలు అవుతాయి. ఆ ఈథరిక్ కణాల ఏర్పాటు ఎలా ఉంటుందో, ఆ ఈథరిక్ వెట్ ఎలా ఉంటుందో మీ

యొక్క నెర్వస్ సిస్టమ్ అలాగే ఉంటుంది. నెర్వస్ సిస్టమ్‌ను బట్టి బ్లడ్ వెస్సెల్స్ తయారౌతాయి. బ్లడ్ వెస్సెల్స్ బట్టి ఎముకలు తయారౌతాయి. దీన్ని బట్టి ఎంటైర్ బాడీ తయారౌతుంది అని మనకి స్పిరిచ్యుయల్ ఎనాటమీ చెప్తుంది. మీరు కనక ఒక బోన్‌ని కనుక చూస్తే అ లోపలున్నటువంటి నెర్వ్‌లోకి దానికి వెళ్ళటానికి చూస్తే బ్లడ్ సర్కులేషన్ అయ్యేటటువంటి హెూల్స్ ఉంటాయి. ఆ హెూల్స్‌లోంచి బ్లడ్‌వెస్సెల్ వెళుతూఉంటాయి.

మీకు రావలసినటువంటి క్వశ్చన్ ఏంటంటే మనస్సులో అంత ఎగ్జాక్ట్‌గా ఏ బ్లడ్‌వెస్సెల్ ఆ బోన్‌లోనుంచి చొచ్చుకుపోయి లోపల నెర్వ్‌లోకి వెళ్ళాలి? మళ్ళా అది ఎలా బయటికి రావాలి అనే డిసైడింగ్ మౌల్డ్ ఉందే, మూస, ఆ డిసైడింగ్ మౌల్డ్ ఈజ్ ది ఈథరిక్ ఇంప్రింట్. అది ఈథరిక్ వెబ్, ఈథరిక్ మెష్. ఇప్పుడు మీకు పాయింట్స్ అర్థమౌతున్నాయి కదా ఫిజికల్ బాడీ ఉంది, ఫిజికల్ బాడీలో ఎముకలున్నాయి, బ్లడ్ వెస్సెల్స్ ఉన్నాయి. నెర్వస్‌సిస్టమ్ ఉంది. నెర్వస్‌సిస్టమ్ ఈజ్ ద మోస్ట్ డెలికేట్. మోస్ట్ ఇంపార్టెంట్ ఎండ్ సైంటిస్ట్‌లకి అందరికి తెలుసు నెర్వస్‌సిస్టమ్ ఈజ్ కంట్రోల్డ్ బై ఎలక్ట్రికల్ ఇమ్‌పల్సెస్. ఈ ఎలక్ట్రికల్ ఇమ్‌పల్సెస్‌కి కారణమైనటువంటి ఈథరిక్ కణాలు మనకి కంటికి కనిపించవు. కానీ అవి ఉండటం వల్ల ఇది ఏర్పడుతోంది, అంటే ముందు మనకి కనిపించే బాడీ ఈథరిక్ డబుల్ అంటున్నాం. కానీ యాక్చుయల్‌గా ఏం చెప్పాలి అంటే ఈథరిక్ బాడీకి ఫిజికల్ డబుల్ అని చెప్పుకోవాలి. భావం అర్థమైందా? ఎందుకంటే ముందు ఈథరిక్ బాడీ ఫామ్ అయ్యి ఈ ఫిజికల్ బాడీ ఏర్పడుతుంది. కానీ మనం కిందనుంచి చూస్తున్నాం కనుక ఫిజికల్ బాడీకి అది ఈథరిక్ డబుల్ అంటున్నాం. కానీ మళ్ళీ ఇక్కడ మీరు చాలా స్పష్టంగా గుర్తుంచుకోవలసింది ఏంటంటే ఈవెన్ దిస్ ఈథరిక్ డబుల్ ఈజ్ ఎ స్థూల శరీర.

ప్రస్తుతం మన శరీరములో ఉన్నటువంటి గాసెస్ గురించి, లిక్విడ్ గురించి సాలిడ్ గురించి మనకి తెలుసు. మెడిసిన్‌లోనూ తెలుసు, మామూలుగానూ తెలుసు. కానీ ఇంక నెక్స్ట్ స్టెప్ ఆఫ్ మెడిసిన్ ఎక్కడికి వెళ్ళాలీ అంటే, ఈ ఈథరిక్ బాడీ గురించి కనుక వెళ్ళగలిగితే, లెడ్‌బీటర్ దగ్గర నుంచి, జాఫ్రీహడ్సన్ దగ్గరనుంచి కల్‌నల్ ఆల్‌కాట్ ఏం చెప్తారు అంటే ఈ ఈథరిక్ బాడీ గురించి తెలుసుకోవడానికి మీకు ఏ దివ్యదృష్టి అక్కరలేదు. ఇటీజ్ ఆల్‌రెడీ దేర్. గొడవేంటి అంటే మీరు దానిని గమనించలేదు. మీరు దానిని చూడటంలేదు. దాన్ని ఉపయోగించటంలేదు. అందుచేత, ఇవాల్టి క్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏంటి అంటే, అసలు ఈ ఈథరిక్ డబుల్ మన శరీరంలో ఎక్కడ ఉంటుంది!



ఎలా ఉంటుంది? దాన్ని ఎలా గమనించాలి! అని అవగాహన చేసుకోవడంలో ఫస్ట్ స్టెప్ మనం ఏం నేర్చుకుంటున్నాం అంటే సూర్యుడు నుంచి ఫోహట్ అనేటటువంటి ఒక ఎనర్జీ వస్తుంది. సూర్యుడు నుంచి ప్రాణా అనేటటువంటి ఒక ఎనర్జీ వస్తుంది. సూర్యుడు నుంచి కుండలినీ అనేటటువంటి ఒక ఎనర్జీ వస్తుంది. ఆల్ ద త్రీ అర్ త్రీ డిఫరెంట్ వెరైటీస్. ఒక్క ఎలక్ట్రిసిటీ గురించి మీకు తెలిస్తేనే ఈనాడు సొసైటీలో ఇంత రెవల్యూషనరీ చేంజెస్ వస్తున్నాయి. ఇప్పుడున్నటువంటి మ్యాజిక్ అంతా కూడా ఎలక్ట్రిసిటీ మ్యాజిక్కే. ఋషులు వాళ్ళు ఏం చెప్తున్నారంటే ఇఫ్ యు నో యబౌట్ ప్రాణా, ఎలక్ట్రిసిటీ చేసిన మ్యాజిక్‌లకంటే కూడా వెయ్యి రెట్లు ఎక్కువ మ్యాజిక్‌లు చేయగలరు మీరు, వితౌట్ యూజింగ్ ఎలక్ట్రిసిటీ ఎండ్ ఆల్ దీజ్ ఇన్‌స్ట్రుమెంట్స్. ఉదాహరణకి, మైక్రోస్కోప్. మైక్రోస్కోప్ ఏంచేస్తుంది? చిన్నదాన్ని పెద్దది చేసి చూపిస్తుంది. టెలిస్కోప్, దూరంగా ఉన్నదాన్ని దగ్గరగా తీసుకొస్తుంది. కానీ ఇది తయారుచేయటానికి మౌంట్‌విల్సన్ అక్కడ అక్కడ ఉన్నటువంటి పెద్దపెద్ద టెలిస్కోప్స్ తయారుచేయాలంటే మీరు కోట్లాది డబ్బులు రూపాయలు ఖర్చుపెట్టాలి. కానీ, ఈథరిక్ బాడీ యొక్క కాన్‌స్టిట్యూషన్‌ని కనుక మీరు తెలుసుకోగలిగితే ఏ యంత్రము అక్కరలేదు. ఈథరిక్ బాడీ విల్ సర్వ్ ద పర్పస్. చిన్నదాన్ని పెద్దగాను చూపించగలదది పెద్దదాన్ని చిన్నగాను చూపించగలదు. పెద్దదాన్ని చిన్నగా చూపించేదాన్ని లఘిమా అని, చిన్నదాన్ని పెద్దగా చూపించేదాన్ని గరిమ అని సిద్ధులు గురించి మాట్లాడదాం. అందుచేత, ఈథరిక్ బాడీ గురించి ఎప్పుడైతే మీకు అవగాహన పెరుగుతుందో, అష్టసిద్ధులు మీ చేతిలో ఉంటాయి అంటుంది బ్లావెట్స్కీ. లెడ్‌బీటర్ రాసినటువంటి అనేక పుస్తకాలలో అది ఫాక్టే అని ఆయన ప్రూవ్ చేస్తాడు. అంటే మనం చూసేటటువంటి ఈ సిద్ధులన్నీ కూడా ఏ తలానికి సంబంధించినవి? భౌతిక తలానికి సంబంధించినవి. ఎందుచేతనంటే ఈథరిక్ బాడీ ఏ తలానికి సంబంధించినది, భౌతిక తలానికి సంబంధించినది కనుక. ఋషులు వాళ్ళు ఏం చెప్తారంటే ఈ సిద్ధులకి విలువ లేదు. ఎందుచేతంటే నువ్వు ఎక్కడో ఆది తలంలోకి పోవాలి. ఏ ఆది తలంలోకి నాట్ కాస్మిక్ ఫిజికల్, కాస్మిక్ ఆదికి పోవాలి నువ్వు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్నది అంతా కూడా కాస్మిక్ ఫిజికల్‌లోని ప్లేన్స్.

ఇక్కడున్నటువంటి ఈ అష్టసిద్ధులనీ పట్టుకుని నువ్వు ఆశ్చర్యపోతే ఎట్లా నాయనా? నువ్వు అష్టసిద్ధుల్ని పక్కన పెట్టు అన్నాడు రామకృష్ణ పరమహంస. ఈథరిక్ డబుల్‌ని ఎలా ఉపయోగించుకోవాలో పూర్తిగా తన లైఫ్‌స్టైల్‌లో చెప్పినటువంటి వ్యక్తి రామకృష్ణ

పరమహంస. శ్రీ రామకృష్ణ పరమహంస యొక్క మొత్తం సాధనా విధానాన్ని మీరు గమనిస్తే ఈథరిక్ డబుల్‌ని బాగా కంట్రోల్ చేసుకున్నాడు. అది ఎలాగా అన్నది రేపు సాయంత్రం మనకి అర్థం అవుతుంది. ప్రాణా అంటే అర్థమైంది కదా! ప్రాణా ఈజ్ యుటిలైజ్‌డ్ బై ది ఈథరిక్ బాడీ. ఫోహట్ ఈజ్ యుటిలైజ్‌డ్ బై దిస్ బాడీ. అంటే ఫిజికల్ బ్రేయిన్‌లో ఫోహట్. ఈథరిక్ బ్రేయిన్‌లో ప్రాణా. భావం అర్థమైంది కదా. ఇది కాక, మన ఈ ఫిజికల్ బాడీ ఎండ్ ఈథరిక్ బాడీలోనే కుండలినీ అనేటటువంటి ఇంకొక విశేషమైనటువంటి శక్తి ఉన్నది. అది ఇంకా స్పష్టమైనటువంటి అవగాహన చాలామందికి లేదు. చాలామంది ప్రాణ జాగరణనే కుండలినీ జాగరణ అనుకుంటూ ఉంటారు.

ఈ మూడు శక్తులు రాబోయేటటువంటి రోజులలో ప్రపంచానికి అందుబాటులోకి రాబోతున్నాయి. ఖచ్చితంగా అందులో ఒక ప్రధాన పాత్ర ఫ్రీమాసన్రీ చేస్తుంది అని జ్వాలాకుల మహర్షి చెప్పాడు. మనవాళ్ళందరికీ కూడా నేను రిపీటెడ్‌గా హింట్స్ ఇచ్చేదెందుకంటే ఇప్పుడైనా మనం కరెక్ట్‌గా నిద్రలేవగలిగితే ఈ ప్రాణా ఎలా ఉపయోగించుకోవాలో అర్థమౌతుంది. అది యాజ్‌యూజ్యల్ ఇలాంటి క్లాసుల్లో చెప్పలేం. ఇలాంటి క్లాసుల్లో ఓన్లీ థియరీ చెప్పగలం. దాని లేబరేటరీ ప్రాక్టికల్ స్టేజెస్ కావాలంటే ఖచ్చితంగా మీకు ఫైవ్ ఇనీషియేషన్స్ అవ్వవలసిందే. ఫైవ్ ఇనీసియేషన్స్ అందరికీ తెలుసు. అది తెలీనీటువంటి భారతీయుడు లేడు. అసతోమా సద్గమయా, దటీజ్ ది ఫస్ట్ ఇనీషియేషన్, అంటే ఫస్ట్ ఇనీషియేషన్ అంటే ఏంటి? మీరు బి.ఎస్.సి పాస్ అవుతారు, డిగ్రీ వచ్చింది. ఆ డిగ్రీని ఇక్కడ ఇనీషియేషన్ అంటాం. అంటే, ఇనీషియేషన్ అంటే తీసుకునేది కాదు. ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకున్న తరువాత, యస్ హీ నోజ్ ఇట్ అని చెప్పేది ఇనీషియేషన్. భావం అర్థమౌతోందా? మాస్టర్ ఇనీషియేషన్ ఇచ్చినప్పుడు యస్ ఐ ఇనీషియేటివ్ అంటాడు. ఇనీషియేటివ్ అన్నప్పుడు అది నీకు ఇచ్చినప్పుడు యాక్చుయల్‌గా అది ఏంటి అంటే, ఇట్ ఈజ్ ఎ సెరిమోనీ, ఎండింగ్ సెరిమోనీ ఆఫ్ కోర్స్. సిలబస్ పూర్తైపోయిన తరువాత అంటే, పరీక్ష రాసేసిన తరువాత యస్, నీకు ఈ ఇనీషియేషన్ అయిపోయింది అని చెప్పేది. చాలా జాగ్రత్తగా అన్ని రకాలుగా ఒక్క ఫ్రీమాసన్రీలోనే కాదు, అన్ని రకాలుగా ఈ ఐదే ఉన్నాయి ప్రపంచంలో దీక్షలు. మొట్టమొదటిది ఏంటి అంటే అసతోమా సద్గమయా దటీజ్ ది ఫస్ట్ ఇనీషియేషన్ (బొమ్మ 28). రెండవ ఇనీషియేషన్ ఏంటి, తమసోమా జ్యోతిర్గమయా. మూడవ ఇనీషియేషన్ ఏంటి, మృత్యోర్మా అమృతంగమయా దానితరువాత ఇంకా రెండు ఉన్నాయి.



ఆ రెండు ఏంటి అంటే ఒకటి స్వార్థమ్మా పరమార్థంగమయ, ఐదవది అవ్యవస్థామ్మా సువ్యవస్థాంగమయ. ఇవి ఐదు ఇనీసియేషన్స్.

ఈ ఐదు ఇనీషియేషన్స్‌లో మొదటి ఇనీషియేషన్‌లో ఫోహట్ పనిచేస్తుంది. నేచర్‌లో మొదటి ఇనీషియేషన్ అయిపోయింది. మీరు చాలా జాగ్రత్తగా కనక గమనిస్తే మ్యాటర్ ఎండ్ ఎనర్జీ ఆర్ ఇంటర్ కన్వర్టబుల్ అనేటటువంటి దాన్ని సైంటిస్టులు ఒప్పేసుకున్నారు. భాష అర్థమైందా నేను చెప్పిందేంటో? శక్తియైనా, పదార్థమైనా రెండూ ఒకటే. పదార్థం నుంచి నువ్వు శక్తిని పొందవచ్చు. శక్తినుంచి నువ్వు పదార్థాన్ని పొందవచ్చు. పదార్థం నుంచి శక్తి పొందటం అనేది న్యూక్లియర్ బాంబ్‌లో తెలిసింది. శక్తి నుంచి పదార్థం ఎలా ఏర్పడుతుందో చెప్పేది సూర్యుడి నుంచి వచ్చేటటువంటి ప్రాణా. ఇక్కడ ఆ ప్రాణం పోశామని చెప్తామే, ప్రాణం పోస్తే ఏమౌతోంది? పదార్థానికి లైఫ్ వస్తోంది. అంటే, ఆ పదానికి అర్థం వస్తోంది. కుక్క ఒక పదం. మ్యాటర్‌తో నిర్మించబడినటువంటి ఒక కుక్క ఉంది. అందులో ఏముంది ప్రాణము ఉన్నది. అంటే కుక్క అనే పదానికి పదార్థం ఏమిటి, ప్రాణం ఉన్నటువంటి కుక్క. భావం అర్థమౌతోందా? పదార్థం అనేటటువంటి మాట అసలు మనము ఎప్పుడూ విశ్లేషించి చూసుకోము. విశ్లేషిస్తే మీకు అక్కడే అర్థమౌతుంది. అందులో ఏదో చమత్కారం ఉంది అని. పద దానియొక్క అర్థము పదార్థము. ఆవు. ఆవు అనేది ఒక లైఫ్‌లెస్ బాడి. పదము. కానీ అందులో ప్రాణా ఉందనుకోండి అప్పుడది ఏమైంది, ఆవు అనేటటువంటి ఒక జీవం అయ్యింది. పదార్థమైంది. తమాషా ఏంటి అంటే హైడ్రోజన్ ఆటం కూడా ఒక పదార్థమే ఆ విధంగా చూసుకుంటే. ఎందుచేత? హైడ్రోజన్ ఆటంలో కూడా లైఫ్ ఉంది. హేట్స్ అండ్ డిస్‌లైక్స్ ఉన్నాయి. హైడ్రోజన్ ఆటం కొన్నిటితో కలుస్తుంది కొన్నిటితో కలవదు. కెమిస్ట్రీలో చెప్పుకుంటూ ఉంటాం అది. కాంబినేషన్స్ అని. బ్యాలెన్స్‌డ్ బౌండ్ థియరీ అని రకరకాలుగా చెప్తూఉంటాం మనం. అంటే ఆటమ్స్‌కి కూడా కొన్ని కోరికలు ఉన్నాయి, కొన్నిటిని అది యాక్సెప్ట్ చేస్తుంది, కొన్నిటిని అది యాక్సెప్ట్ చేయదు. అంటే ఏముంది, హైడ్రోజన్ యాటం కూడా ఒక పద అర్థమే. పదార్థము అంటే అర్థం అవుతోంది కదా. అందుచేత, ఎప్పుడైతే ఎలక్ట్రిసిటీ ఉన్నటువంటి కణము పదార్థంగా మారుతోందో, అందులో ప్రాణా ఉందని అర్థం. ఈ ప్రాణా ఎలా పోయాలో ఇంకా సైంటిస్టులకి తెలియటంలేదు. కానీ చాలా దగ్గరకి వచ్చేసారు వాళ్ళు. మెడిసిన్ అనేది యాక్చుయల్‌గా ఈ ప్రాణ శక్తి యొక్క విశ్లేషణే పూర్వకాలంలో, ఏదైతే చాలా గుహ్యంగా ఉండేదో అది మెడికల్ నాలెడ్జ్‌తో చాలా చాలా బయటకి వచ్చేసింది.

ఇందాకా మనం అన్ని తలాలలోనూ, వేరు వేరు కణాలు ఉంటాయి అని చెప్పుకున్నాం. గుర్తుంది కదా? అంటే డివైన్ ప్లేన్‌లో డివైన్ కణాలు ఉంటాయి. అవి ఏడు రకాలుగా ఉంటాయి. అనుపాదక ప్లేన్‌లో అనుపాదకా కణాలుంటాయి, అవి ఏడు రకాలుగా ఉంటాయి. అలాగే స్థూల జగత్తులో కూడా స్థూల కణాలున్నాయి అవి ఏడు రకాలుగా ఉంటాయి. ఏమిటా ఏడురకాల కణాలు? స్థూల (ఫిజికల్), రెండవది లిక్విడ్, మూడవది గ్యాసియస్. ఆ తరువాత ఎలక్ట్రికల్ పార్టికల్. ఎలక్ట్రికల్ పార్టికల్ అంటే నా ఉద్దేశ్యం ఏంటి, ఎలక్ట్రాన్స్ వేరు, ప్రోటాన్స్ వేరు అని చెప్తున్నాం మనం. దాని తరువాత ఎలక్ట్రానిక్స్ యొక్క ఈ3, ఈ2, ఈ1 అనేటటువంటి కణాలతో ఈ ఫిజికల్ ప్లేన్‌లోని కణాలు తయారయ్యాయి. ఈ ఏడు రకాలైనటువంటి కణాలు చూడటానికి ఆల్‌మోస్ట్ ఇలాగే ఉంటాయి. అందుకే దీనికి వాళ్ళు పేరు పెట్టింది ఏంటంటే, ది అల్టిమేట్ ఫిజికల్ యాటం అన్నారు. ఈ అల్టిమేట్ ఫిజికల్ యాటం ఏర్పడటానికి కారణం ఏమిటీ అంటే వైష్ణవీ శక్తి, విష్ణు శక్తి. బ్రాహ్మీ శక్తి, కణాలను ఏర్పరుస్తుంది. వైష్ణవీ శక్తి ఏం చేస్తుంది, వాటికి ఒక ఆర్గన్ షేప్ ఇస్తుంది. వాటికొక ఖచ్చితమైనటువంటి రూపం ఇస్తుంది. అంటే హైడ్రోజన్ ఆటం, హైడ్రోజన్ ఆటంలాగే ఉండటానికి కారణం ఏంటి అంటే వైష్ణవీ శక్తి. యురేనియం ఆటం యురేనియంలాగే ఉండటానికి కారణం ఏంటి అంటే వైష్ణవీ శక్తి. యురేనియం ఆటం, హైడ్రోజన్ ఆటం మిగతా ఆటమ్స్‌లో ఉండేటటువంటి కణాలు ఏంటి అంటే బ్రాహ్మీ శక్తి. తేడా అర్థం అవుతోందా మీకు? బ్రాహ్మీ శక్తి కణాలను ఏర్పరుస్తుంది, వైష్ణవీ శక్తి, విష్ణు యొక్క శక్తి ఏం చేస్తుంది ఆ కణాలని ఒక విశిష్టమైనటువంటి లక్షణాలు కలిగినటువంటి కణాలుగా మారుస్తుంది. దీన్నే ఫస్ట్ లైఫ్ వేవ్, సెకండ్ లైఫ్ వేవ్ అంటాం మనం. అంటే, ఫస్ట్ లైఫ్‌వేవ్‌లో ఏం వచ్చింది? కణాలు ఏర్పడ్డాయి. సెకండ్ లైఫ్‌వేవ్‌లో ఏమయ్యాయి, కణాలు విశేషమైనటువంటి గుణాలు కలిగినటువంటి ఎగ్రిగేట్స్‌గా తయారయ్యాయి. ఎగ్రిగేట్స్‌గా తయారైపోయినటువంటి కణాలు, ఆ వైష్ణవీ శక్తితోనే ఖనిజ, వృక్ష జంతువులుగా ఏర్పడ్డాయి. ఈ ఏర్పడ్డం కూడా వైష్ణవీ శక్తే. ఈ వైష్ణవీ శక్తి అంటే ఏంటి కొహెసివ్ ఫోర్స్. కణాలలో ఉండేటటువంటి కణాల లక్షణాలు దేనివల్ల ఉన్నాయి అంటే, వైష్ణవీ శక్తి వల్ల. అంటే హైడ్రోజన్ యాటం బ్రాహ్మీ శక్తి వల్ల ఏర్పడింది, హైడ్రోజన్ యాటంలో ఉండే లక్షణాలు వైష్ణవీ శక్తి వల్ల వచ్చాయి. ఆ తేడా అర్థమౌతోందా? లైఫ్ వేవ్ గురించి మాట్లాడుకున్నాం. కానీ లైఫ్‌వేవ్ ఈ మూడూ కావు. ఫోహట్, ప్రాణా, కుండలిని లైఫ్‌వేవ్ కాదు. అదొక డోస్ ఇచ్చి



వదిలేసింది బ్రాహ్మీ శక్తి. దాని తరువాత డోస్ ఏమొచ్చింది? వైష్ణవీ డోస్ వచ్చింది, విష్ణు శక్తి. విష్ణు శక్తి మెల్లమెల్లగా డివైన్ ప్లేన్ నుంచి ముందుకి దిగుతూ అనుపాదకా తలానికి వచ్చి, అక్కడున్నటువంటి ఆటంస్‌ని అన్నిటినీ అగ్రిగేట్ చేసుకుంటూ, మళ్ళా అక్కడనుంచి, ఆత్మ తలానికి వచ్చి, మళ్ళా అక్కడనుంచి మనోమయ తలానికి వచ్చి, అక్కడనుంచి కామమయ తలానికి వచ్చి, అక్కడనుంచి ఈథరిక్ తలానికి వచ్చి, అక్కడ ఖనిజ పదార్థంగా మారుతుంది. ఈ ఖనిజ పదార్థము ఇన్ కోర్స్ అఫ్ లాంగ్ ఇవల్యూషన్ వృక్షముగా మారింది. ఈ ఖనిజము వృక్షముగా మారేటటువంటి జంక్షన్ పాయింట్ ఏంటి అంటే, రేడియో యాక్టివిటీ. కానీ 'రేడియో యాక్టివిటీ' అంటే ఏంటో అర్థమైతే ఖనిజ జగత్తు నుంచి వృక్షాలు ఎలా ఏర్పడ్డాయో తెలుస్తుంది. వృక్షాలనుంచి జంతువులు ఏర్పడాలి. ఇక్కడ కూడా ఒక విశేషమైనటువంటి రేడియో యాక్టివిటి ఉంది. దాన్ని ఆ వృక్షాల యొక్క గంధము అంటాము మనము. ఏ విధంగా అయితే రేడియో యాక్టివిటీ కంటిన్యుయస్‌గా అలా వస్తూ ఉంటుందో, ఫ్లవర్స్ నుంచి కూడా స్మెల్ ఆల్‌మోస్ట్ లైక్ రేడియో యాక్టివిటీ ఎమినేట్ అవుతూ ఉంటుంది. దే ఆర్ ఐడెంటికల్ బట్ నాట్ సిమిలర్. అందుచేత వృక్షాలలో పుష్పాలు ఎప్పుడైతే వస్తాయో, ఆ పుష్పాలు జంతువులుగా మారటానికి స్కోప్ ఉంటుంది. ఇది, ఈ మూడు పాయింట్స్ అర్థం చేసుకోండి. ఖనిజాలు రేడియో యాక్టివ్ అయితే, వృక్షాలుగా మారతాయి. వృక్షాల యొక్క సెంట్ వల్ల జంతువులుగా మారతాయి. వృక్షాలు కాదు వృక్షాల యొక్క స్మెల్, వాసనలు జంతువులుగా మారతాయి.

'సామూహిక ఆత్మ' మనం వాడుకోవలసివస్తుంది. ఏమౌతుంది, స్పీసీస్ అంటాం కదా, వృక్షాలలో స్పీసీస్ అంటాం. అంటే రకరకాల, ఒకేరకం, అనేక రకాలైనటువంటి చెట్లు ఒకే స్పీసీస్‌కి చెందుతాయి. ఒకే రకమైనటువంటి ఆకులు, అవి కూడా ఒకే రకమైనటువంటి స్పీసీస్‌కి చెందినవి. అలాగే యానిమల్స్‌లో పిల్లి, సింహము ఇవన్నీ కూడా ఒకే స్పీసీస్. కుక్క, నక్క, తోడేలు ఇవన్నీ కూడా ఒకే రకమైన స్పీసీస్. ఒకే రకమైనటువంటి అంగ వైశిష్ట్యాలు కలిగినటువంటి సమూహము. అందుచేత గుళ్ళాలన్నీ కూడా ఒకే చేతనత్వమును కలిగి ఉంటాయి. అంటే ఏంటక్కడ అర్థం. గుళ్ళము, గుళ్ళముగా ఏర్పడటానికి కారణం ఏంటి? వైష్ణవీ శక్తి. ఇందులో డౌట్ లేదు కదా! ఈ వైష్ణవీ శక్తి ఎక్కడ నుంచి వచ్చింది? ఫస్ట్ డౌన్ పోరింగ్. బ్రాహ్మీ డౌన్ ఫ్లోరింగ్ అయిపోయిన తరువాత, ఈ రెండవది స్టార్ట్ అయ్యింది, ఎప్పుడో. కొన్ని కోట్ల సంవత్సరాల కిందట, మన ఇటలీలో అది స్టిల్ బీయింగ్ కంటిన్యూడ్. ఆ డౌన్ పోరింగ్ యొక్క జర్క్, ఫోర్స్

ఇంకా కంటిన్యూ అవుతుంది. ఇంకా కొన్ని కోట్ల సంవత్సరాల వరకు కంటిన్యూ అవుతుంది. ఇది ఎక్కడ నుంచి స్టార్ట్ అవుతోంది మనకి. డివైన్ తలం నుంచి స్టార్ట్ అవుతోంది. మనకి కింద నుంచి చూడటం అలవాటు కాని ఇవన్నీ కూడా పై నుంచి కిందకు వస్తున్నాయి. అందుచేత ఈ వైష్ణవీ శక్తి ఏం చేస్తుంది, ఒకే రకమైనటువంటి లక్షణాలు కలిగినటువంటి కణాలన్నిటినీ ఒక చోట చేర్చుకుంటోంది అని అర్థమైంది కదా. అందుచేత గుఝ్జము అనేటటువంటి స్పీసిస్ యొక్క కణాలను కూడా అది ఏం చేసుకుంటుంది? ఒక చోట చేర్చుకుంటుంది, డివైన్ ప్లేన్‌లో. చేర్చుకుని, కిందకి వచ్చి ఈ భౌతిక తలంలోకి వచ్చేసరికల్లా అన్ని గుఝ్జాలు కూడా ఒకే రకమైనటువంటి సామూహికమైనటువంటి వైబ్రేషన్స్ యొక్క పాండ్ లోంచి బయటికి వచ్చేసినట్టుగా కనిపిస్తుంది. అంటే ఈ గుఝ్జాలన్నీ ఎక్కడ నుండి వచ్చినట్టు కనిపిస్తుంది, మనకి ఇదంతా కనిపించదు. డివైన్ ప్లేన్ నుంచి ఈ ఈథరిక్ లెవెల్ వరకు వచ్చినది మనకి కనిపించదు. ఇంక ఎక్కడ కనిపిస్తోంది మనకి, ఈ గుఝ్జాలన్నీ కూడా ఒక పెద్ద విశాలమైనటువంటి ఒక తటాకం ఉంది, ఒక గ్రూప్ సోల్ ఉంది, ఆ గ్రూప్ సోల్ నుంచి బయటకు వస్తున్నాయి. ఒక్కొక్క గుఝ్జం బయటకు వస్తుంది, కాల క్రమేణా ఆ గుఝ్జం చనిపోయింది. చనిపోయిన గుఝ్జం ఏమౌతుంది? గుఝ్జం లోని వైష్ణవీ శక్తి మళ్ళా ఎక్కడికి వెళుతుంది? ఆ పాండ్‌లోకే వెళుతుంది. అంటే ఒక పెద్ద టబ్బులో 12 గ్లాసులు మనం పెట్టాం అనుకోండి, ఒక గ్లాస్ తీసాం, ఇక్కడ పెట్టాం. రెండో గ్లాస్ తీసాం, ఇక్కడ పెట్టాం. మూడో గ్లాస్ తీసాం, ఇక్కడ పెట్టాం. కానీ, ఈ మూడు గ్లాసులలో ఉన్నటువంటి నీరంతా ఎక్కడిది? ఆ టబ్బులోదే. ఒక దాంట్లో నీలం రంగు వేసాం, ఒక దాంట్లో ఎరుపు రంగు వేసాం, ఒక దాంట్లో పసుపు రంగు వేసాం, మళ్ళీ ఇది ఆ టబ్బులో పోసాం. టబ్బులో పోసేస్తే ఏం జరిగింది? ఈ ఇన్‌డివిద్యుయల్ గ్లాసస్‌లో ఉన్నటువంటి రంగు మొత్తం టబ్బుకి వెళ్ళిపోయింది. గ్రూప్ సోల్‌కి వెళ్ళిపోయింది. అందుకే యానిమల్స్ అన్నింటికి కూడా ఇన్‌స్టింక్ట్స్ ఉంటాయని చెప్తారు.

ఇన్‌స్టింక్ట్ అనేది ఎందుకంటే, ఒకదానికొచ్చేటటువంటి ఎక్స్పీరియన్స్ అన్నిటికీ వెళ్ళిపోతుంది. దీనికి రష్యాలో ఓ విచిత్రమైనటువంటి ఎక్స్‌పరిమెంట్ చేసారు. దాన్ని 'హన్డ్రెడ్ అండ్ వన్ మంకీ ఎక్స్‌పరిమెంట్" అంటాం మనం. వాళ్ళు ఏం చేసారంటే ఓ వంద కోతుల్ని ఒక చోట చేర్చారు. అతి క్లిష్టమైనటువంటి ఎక్సర్‌సైజెస్ వాటికి నేర్పించారు. ఒక సర్కస్‌లో ఉండేటటువంటి సమ్ వెరీ టఫ్ ఎక్సర్‌సైజెస్, వంద కోతులకి. ఆ




ఎక్సర్‌సెజెస్ ఆ వంద కోతులకీ నేర్పడానికి వాళ్ళకి మూడు నెలలు పట్టింది. సో దట్ ఆ వంద కోతులకి ఈ జిమ్నాస్టిక్స్ వచ్చాయి. ఇప్పుడేం చేసారు వాళ్ళు? ఆఫ్రికా నుంచి ఒక కోతిని, జపాన్ నుంచి ఒక కోతిని తీసుకువచ్చారు. రాండమ్‌గా తీసుకొచ్చి, వాటికి అవి నేర్పడానికి ట్రై చేస్తే, అవి మూడు గంటలలో నేర్చుకున్నాయి. భావం అర్థమైందా ఏం జరిగుంటుందో? లాజిక్ అర్థమైందా ఎక్స్‌పరిమెంట్ యొక్క రిజల్ట్? అంటే ఏంటి? కోతులన్నింటికి ఒక గ్రూప్‌సోల్ ఉంది. అంటే ఈ కోతులన్నింటికి నేర్పినది ఆ గ్రూప్‌సోల్‌కి వెళ్ళిపోయింది.


డేవిడ్ గూం అనేటటువంటి కెమిస్ట్ ఇంకొక ఎక్స్‌పరిమెంట్ చేసాడు, ఖనిజ జగత్తులో. జింక్ సల్ఫేట్ అని ఒక క్రిష్టల్, ఫామ్ చేయడానికి త్రీ వీక్స్ పడుతుంది. మామూలుగా. ఈయన ఎక్స్‌పరిమెంట్ చేసిన తరువాత ఆ క్రిష్టల్ తయారు చేయడానికి టు ఎండ్ ఎ హాఫ్ హావర్స్ పట్టింది. భావం అర్థమౌతోందా ఏం చెప్తున్నానో నేను. ఈ వైష్ణవీ శక్తి ఒక స్పీసీస్‌ని ఎంబరేస్ చేసుకుని ఉంటుంది. గుఝ్జాలకి ఒక సామూహిక చేతనత్వం ఉంటుంది, గొర్రెలకి ఒక సామూహిక చేతనత్వం ఉంటుంది. ఈ గొర్రెలలో ఈ సామూహికత చాలా బాగా కనిపిస్తుంటుంది. మొదటి గొర్రె అలా ముందుకి వెళ్ళిపోయిందనుకోండి, మిగతా గొర్రెలుకూడా దే ఫాలో సూట్. ఈ సామూహికత కలిగినటువంటి ఈ గ్రూప్ సోల్ కూడా వైష్ణవీ శక్తితోనే బయటకి వస్తుంది. అందుచేత సామాన్యంగా బ్రాహ్మీ శక్తి ఇలా కిందకి దిగుతుంది. ఇలా కిందకి దిగుతుంది అంటే ఏంటో అర్థమైందా? డివైన్ ప్లేన్, అనుపాదక ప్లేన్, అలాగ స్థూల ప్లేన్‌కి వచ్చింది. వచ్చేస్తూ ఏం చేసింది, ఆ ఆ ప్లేన్స్‌లో ఉండేటటువంటి ఏడు ఏడురకాల యాటమ్స్‌ని తయారు చేసింది. దీని తరువాత సెకండ్ లైఫ్‌వేవ్ ఇలా స్టార్ట్ అయ్యి డివైన్ ప్లేన్, అనుపాదక ప్లేన్, ఆత్మ ప్లేన్, మెంటల్ ప్లేన్, కామమయ ప్లేన్ స్థూల జగత్తులోకి వచ్చి, ఖనిజంగా ఏర్పడి, ఖనిజ నుంచి వృక్ష, వృక్ష నుంచి జంతువుగా ఏర్పడుతుంది. ఈ ఏర్పాటులో, ఈ సర్కిల్‌లో మనం చూపిస్తోంది ఏంటి అంటే భావం, ఒక విశేషమైనటువంటి కణాలన్ని ఒక గ్రూప్‌గా వస్తున్నాయి అని చూపించటానికి ఈ సర్కులర్ ఫామ్‌నిచ్చాం. గ్రూప్‌సోల్ యొక్క సింబల్. ఇదేమో డెవలప్‌మెంట్ ఆఫ్ ఇన్డివిద్యుయల్ యాటమ్స్. ఇది కాంగ్రిగేషన్ ఆఫ్ ఇన్డివిద్యుయల్ యాటమ్స్. చివరికి అది ఎక్కడికి వెళ్తోంది? ఖనిజ జగత్తుకి వెళ్ళింది, ఖనిజ జగత్తు కాంగ్రిగేషన్ నుంచి వృక్ష జగత్తుకెళ్ళింది. వృక్ష జగత్తు నుంచి జంతు జగత్తు ఏర్పడింది. ఇప్పుడిక్కడ ఏం జరుగుతుంది అంటే, ఈ జంతు

జగత్తు ఏర్పడినప్పుడు సుమారు లక్షా యనభై ఆరు వేల సం॥ల కిందట పృధ్వీ గ్రహం మీద ఒక విచిత్రమైనటువంటి సంఘటన జరిగింది. పరిణామక్రమం అలాగే జరుగుతూ ఉంటే ఏమయ్యేదో మనకు తెలియదు కానీ, వీనస్ నుంచి కొంత మంది విశేషమైనటువంటి సిద్ధ పురుషులు కిందకు వచ్చారు. పృధ్వీ గ్రహం మీదకి. ఈ యానిమల్ నేచర్‌ని గమనించి ఈ యానిమల్‌కి గ్రూప్ సోల్స్ ఉన్నాయని తెలిసి, ఈ యానిమల్స్ అన్నీ కూడా తిరిగి తిరిగి మళ్ళీ అదే గ్రూప్ సోల్‌కి వెళ్ళి అవి పొందిన అనుభూతులను మొత్తం గ్రూప్‌కి అందిస్తుంది. గ్రూప్ అంటే అర్థమైందా ఇక్కడి భాష ఏంటో? స్పీసీస్‌కి, గుఱ్ఱాలన్నీ గుఱ్ఱాల గ్రూప్‌సోల్‌కి క్వాలిటీనిస్తున్నాయి. కుక్కలన్నీ కుక్కల గ్రూప్‌సోల్‌కి క్వాలిటీనిస్తున్నాయి.

ప్రకృతిలో ఎప్పుడైతే ఈ విధంగా చేతనత్వము భౌతిక జగత్తులోంచి అనుభూతుల్ని పంచుకుని తనలో తాను నిబిడీకృతము చేసుకోగలిగిందో, వీనస్ నుంచి వచ్చినటువంటి ఆ ఎక్స్‌పర్ట్స్ మనకంటే చాలా చాలా ఎడ్వాన్స్‌లో ఉన్నటువంటి ఆ ఎక్స్‌పర్ట్స్ ఈ యానిమల్ మెన్‌ని పట్టుకుని వాళ్ళలో ఇన్డివిడ్యుయల్ సోల్‌ని ఇన్జెక్ట్ చేసారు. అంటే అర్థమేంటి, గ్రూప్ సోల్స్ అంటే అర్థమైంది కదా. గ్రూప్‌సోల్స్ ఆ బాడీ వెళ్ళిపోగానే ఎక్కడికి వెళ్తాయి, ఒకే గ్రూప్‌కి వెళ్తాయి. ఇప్పుడు బాడీ వదిలేస్తే ఒకే గ్రూప్‌కి వెళ్ళవు ఆ బాడీలోకే వెళ్తాయి. అంటే ఒక బీకర్‌తో వేరు చేసుకున్నాం అని చెప్పాను కదా ఇందాకా. ఈ ద్రవాలన్నీ కూడా ఎక్కడికి వెళ్తున్నాయి సమూహంలోకి వెళ్తున్నాయి. ఇప్పుడేమౌతుంది, ఈ బీకర్‌లో ఈ ద్రవంలో ఉండేటటువంటి లక్షణాలు ఆ బీకర్‌లోకే వెళ్తాయి. దాన్ని 'ఈగో' అంటాం. జీవాత్మ అంటాం. ఈ 'ఈగో' అనేటటువంటి న్యూక్లియస్ బయటనుంచి వచ్చింది మనకి. దాన్ని ఇలా చూపిస్తాం యారోతో. అంటే ఫస్ట్ లైఫ్‌వేవ్, సెకండ్ లైఫ్ వేవ్. ఫస్ట్ లైఫ్‌వేవ్ స్థూల జగత్తునుండి వచ్చేది. అందుచేత ఏమైంది ఫస్ట్ యాక్చుయల్‌గా, థర్డ్ నిన్న ఆయన చాలా స్పష్టంగా చెప్పారు, నేను మిమ్మల్ని కన్‌ఫ్యూజ్ చేసాను. ఫస్ట్ ఈజ్ శివ, సెకండ్ ఈజ్ విష్ణు, థర్డ్ ఈజ్ బ్రహ్మ అని గుర్తుంచుకుంటే చాలు మీరు.

మొదట ఇలా కిందకి దిగింది మొదటిది అయినా ఎక్కడనుంచి వచ్చిందది థర్డ్ నుంచి వచ్చిందది, థర్డ్ యాస్పెక్ట్ ఆఫ్ ది లోగోస్, ఇక్కడ నుంచి వచ్చింది సెకండ్ యాస్పెక్ట్ ఆఫ్ ది లోగోస్, ఇక్కడ నుంచి ఇలాగ ఇన్‌డివిడ్యుయల్ అయిన సోల్‌కి లైఫ్ ఎక్కడనుంచి వచ్చింది శివ ప్రిన్‌సిపల్ నుంచి వచ్చింది. ఈగో ఏర్పడింది అర్థమైందా. అంటే ఏంటి? జంతువు సామూహిక చేతనత్వము వదిలి ఇన్డివిడ్యులైజ్ అయ్యింది. అంటే నువ్వు నువ్వే, ఎన్ని జన్మలెత్తినా నువ్వు యానిమల్స్‌లో లాగా నువ్వు పొందినటువంటి





బొమ్మ 28 : వివిధ జీవ జగత్తులు



ఉపలబ్ది అందరికి పంచలేవు. యూ కాన్ట్ షేర్ యువర్ ఎక్స్‌పీరియన్స్ విత్ అదర్స్. అది ఒక లక్ష యనభైఅయిదు వేల సంవత్సరాల కిందట జరిగింది. జరిగిన తరువాత ఏమైందో అన్నది ఇది చూపుతోంది. ఏడు తలాలున్నాయని చెప్పుకున్నాం కదా ఈ ఏడు తలాలలో ఏడు ఏళ్ళ నలభైతొమ్మిది రకాల కణాలున్నాయని చెప్పుకున్నాం కదా. మన భౌతిక తలంలో అల్టిమేట్‌గా ఉన్నటువంటి ఫిజికల్ కణం ఇలా ఉంటుంది. ఇది దేని వల్ల ఏర్పడింది, థర్డ్ ఔట్ పోరింగ్, సెకండ్ ఔట్ పోరింగ్ వల్ల ఏర్పడింది. అంటే బ్రాహ్మీ శక్తి, వైష్ణవీ శక్తి రెండూ కలిసి ఉన్నటువంటి శక్తి ఇది. ఇందులోకి ఇంకా ఈ యొక్క శివ ప్రిన్స్పిల్ రాలేదు. ఫస్ట్ యాస్పెక్ట్ రాలేదు, జీవాత్మ యాస్పెక్ట్ రాలేదు. ఈ ఫిజికల్ యాటం, ఈ ఫిజికల్ యాటం ఎక్కడుందో కాస్త మీరు మనస్సుని ఏకాగ్రత చేసి కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ మాన్ (బొమ్మ 26) లో చూడండి. నాలుగు ఈథరక్ ప్లేన్స్ ఉన్నాయి. మూడు ఫిజికల్ ప్లేన్స్ ఉన్నాయి. ఈ నాలుగు ప్లస్ మూడు మూడు ఏడు రకాల కణాలు. ఈ అల్టిమేట్ ఫిజికల్ యాటమ్స్ యొక్క ప్రాడక్ట్స్, ఏ విధంగా అంటే యాటమ్స్ అన్ని కూడా ఎలక్ట్రాన్స్, ప్రొటాన్స్ వల్ల ఏర్పడతాయో, అలాగే స్థూల జగత్తులో నాలుగు ఈథర్స్, ఈ1, ఈ2, ఈ3,ఈ4, గాసియస్, లిక్విడ్, సాలిడ్. ఈ ఏడు కణాలు ఏర్పడటానికి ఆధారం ఈ అల్టిమేట్ కణం. ఇటీజ్ ద బేసిక్ ఫర్ ఆల్ ద కణాలు.

స్థూల నుంచి వచ్చేటటువంటి శక్తి ధార, డివైన్ ప్లేన్, అనుపాదక ప్లేన్, ఆత్మ ప్లేన్, బుద్ధి ప్లేన్, మెంటల్ ప్లేన్ దాటి కామమయ తలంలోంచి ఈ ఫిజికల్ యాటంలోకి, ఆ శక్తి లోపలకి దూరింది. ఈ యాటం ఎక్కడుంది, ఫిజికల్ ప్లేన్‌లో ఉంది. ఈ శక్తి ఎక్కడనుంచి వస్తోంది? యాస్ట్రల్ ప్లేన్‌లోంచి వస్తోంది. యాస్ట్రల్ అంటే ఏంటి? కామమయ కదా. ఆ కామమయ ఏం చేస్తోంది? దీనికి ఈ రూపం ఇచ్చి ఉంటుంది. ఇంక మెల్లిమెల్లిగా ఏమౌతోంది, ఈ గ్రూప్‌సోల్ ఆఫ్ ది లోగోస్ అన్నా, జీవాత్మను తయారుచేసేటటువంటి ఇందాకా నేను చెప్పానే, సామూహిక ఆత్మను జీవాత్మగా మారేటటువంటి విల్‌పవర్స్ ఆఫ్ ది లోగోస్, సూర్యుడి నుంచి ఏం వస్తోంది? వైటల్ ఫోర్స్, ప్రాణశక్తి వస్తోంది. ఈ ప్రాణ శక్తి ఏం చేస్తోంది? మెల్లమెల్లగా బయటకి పెల్లుబుకుతోంది లోపలనుంచి. అందుచేత, కొన్ని సంకేతాలు ఉంటాయి తమాషాగా. ఆ సంకేతాలు ఈ విన్నింగ్ అప్ ఆఫ్ ద ఫోర్స్‌కి సంకేతాలు. అ సంకేతము సంకేతాత్మకమైన విధానం తెలిసినవాళ్లకి అర్థమౌతుందది. కాని సంకేతం సంకేతమే, లోపలినుంచి బయటకు వస్తుంది. ఆ లోపలినుంచి బయటకు వచ్చేటటువంటిది ఫ్రం ఎనదర్ డైమన్షన్, ఫోర్త్ డైమన్షన్ నుంచి వస్తుంది. అల్టిమేట్

ఫిజికల్ యాటం ఉంది. సంకల్ప శక్తి ఏమో ఆ డౌన్ పోరింగ్ నుంచి వచ్చింది. ప్రాణ శక్తి ఏమో సూర్యుడి దగ్గర నుంచి వచ్చింది. ఇది ఎప్పుడైతే వస్తుంది ఆరు దిశల నుంచి దీని దగ్గరకి మిగతా అల్టిమేట్ ఫిజికల్ యాటమ్స్ వస్తాయి. తేడా అర్థం చేసుకోండి, ఇదేంటిది అల్టిమేట్ ఫిజికల్ యాటం అబ్జార్బింగ్ విల్ ఎండ్ వైటాలిటి. లోపలనుంచి దాంట్లో స్పందనలు ఏర్పడ్డాయి. ఎప్పుడైతే ఈ స్పందనలు ఏర్పడ్డాయో ఇదేంచేస్తుంది అంటే, తనవైపుకి పక్కనున్నటువంటి స్పందనలు లేనటువంటి అల్టిమేట్ ఫిజికల్ యాటమ్స్‌ని లాగేస్తుంది. ఇది అసలు కృష్ణుడి యొక్క రాసలీలల యొక్క అర్థం. ఇది ఎక్కడ జరుగుతోందో అర్థమైంది కదా! డివైన్ ప్లేన్‌లోనే జరుగుతోంది. ఫిజికల్ డివైన్ ప్లేన్ అంటే ఈథరిక్ వన్ లోనే జరుగుతోంది. క్లియర్? అందుచేత ఇదేమో శివుడి దగ్గర నుంచి వచ్చేటటువంటి జీవాత్మ కణముగా మారేటటువంటి సంకల్ప శక్తి. అంటే మీకు ఆ బొమ్మ గుర్తుండాలి ఆ డౌన్ పోరింగ్ బొమ్మ. ఇది అక్కడ నుంచి వస్తోంది, ఈగో డౌన్ పోరింగ్. ఇది సూర్యుడి నుంచి వచ్చేటటువంటి వైటాలిటీ. వైటాలిటీ ఏం చేస్తోంది దీంట్లో? ఒక విశేషమైనటువంటి స్పందనను కలుగజేస్తోంది. ఈ విశేషమైనటువంటి స్పందనలను మన భాషలో దీనిని రామ, దీనిని కృష్ణ అంటాం. అందుచేత మొత్తం కలిపితే ఏమైందిది? నేను కాదు, ఇది రామ అనేటటువంటి ఆత్మ యొక్క శక్తి, సంకల్ప శక్తి, ఆత్మారాముడు అంటాం మనం. ఇదేమో ఏంటి? ప్రాణ శక్తి. ఇదేం చేస్తుంది ఇవి రెండు కలసి, చుట్టూరా మిగతా అల్టిమేట్ ఫిజికల్ యాటంని ఏదైతే దీనికి ఇంకా స్పందించలేదో దగ్గరికి లాక్కుంటుంది. లాక్కుంటే ఏమౌతుంది. ఇది ఒరిజినల్ యాటం. ఇందాకా నేను చూపించానే ఒరిజినల్. ఇదేం చేసింది, మూడు మిగతా అల్టిమేట్ ఫిజికల్ యాటమ్స్‌ని తన దగ్గరికి లాక్కుంది. యాక్చుయల్‌గా ఇది మన షట్చక్రాలు, సహస్రారాలకి బేసిస్. ఇది సహస్రారం, (బొమ్మ 23). ఇది పైనున్న మూడు చక్రాలు, ఇది కింద ఉన్న మూడు చక్రాలు. ఈ మొత్తము ఏడు కలిపినటువంటి దాన్నే 'వైటాలిటీ గ్లోబ్యూల్' లేకపోతే ప్రాణశక్తి కలిగినటువంటి ఈథరిక్ క్యాప్స్యూల్ అనుకోవచ్చు.

మన శరీరంలో ఎలాగైతే ఆత్మ ఉండి పైన ఈ కోశ ఉన్నదో అలాగే ఈ గ్లోబ్యూల్స్, ఇది ప్రాణము. దీని చుట్టూ, మూడు అల్టిమేట్ ఫిజికల్ యాటమ్స్‌ని లాక్కుంది. ఇవి మూడు ఒక వలయంలో ఇరుక్కున్నాయి. ఏ విధంగా అయితే సహస్రారము, మిగతా ఆరు చక్రాలు మన బాడీలో ఇరుక్కుని ఉన్నాయో అదే విధంగా అతి చిన్నదైనటువంటి ఆ వైటాలిటీ గ్లోబ్యూల్‌లో ఒక లైఫ్ ఎనర్జైజింగ్ ప్రిన్స్‌పుల్ మూడు డిఫరెంట్ అల్టిమేట్



ఫిజికల్ యాటమ్స్‌ని తన వైపు లాక్కుంది. ఇది వైటాలిటీ గ్లోబ్యూల్. ఈ వైటాలిటీ గ్లోబ్యూల్స్ మీరు మీ కళ్ళతో చూడొచ్చు, సూర్యుడు ఉన్నప్పుడు. ప్రతి రోజు చూడవచ్చు. అది, మీరు ఎలా చూడవచ్చు, అంటే సూర్యుడి వైపు మీ వీపు పెట్టండి. సుమారు 12 అడుగుల దూరంలో మీ దృష్టిని పెట్టండి. ఆ వైటాలిటీ గ్లోబ్యూల్ మీకు కనిపిస్తుంది. స్పందిస్తోన్నటువంటి తెల్లని కణముగా మీకు కనిపిస్తుంది. మనం చూడాలంతే దాన్ని. చూడదలచుకుంటే కనిపిస్తుంది. కాని ఇవి కూడా కనిపిస్తాయా? రేపు సాధనాత్మకమైన ప్రాణమయ కోశ జాగరణకు వెళ్ళినప్పుడు అది కూడా చెప్తాను నేను. కాని, ఇంత వరకు అర్థమైంది కదా. ఇంతవరకు మనం చదువుకున్నది, అర్థం చేసుకున్నది ఏంటి అంటే, ఏడు తలాలు భౌతిక తలంలో ఉన్నాయి. ఈథరిక్ వన్, ఈథరిక్ టు, ఈథరిక్ త్రి, ఈథరిక్ ఫోర్, గాస్, లిక్విడ్, సాలిడ్. ఇందులో ఈథరిక్ 1, 2, 3, 4 కూడా సాలిడ్ ప్లేన్సే. కానీ, ఇంకా మన కంటికి కనిపించనటువంటి ప్లేన్స్. కానీ అది ఏదో సూక్ష్మ లోకాలలో ఉంది అనుకోవద్దు, ఇటీజ్ ఆల్సో ఫిజికల్ ప్లేన్, భౌతిక తలమే. అందుచేత ఈ భౌతిక తలాన్నే మనం రెండుగా విభజించుకుంటున్నాం. మనకి కంటికి కనిపించేటటువంటి, సాలిడ్, లిక్విడ్, గాస్‌గా ఏర్పడినటువంటి ఈ సాలిడ్ బాడీ, దీనియొక్క ఈథరిక్ కౌంటర్ పార్ట్. యాక్చుయల్‌గా జరిగేదేంటి అంటే, ఈ ఈథరిక్ కౌంటర్‌పార్ట్ ముందు తయారవుతుంది, దీనిపైన ఆ సాలిడ్ పార్ట్ అల్లుకుంటుంది. అందుచేత ఈథరిక్ బాడీ తయారయ్యాకా ఫిజికల్ డబుల్ ఏర్పడుతుంది. కానీ, మనం కింద నుంచి మాట్లాడుతున్నాం కనుక ఈథరిక్ డబుల్ అని చెప్పుకున్నాం. కానీ, ఇది యాక్చువల్‌గా అన్నమయ కోశమే కనుక, స్థూలోపాగ్నే కనుక, ఈథరిక్ డబుల్. ఈ వైటాలిటీ గ్లోబ్యూల్స్ యొక్క నాలుగు కణాలతో ఏర్పడేటటువంటి నాలుగు తలాలు కూడా ఫిజికల్ బాడీ యొక్క ఎక్స్‌ప్రషన్సే తప్ప, దే ఆర్ నాట్ సెపరేట్ కోశా. అందుచేత యు కెనాట్ డిఫరెన్షియేట్ దెమ్. అందుచేత, ఈ స్థూల శరీరము ప్లస్ ప్రాణమయ కోశము కలిపి ఒక శరీరము.

నాలుగు అనే మాట నేను ఎందుకు వాడుతున్నాను అంటే, ఈ వైటాలిటీ గ్లోబ్యూల్స్ మళ్ళీ నాలుగు రకాలుగా ఉంటాయి. ఈథరిక్ వన్‌లో ఏర్పడేటటువంటి వైటాలిటీ గ్లోబ్యూల్, ఈథరిక్ టులో ఏర్పడేటటువంటి వైటాలిటీ గ్లోబ్యూల్, భావం అర్థమైందా? ఇప్పుడు ఏడు రకాల కణాలు ఏర్పడతాయని చెప్పాను కదా, మొదటి ఔట్‌పోరింగ్‌లో. ఈథరిక్ వన్ కణాలు ఏర్పడతాయి, ఈథరిక్ టు కణాలు ఏర్పడతాయి ఈథరిక్ త్రి కణాలు,

ఈథరిక్ ఫోర్, గ్యాస్, లిక్విడ్, సాలిడ్ ఏర్పడతాయి. వైష్ణవీ శక్తి ఎప్పుడైతే వస్తుందో వాటికి ఎగ్రిగేషన్ ఏర్పడి గ్రూప్‌సోల్స్ ఏర్పడ్డాయి. దాని తరువాత, ఎప్పుడైతే విల్ వచ్చిందో వైటాలిటీ గ్లోబ్యూల్ ఏర్పడింది. ఈ వైటాలిటీ గ్లోబ్యూల్ కేవలం నాలుగు రకాలుగానే ఉంటుంది. ఇవి ఎక్కడనుంచి వస్తున్నాయి, సూర్యుడి నుంచి వస్తున్నటువంటి ప్రాణశక్తి వల్ల. కనుక, చాలా స్పష్టంగా, 'గుణకర్మ విభాగశః చాతుర్‌వర్ణం మయా సృష్టం' అన్నాడు గీతాచార్యుడు. దీని గురించి చెప్తే, నువ్వు నీకు కావలసిందేంటో చెప్పుకుంటే ఏవ్వడేంచేస్తాడు. అందుచేత, ది స్టడీ ఆఫ్ ఫిలాసఫీ మన సొసైటీలో ఉండే అనేక ప్రాబ్లమ్స్‌కి క్లారిటీ ఇస్తుంది. గుణకర్మ విభాగశః అనేది, నాట్ ఎబౌట్ ది హ్యూమన్ థింగ్స్ టాకింగ్ ఎబౌట్. వీటి గుణకర్మ విభాగ సహ్, ఈథరిక్ వన్ గుణకర్మ ఉందా, ఈథరిక్ టు గుణకర్మ ఉందా, ఈథరిక్ త్రి గుణకర్మ ఉందా, లేకపోతే ఈథరిక్ ఫోర్ గుణకర్మ ఉందా. నాలుగే ఉన్నాయి ఐదోది లేదు అక్కడ. అందుచేత వీటి గురించి గీతాచార్యుడు చెప్పాడు, 'చాతుర్‌వర్ణం మయా సృష్టం గుణకర్మ విభాగశః. చాలా తమాషా ఏంటి అంటే, మెడికల్ నాలెడ్జ్‌లో కూడా నాలుగు రకాలైనటువంటి వాళ్ళు టిష్యూస్ గురించే మాట్లాడుకుంటారు. నెర్వస్ టిష్యూస్, మజిల్స్ టిష్యూస్ అక్కడా నాలుగే వస్తాయి. ఇది అర్థమౌతోంది కదా.

ఇది మొదట చూపించినటువంటి అల్టిమేట్ ఫిజికల్ యాటం, (బొమ్మ 3, 4). అ అల్టిమేట్ ఫిజికల్ యాటంలో ఇది ఎలా ఏర్పడింది, విల్ అనేటటువంటి శక్తిధార, సూర్యుడినుంచి వచ్చేటటువంటి ప్రాణశక్తి వచ్చి స్పందించింది. స్పందించగానే దాని చుట్టూ ఆరు స్పందన లేనటువంటి ఇతర అల్టిమేట్ యాటమ్స్ గ్రూప్‌గా అయ్యాయి (5 (i, ii)). దానికి పేరేంపెట్టాం, వైటాలిటీ గ్లోబ్యూల్ లేక ప్రాణశక్తి యొక్క గ్లోబ్యూల్స్. ఈ ప్రాణశక్తి యొక్క గ్లోబ్యూల్స్ ఏర్పడ్డాకా, ఏమౌతుందో చూడండి. మళ్ళీ ముందుకు వెళ్ళు. ఇది రొటేట్ అవటం మొదలు పెడుతుంది. ఇది రొటేట్ అయ్యేసరికి ఇవన్నీ రొటేట్ అవటం మొదలుపెడతాయి (బొమ్మ 6). రొటేషన్ ఎలా ఉంటుందో నెక్స్ట్ డయాగ్రాంలో చూపించాం. రాపిడ్‌గా రొటేట్ అవుతున్నాయి. ఈ రొటేషనే, ఈ ప్రాణశక్తే సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరగడానికి కారణం. న్యూక్లియస్ చుట్టూ, ఎలక్ట్రాన్స్ తిరగడానికి కారణం కూడా ఈ వైటాలిటీ గ్లోబ్యూలే. దీని లక్షణం వల్లే అవన్నీ అలా పరిక్రమణ చేస్తూ ఉంటాయి.



ఈ వైటాలిటీ గ్లోబ్యూల్ అంటే, మామూలు వ్యక్తి పెద్ద నాలెడ్జ్ లేనటువంటి వ్యక్తి కంటే 2 ఇంచెస్ తక్కువ వుంటుంది లేకపోతే 6 ఇంచెస్ వరకు అది తిరుగుతూ ఉంటుంది (బొమ్మ 6). తిరుగుతూ ఉంటే ఏమౌతుంది? ఇప్పుడు, అల్టిమేట్ ఫిజికల్ యాటం వైటాలిటీ గ్లోబ్యూల్‌గా ఎలా మారింది? ఆరు అదర్ అనాక్టివేటెడ్ యాటమ్స్‌ని కలుపుకుని వైటాలిటీ గ్లోబ్యూల్‌గా మారింది. కదా. ఈ మారింది ఎప్పుడైతే ఇలా తిరుగుతూ తిరుగుతూ ఉంటుందో ఈథరిక్ బాడీలో అలాంటి ఫోర్స్ సెంటర్స్‌ని తయారు చేస్తుంది. దాన్నే మన మూలాధార చక్రము, స్వాధిష్ఠాన చక్రము గుణకర్మ విభాగశః వాటి గుణాలు, కర్మలు ఎలా ఉన్నాయో, వాటిని బట్టి పేర్లు పెట్టాం. యావరేజ్ మాన్‌కి 2 ఇంచెస్ ఉంటుంది బాగా డెవలప్ అయినటువంటి మ్యాన్‌కి 6 ఇంచెస్ వరకు వైబ్రేట్ అవుతూ ఉంటాయి.

ఈ వైటాలిటీ ఫోర్స్ మనకు ఎన్నిరకాలుగా ఉండవచ్చని చెప్పుకున్నాం? మనకి ఏడు రకాల ఫిజికల్ యాటమ్స్ ఉంటాయని చెప్పుకున్నాం కదా. స్థూల ఫిజికల్ యాటం, లిక్విడ్ ఫిజికల్ యాటం, గ్యాసియస్ ఫిజికల్ యాటం, సాలిడ్ ఫిజికల్ యాటం, ఈథరిక్ ఫోర్ ఫిజికల్ యాటం, ఈథరిక్ త్రి ఫిజికల్ యాటం, ఈథరిక్ టు ఫిజికల్ యాటం, ఈథరిక్ వన్ ఫిజికల్ యాటం. అందుచేత, ఇవి ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్ని రకాలుగా ఉండవచ్చు? ఇక్కడ, ఏడు రకాలుగా ఉండవచ్చు. ఏడు రకాల ఫిజికల్ యాటమ్స్ ఉన్నాయి కనుక, ఈ యాస్ట్రల్ ప్లేన్ నుంచి వచ్చేటటువంటి ఈ వైటల్ ఫోర్స్ ఏడు రకాలుగా ఉండవచ్చు. అందుచేత, ఈ వైటాలిటీ, ప్రాణశక్తి సూర్యుడి నుంచి వచ్చేది ఎన్నిరకాలుగా ఉండవచ్చు ఏడు రకాలుగా ఉండవచ్చు. అందువల్ల దీనిని మనం ఏం చెప్తాం అంటే, 'సప్తాశ్వరథ మారూఢం' అంటూ సూర్యుడి నుంచి వచ్చేటటువంటి ఏడు రకాలైనటువంటి ప్రైమరీ ఫోర్స్‌ని మనం గమనిస్తాం.

ఎప్పుడైతే, ఈ వైటల్ ప్రైమరీ ఫోర్స్ ఈ వైటాలిటీ గ్లోబ్యూల్‌లోకి వెళ్తుందో (బొమ్మ 7, 8), అది తిరగటం మొదలు పెడుతుంది. ఈ తిరగటం మొదలుపెడుతున్నపుడు, అది ఏ డైరెక్షన్ నుండి వస్తోందో, దానికి పెర్పెండికులర్ డైరెక్షన్‌గా, దాని పెర్పెండికులర్ ప్లేన్‌లో అనేక రకాలైనటువంటి శక్తి ధారలుగా విడిపోతుంది (బొమ్మ 9). దాన్నే దళాలు అంటాం. మూలాధారానికి నాలుగు దళాలున్నాయి అంటే, అక్కడున్నటువంటి ఆ వైటాలిటీ గ్లోబ్యూలు తిరుగుతూ ఎన్ని స్పోక్స్‌గా విడిపోతోంది? నాలుగు స్పోక్స్‌గా విడిపోతోంది. స్వాధిష్ఠానము ఆరు స్పోక్స్‌గా విడిపోతుంది. మణిపూరకము పది స్పోక్స్, అనాహతము

పన్నెండు స్పోక్స్, విశుద్ధి, ఆజ్ఞ అక్కడ థియోసాఫికల్ సొసైటీ వాళ్ళు చెప్పేదేమిటి అంటే కాదు తొంభై ఆరు స్పోక్స్‌గా విడిపోతుందది. కానీ, అది రెండు హాఫ్స్‌గా విడిపోతుంది కనుక నలభై ఎనిమిది ఒకవైపు, నలభై ఎనిమిది ఇంకోవైపుగా ఉంటుంది కనుక మనం రెండు స్పోక్స్‌గా చెప్పుకుంటాం. అలాగే సహస్రారంలో కూడా థియోసాఫికల్ సొసైటీ లిటరేచర్ ఏం చెప్తుంది అంటే, 960 స్పోక్స్ ఔట్‌సైడ్ ఉంటాయి, 12 స్పోక్స్ ఇన్‌సైడ్ ఉంటాయి (బొమ్మ 20). మొత్తం ఎన్నున్నాయి? 972. అందుచేత, మొత్తం వెయ్యి లేవు కాని, ఆల్‌మోస్ట్ వెయ్యి వరకు ఉన్నాయి. ఈ స్పోక్స్ అర్థమయ్యాయా మీకు? ఈ వైటల్ ఫోర్స్ పెర్పెండికులర్‌గా వచ్చింది, ఈ పర్పెండిక్యులర్ ఫోర్స్ ఏం చేసింది దాన్ని, ప్రైమరీ ఫోర్స్‌గా గి(్రని తిప్పింది. అంటే, మనిషి వెన్నుపూస ఇలా ఉందనుకోండి, మనిషి ఇలా నిలబడ్డాడనుకోండి, ఫేసింగ్ దట్‌సైడ్. ఆ గోడను ఫేస్ చేస్తూ నించుంటే వాడి వెన్నుపూస మీదకి, ఈ యాస్ట్రల్ ప్లేన్ 90 డిగ్రీస్ పెర్పెండికులర్‌గా ఇలా వస్తుంది. వాడి వెన్నుపూస మీదకి. చక్రం ఎలా తిరుగుతుంది? వాడి బాడీ ప్లేన్‌కి, అంటే, వాడి వెన్నుపూస ఇలా ఉంటే ఈ యాస్ట్రల్ పవర్ ఇలా వస్తుంది. మీరు విజ్యులైజ్ చేసుకోవటానికి ఇఫ్ యు వాంట్ టు ఇంప్రూవ్ యువర్ యాటమిక్ పవర్, ఈ ఎక్సర్‌సైజ్ మీకు ఉపయోగ పడుతుంది. యాస్ట్రల్ ప్లేన్‌నుంచి ఇలా పెర్పెండికులర్‌గా వస్తోంది. ఇది ఇలా తిరుగుతోంది. మూలాధారము నాలుగు స్పోక్స్‌గా విడిపోతోంది. స్వాధిష్ఠానము ఆరు స్పోక్స్‌గా, అలాగే యు కెన్ ఇమాజిన్ ఆల్ ది సిక్స్ సెంటర్స్.

ఇక్కడ ఈ ప్రాణశక్తి మనలో ఎలా ఉపయోగించుకోవాలి అనేది రేపు చదువుకుందాం.



# సెషన్ - 3

ఈ సూర్యుడి నుంచి వచ్చేటటువంటి ఫోహట్ మన శరీరంలోకి ఎలా ప్రవేశిస్తోందో మీరు చెప్పగలరా? సూర్యుడి నుంచి మూడు శక్తి ధారలు వస్తున్నాయని మనం చెప్పుకున్నాంకదా ఫోహట్, ప్రాణా, కుండలినీ. ఈ మూడు ఇంటర్‌కన్వర్టబుల్ కావు. కుండలినీ ఈజ్ ఆల్‌వేస్ కుండలినీ. ప్రాణా ఈజ్ ఆల్‌వేస్ ప్రాణా. ఫోహట్ ఈజ్ ఆల్‌వేస్ ఫోహట్. మనకి ప్రస్తుతం ఫోహట్ గురించి చాలా నాలెడ్జి ఉంది. ఇటీజ్ ఆల్‌మోస్ట్ ఎలక్ట్రిసిటీ వన్-ఫోర్త్. 'త్రిపాంధ్యశ్యామృతం దివి', పురుషసూక్తంలో చెప్పేటటువంటిది, మనకా వన్-ఫోర్త్ ఎలక్ట్రిసిటీయే తెలుసు. మిగతా మూడు ఎలక్ట్రిసిటీలని ఇంకా మనకి పట్టుకోవటానికి రాలేదు. అది మన శరీరంలో ఆ ఫోహట్ ఎలా వెళ్తోందో మీరు చెప్పగలరా? ఎలక్ట్రిసిటీ. లైట్ ఎలా వెళ్తోంది మనకి? కళ్ళ ద్వారా, సౌండ్? లైట్, సౌండ్ ఇవన్నీ ఇంటర్‌కన్వర్టబుల్ అని చెప్పాను కదా. అందుచేత, ఫోహట్ మన శరీరంలోకి ఎలా వెళ్తోంది? జ్ఞానేంద్రియాల ద్వారా వెళ్తోంది. క్లియర్? ఇందులో డౌట్‌లేదు కదా? ప్రాణా, సూర్యుడి నుంచి వచ్చేది స్ప్లీన్ నుంచి వెళ్తుంది. ఏ విధంగా అయితే ఈ ఫోహట్ యొక్క ఇంటర్‌కన్వర్టబుల్ ఎనర్జీస్ అన్నీ కూడా మన జ్ఞానేంద్రియాల ద్వారా మన శరీరంలోకి ప్రవేశిస్తున్నాయో, సూర్యుడి నుంచి వచ్చేటటువంటి, ప్రాణా అనేటటువంటి లేక జీవనీ శక్తి అనేటటువంటి, వైటాలిటీ అనేటటువంటి, మన ఈథరిక్ బాడీలో ఉన్నటువంటి ట్యూబ్స్‌లో ప్రవేశించేటటువంటిది. ఇది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఎలాగైతే మనకి నెర్వ్స్ అన్నీ, ఒక మెష్‌లాగా ఉన్నాయో, ఈథరిక్ వన్, ఈథరిక్ టు, ఈథరిక్ త్రి, ఈథరిక్ ఫోర్ తో తయారైనటువంటి ఈథరిక్ బాడీలో, ప్రాణా సర్కులేషన్‌కి, బ్లడ్ వెస్సల్స్ లాగే ఈథరిక్ వెస్సల్స్ ఉన్నాయి. ఈ కాన్సెప్ట్ అర్థమౌతోంది కదా. మనకి బ్లడ్ వెస్సల్స్ ఎలా ఉన్నాయో, నెర్వ్స్ ఎలా ఉన్నాయో, ఈథరిక్ నెర్వ్స్ కూడా అలా ఉన్నాయనుకోండి. ఈథరిక్ వెసెల్స్ కూడా అలా ఉన్నాయనుకోండి. అంటే ఒకటుందా, రెండున్నాయా? శాస్త్రజ్ఞులు, మన యోగులు ఏం చెప్తున్నారంటే 72 వేల నాడులున్నాయని. కానీ ఈ 72 వేల నాడులు బ్రెయిన్, స్పైనల్ కార్డ్‌నుంచే వస్తాయి. నెర్వస్‌సిస్టమ్ అంతా దేనిమీద ఆధారపడి ఉంది? బ్రెయిన్, స్పైనల్ కార్డ్. నెర్వస్‌సిస్టమ్ యొక్క సూక్ష్మీకృతమైనటువంటి రూపం ఈథరిక్ బాడీ (ఆర్) ఈథరిక్ బాడీ యొక్క ప్రతిరూపము బ్రెయిన్. మనకి కింద నుంచి చూడటం అలవాటపటంతో కొంత కన్‌ఫ్యూజన్స్ వస్తాయి.

ఈథరిక్ బ్రేయిన్ ఉంది, ఈథరిక్ స్పైనల్ కార్డ్ ఉంది. ఈథరిక్ బ్రేయిన్‌లో ఏమో సహస్రార చక్రం ఉంది. ఈథరిక్ స్పైనల్ కార్డ్‌లో ఈ చక్రాలున్నాయి. ఈ చక్రాలు మన ఫిజికల్ నెర్వస్ సిస్టమ్ యొక్క స్పైస్‌లో లేవు. ఈథరిక్ స్పైస్‌లో ఉన్నాయి. ఈథరిక్ స్పైస్ నుంచి ఫిజికల్ బ్రేయిన్ తయారైంది. అర్థమౌతొందా చెప్పింది? కొంచం తలక్రిందులుగా ఉందా? మళ్ళీ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఒక మూస పోసాం మనం, మూస పోసి ఒక వస్తువుని తయారు చేసుకుంటున్నాం మనం. వస్తువులు తయారవుతున్నాయి. కానీ వస్తువులన్నీ తయారవటానికి అసలు కారణం ఏంటి? ఆ మూస. అలాగే మీ బ్రేయిన్, స్పైనల్ కార్డ్, బ్రేయిన్‌లోంచి వచ్చేటటువంటి సింపతిటికల్ నెర్వస్‌సిస్టమ్ అంతా కూడా దేనివల్ల వస్తున్నాయి అంటే ఈథరిక్ బాడీ వల్ల వస్తున్నాయి. ఈ ఈథరిక్ బాడీ ఎలా ఉంటుంది? ఇటీజ్ ఎ డబుల్ ఆఫ్ అవర్ ఫిజికల్ బాడీ. అంటే, మన భౌతిక శరీరం ఎలా ఉన్నదో అలాగే ఉంటుంది, మన కంటికి కనిపించటంలేదు. కానీ దానిమీద ఆధారపడే ఈ మొత్తం ఈథరిక్ బాడీ డివెలప్ అవుతుంది. అందుచేత ఈథరిక్ స్పైనల్ కార్డ్ మీద మీకు ఈ షట్చక్రాలు ఏర్పడుతున్నాయి. కానీ, ఈ షట్చక్రాలు ఈథరిక్ స్పైనల్ కార్డ్ మీద ఏర్పడటానికి కారణము సూర్యుని యొక్క ప్రాణ శక్తి. ఆ ప్రాణ శక్తి ఎక్కడనుంచి వస్తోంది అంటే, స్ప్లీన్ సెంటర్ నుంచి వస్తోంది. ఈ స్ప్లీన్ సెంటర్ ఎక్కడ ఉందీ అంటే ఈథరిక్ బాడీలో ఉంది. మరి ఈ స్ప్లీన్ ఎక్కడుంది. మన ఫిజికల్ బాడీలో ఉంది. అంటే ఈ స్ప్లీన్ ఆ ఈథరిక్ స్ప్లీన్ యొక్క కౌంటర్ పార్ట్. అందుచేత, ఈథరిక్ స్ప్లీన్ ఉంది కనుకే ఈ ఫిజికల్ స్ప్లీన్ ఉంది. అంటే ఫర్ ఆల్ ప్రాక్టికల్ పర్పసస్, మీరు ఎలా ఊహించుకోవచ్చు అంటే ఆ సూర్య కిరణాలు ఈథరిక్ స్ప్లీన్ గుండా మన ఫిజికల్ స్ప్లీన్‌లోకి వెళ్ళి మన ఫిజికల్ గ్లాండ్స్‌లోకి వెళ్తున్నాయి. ఏ విధంగా అయితే ఈథరిక్ బాడీలో ఉన్న స్ప్లీన్‌కి, ఫిజికల్ బాడీలో ఉన్న స్ప్లీన్ కౌంటర్ పార్ట్, ఈథరిక్ బాడీలో ఉన్నటువంటి ఆ ఆరు చక్రాలకి ఈ గ్లాండ్స్ కౌంటర్‌పార్ట్స్. అందుచేత పీనియల్ గ్లాండ్ ఈథరిక్ బాడీలో ఉన్న సహస్రార చక్రానికి కౌంటర్‌పార్ట్. ఆజ్ఞా చక్రము మన ఫిజికల్ బాడీలో ఉన్నటువంటి పిట్యూటరీ గ్లాండ్‌కి కౌంటర్‌పార్ట్. విశుద్ధి చక్రము మన ఫిజికల్ బాడీలో ఉన్నటువంటి థైరాయిడ్ గ్లాండ్‌కి కౌంటర్‌పార్ట్. భావం అర్థమౌతోందా? చక్రం ఇది కాదు. చక్రం ఎక్కడ ఉంది? ఈథరిక్ బాడీలో ఉంది. కానీ ఈథరిక్ బాడీలో ఉన్నటువంటి చక్రం యొక్క రిప్లికా, అందుకే డబుల్ అనే మాట వాడతాడు. అక్కడ ఈథరిక్ విశుద్ధి ఉంది కనుకే, ఇక్కడ థైరాయిడ్ ఉంది. ఈథరిక్ బాడీలో ఆజ్ఞా చక్రం



ఉంది కనుకే, ఇక్కడ పిట్యూటరీ గ్లాండ్ ఉంది. అక్కడ సహస్రార చక్రం ఉంది కనుకే, ఇక్కడ పీనియల్ గ్లాండ్ ఉంది.

అందుచేత ఇక్కడ చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇక్కడతో మనము పంచప్రాణాలంటే (బొమ్మ 29) అవగాహనకొస్తాం ఇక్కడ. సూర్యుడి నుంచి, ఆ యాస్ట్రల్ ప్లేన్ అక్కడనుంచి వచ్చేటటువంటి ఆ ప్రైమరీ, అల్టిమేట్ ఫిజికల్ యాటం యాక్టివేట్ అయ్యి స్ప్లీన్‌లోకి వచ్చింది. స్ప్లీన్‌లోకి వచ్చాకా అది ఎన్ని దళాలుగా విడిపోయింది? ఆరు దళాలుగా విడిపోయింది. ఇంతవరకు అర్థమైందా? అంటే సూర్యుడినుంచి ప్రాణశక్తి వచ్చింది ఇక్కడికి. ఇక్కడికి వచ్చాకా ఇది రొటేట్ అయ్యింది. ఈ రొటేట్ అవుతున్నా ఎన్ని స్పోక్స్ వచ్చాయి? ఆరు స్పోక్స్ వచ్చాయి.

ఇలా వైటాలిటీ గ్లోబ్యూల్స్ అలా ఆకర్షితమవుతూ ఉంటే, అవి ఈ ఆరు స్పోక్స్‌లోకి డిస్ట్రిబ్యూట్ అయిపోతూ ఉంటాయన్నమాట. భావం అర్థం చేసుకోండి ఇది. ఒక వైటాలిటీ గ్లోబ్యూలే రావటంలే, చాలా వైటాలిటీ గ్లోబ్యూల్స్ వస్తాయి. కానీ, వచ్చిన ఆ వైటాలిటీ గ్లోబ్యూల్స్ అన్నీ ఆ సర్కులేషన్‌లో ఎలా మారాయి? ఆరు రకాలుగా మారాయి. 1, 2, 3, 4, 5, 6. ఇదేంటిది పర్పెండికులర్‌గా వచ్చేటటువంటి యాస్ట్రల్ వైబ్రేషన్స్. నెక్స్ట్. ఇది ప్రైమరీ, మొదట వచ్చేటటువంటి స్పోక్ సెంటర్, మెల్లిమెల్లిగా అందులోకి వచ్చినటువంటి, ఈ వైటాలిటీ గ్లోబ్యూల్స్ అన్నీ కూడా అబ్జార్బ్ అయిపోయి నెక్స్ట్, ఇలా తిరగటం మొదలుపెడతాయి. రొటేట్ అవటం మొదలుపెడతాయి. నెక్స్ట్, రొటేట్ అయ్యాకా అవే ఏడు రకాల రంగులుగల స్పోక్స్‌గా మారతాయి. డార్క్ రెడ్, ఏంటిది? డార్క్ పర్పుల్ స్పోక్, ఆరంజ్ స్పోక్, యెల్లో స్పోక్, గ్రీన్ స్పోక్, బ్లూ స్పోక్, వయలట్ స్పోక్, ఈ సెంటర్‌లో రోజ్ కలర్ స్పోక్ వస్తుంది. ఇక్కడ ఇది చూడండి, బ్లూ, వయొలెట్, ఇవి రెండూ కలిపి ఒకటిగా మారిపోతాయి. అంటే ఇది ఒక ప్రాణా. ఇక్కడ గ్రీన్, రెండవ ప్రాణా. యల్లో, మూడవ ప్రాణా. ఆరంజ్ డార్క్, నాల్గవ ప్రాణా. ఈ సెంటర్‌లో రోజ్‌కలర్డ్ ఐదో ప్రాణా. అంటే యాక్చుయల్‌గా అది ఏడుగా మారినా, మన శరీరంలోకి అది ప్రవహించేసరికల్లా ఎన్ని ప్రాణాలుగా మారిందది? ఐదు ప్రాణాలుగా మారింది. దానినే, ఇక్కడ వీళ్ళు రంగులుగా చెప్పింది. మనము విశేషమైన పేర్లతో చెప్పకుందాం. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన (బొమ్మ 29). ఇందులో ఈ గ్రీన్ కలర్, నావల్ సెంటర్‌కి వెళుతుంది. కలర్ థెరపీ ఇన్ట్రెస్ట్ ఉన్నవాళ్ళు దీనిని ఉపయోగించుకుంటే, అంటే మీ స్ప్లీన్‌నుంచి కనుక నావల్ సెంటర్‌కి గ్రీన్‌ని పంపగలిగితే ఈ డిసీజ్ క్యూర్ చేయచ్చు.

బ్లూ, వయొలెట్ ఏ డిసీజ్‌ని క్యూర్ చేయవచ్చు? స్ప్లీన్ నుంచి ఎటు వెళ్తున్నాయి అవి? త్రోట్‌కి వెళ్తున్నాయి. డార్క్ రెడ్ యండ్ ఆరంజ్ ఎటెళ్తున్నాయి? బేస్ ఆఫ్ ది స్పైన్‌కి వెళ్తున్నాయి. యల్లో, హార్ట్‌కి వెళ్తుంది. అందుచేత, కృష్ణుడు ఏం వేసుకుంటాడని చెప్తాం మనం ఎప్పుడూ, పీతాంబరం అని చెప్తాం. అంటే ఆయన త్రోట్‌కి వెళ్ళేటటువంటి బ్లూ కలర్ మీద యల్లో కలర్, అంటే ఈ త్రోట్‌ని ఏం డామినేట్ చేస్తోంది? హార్ట్ డామినేట్ చేస్తోంది. దాని భావం మీరు విశ్లేషణ చేసుకోవాలి. సింబాలిజమ్ ఇదంతా. మనం భగవంతుడికి ఇచ్చేటటువంటి కలర్స్ అన్నీ కూడా సింబల్సే.

మన జీవితంలో ప్రస్తుతం ఏది డామినేట్ చేస్తోంది? త్రోట్ డామినేట్ చేస్తోంది. ఇప్పుడున్నటువంటి మొత్తం సివిలైజేషన్ అంతా కూడా త్రోట్ డామినెటెడ్ సివిలైజేషన్. అవునా, కాదా? ఏది చేయాలన్నా త్రోటే. అసలు మీరు మాట్లాడకపోతే ఆగిపోతాయి పనులన్నీ కూడా. కానీ దానిమీద కనుక ఈ ఎల్లో కలర్ మీరు వేయగలిగితే, హార్ట్ డామినెంట్ సొసైటీ, యూజింగ్ త్రోట్, తత్వ అంటారు థియసాఫీలో. ఇటీజ్ ఓన్లీ ఎ హింట్. ఇక్కడ మళ్ళీ వద్దాం పంచప్రాణాలకి. గ్రీన్ ఎక్కడికి వెళ్తోంది. ఇది సమాన ప్రాణ, ఈ రోజ్ కలర్డ్ ప్రాణ. ఇది సెంటర్ నుంచి, మొత్తం నెర్వస్ సిస్టమ్‌కి వెళ్ళిపోతుంది. వ్యాస వాయువు, సర్వత్ర వ్యాపించి ఉండేటటువంటి వాయువు అంటాం, కనుక ఈ రోజ్ కలర్డ్ ప్రాణాని మనం ఏమనొచ్చు? ఇది వ్యాన వాయువు. హార్ట్ దగ్గర ప్రాణ ఉంటుంది అని అందరు ఒప్పుకుంటున్నారు కనుక, ఈ ఎల్లో కలర్డ్ ప్రాణాని ఏమనొచ్చు మనం? మామూలు ప్రాణ. ప్రాణ, వ్యాన, సమాన చెప్పాను. ఇప్పుడు ఇది ఏమై ఉంటుంది? డార్క్ కలర్డ్ ఆరంజ్, ప్రాణా తెలుసుకదా అపానా వాయువు ఏం చేస్తుంది? కిందకు వెళ్తుంది కదా, ఎక్స్‌క్రీటరీ ఆర్గన్స్ వైపు. ఈ రెండు కలిస్తే అపాన వాయువు, ఇవి రెండు కలిస్తే ఉదాన వాయువు, ఇది సమాన వాయువు, ఇది ప్రాణ వాయువు, ఇది వ్యాన వాయువు. అందుచేత ఈ స్ప్లీన్ సెంటర్ నుంచి సెవన్ కలర్స్ ఉన్నా కూడా, యాక్చుయల్‌గా ఈ రెండూ కలసిపోవడం వల్ల ఎన్ని ప్రాణ శక్తులు ఆవిర్భవించాయి? ఐదు రకాలైనటువంటి ప్రాణశక్తులు ఆవిర్భవించాయి.

స్ప్లీన్ సెంటర్ నుంచి వచ్చేటటువంటి డార్క్ రెడ్ ఎండ్ ఆరంజ్, డార్క్ పర్పుల్, ఇక్కడ నుంచి వచ్చేటటువంటి ప్రైమరీ ఫోర్స్‌తో చక్రం ఏర్పడుతుంది, దీంట్లో వచ్చేటటువంటి శక్తి, సెక్స్ ఆర్గన్స్‌కి వెళ్తుంది (బొమ్మ 14). బ్లడ్ లో ఉండేటటువంటి ఎరుపుదనం కూడా దీనివల్లే వస్తుంది. ఈ డార్క్ రెడ్, ఆరంజ్ ఎండ్ ట్రేసస్ ఆఫ్ డార్క్



పర్పుల్ కలర్స్ ఎక్కడనుంచి వస్తున్నాయి? స్ప్లీన్ సెంటర్ నుంచి వస్తున్నాయి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఇక్కడ, ఇవి కనుక సెక్స్ ఆర్గన్స్‌లోకి వెళ్ళనివ్వకుండా బ్లడ్‌లోంచి కనుక హార్ట్‌కి పంపిస్తే, బ్లడ్ వెస్సల్స్‌లో వీటిని రీడైరక్ట్ చేసి హార్ట్ వైపుకి పంపిస్తే ఏమౌతుందో చూడండి. సెక్స్ ఆర్గన్స్ అటు బ్లడ్‌లోకి వెళ్ళకుండా, రీ డైరెక్ట్ అయ్యాయి, రీ డైరక్ట్ అయ్యి వయా సుషుమ్నా, వయా ద స్పైనల్ కాలం, ఇట్ రీచస్ ది బ్రెయిన్. ఆ బ్రెయిన్‌లోకి వెళ్ళినప్పుడు ఈ మూడు రకాలైనటువంటి పవర్స్ ఏర్పడతాయి బికాజ్ ఆఫ్ దీస్ త్రీ కలర్స్. అంటే ఏదైతే బహిర్గతమై పనికిరాకుండా వేస్ట్ అవటమో లేకపోతే ప్రోక్రియేషన్‌కి ఉపయోగపడుతున్నాయో, అవే ఎనర్జీ ప్రాణ శక్తులు. మీరు శిరస్సు వైపుకి కనక పంపించగలిగితే, స్టిమ్యులేట్స్ ఎఫెక్షన్, ఇన్టెన్సిఫైస్ ఇన్టలెక్ట్, క్వికెనింగ్ స్పిరిచ్యుయాలిటీ (బొమ్మ 15). ఈ డార్క్ పర్పుల్ బికమ్స్ పేల్ వయొలెట్. ఈ పేల్ వయొలెట్ కలర్ స్పిరిచ్యుయాలిటీని స్టిమ్యులేట్ చేస్తుంది. ఇక్కడ స్పిరిచ్యుయలిజం అనేటటువంటి మాటని మీరు రీడిఫైన్ చేసుకోండి. స్పిరిచ్యుయలిజం అంటే మనం ఎప్పుడూ ఏం చెప్పుకుంటూ ఉంటాము అంటే ముక్తి పొందటం, ఈ వెధవ ప్రపంచాన్ని వదిలేసి ఎక్కడికో వెళ్ళిపోవాలి అని. కానీ ఈ వెధవ ప్రపంచం నువ్వు నిర్మించలేదు. నువ్వు ఎవడినైతే దేవుడని పొగుడుతున్నావో వాడు నిర్మించుకున్నాడు. నీ కోసం నిర్మించాడని మాత్రం అపోహ పడవద్దు. యూ ఆర్ జస్ట్ ఎ స్పెక్ ఆఫ్ దట్ క్రియేషన్. నీకు దమ్ముంటే ఏం చేయాలి అంటే యు బికం ఎ కో వర్కర్. అందుచేత, చాలా స్పిరిచ్యుయల్ ఆర్గనైజేషన్స్‌లో సర్వీస్ ఈజ్ ది మోటివ్. వాట్ సర్వీస్, దాహంగా ఉన్నవాడికి నీళ్ళు ఇవ్వటం, అది ఎవడైనా ఇస్తాడు. జబ్బున్నవాడికి మందులివ్వడం, అది ఎవడైనా ఇస్తాడు. స్పిరిచ్యుయల్ యాంగిల్‌లో నువ్వు ఎప్పుడు ఇవ్వగలిగావు అంటే ఈ యాంగిల్‌లో కనుక నువ్వు ఇవ్వ గలిగితే, 'దటీజ్ వేర్ థియాసఫీ ఓవర్‌రైట్స్ ఆల్ అదర్ ఆర్గనైజేషన్స్'. అంటే ఏంటి, ఇంత ఎక్యుములేటెడ్ నాలెడ్జ్ ఆఫ్ ఇవల్యూషన్ ఇంక ఎక్కడా లేదు. నాకు ఆల్‌మోస్ట్ అన్ని యాక్టివ్ సంస్థలతో మామూలు పరిచయం కాదు చాలా లోతైన పరిచయం ఉన్నది. గ్యారంటీ ఏంటి అంటే ఇంత నాలెడ్జి ఒక చోట లేదు. ఇంత నాలెడ్జి ఉపయోగించకుండా ఉండటం కూడా ఇక్కడే ఉంది.

మీరు చాలా జాగ్రత్తగా చూస్తే కలర్డ్ విజన్ అంటే ఏంటో అర్థమౌతుంది ఈ కలర్స్ ఉపయోగిస్తే మీరు. కలర్డ్ విజన్ అంటే ఏంటో అర్థమవ్వాలి మీకు. కలర్డ్ విజన్ అంటే, కోపంగా ఉన్నవాడి విజన్ ఎలా ఉంటుంది? ఎర్రగా ఉంటుంది. భావం అర్థమైందా?

అంటే నేను కళ్ళు మూసుకుని నా మూలాధార శక్తులలోని ఎరుపు రంగుని ధన్ ధన్ ధన్ అని పైకి పంపిస్తున్నాను, ఎక్కడున్నాయి ఇవంతా, ఈథరిక్ బాడీలో ఉన్నాయి. ఈ ఫిజికల్ బాడీని నువ్వు పట్టుకుని బాదావనుకో! ఏముంటుంది? అక్కడ ఏమి ఉండదు. అందుచేత, ముందు ఈ కలర్స్ అనేటటువంటిదాన్ని కూడా ముందు మీరు అర్థం చేసుకోవాలి. వుయ్ ఆర్ టాకింగ్ ఎబౌట్ వైటాలిటీ. ఎబౌట్ లైఫ్ ప్రిన్సిపుల్. అందుచేత డార్క్ రెడ్ లైఫ్ ప్రిన్సిపుల్ అంటే ఏమిటి? డార్క్ పర్పుల్ బికమ్స్ పేల్ వైలట్ అంటే, అర్థమేమిటో తెలియాలి మనకి.

ఇక్కడ ఓ విచిత్రమైనటువంటి డెఫినిషన్, ఓ మాక్సిమ్ ఉంది స్పిరిచ్యుయలిజంలో, 'మ్యాన్ కెన్ హియర్, గాడ్ కెన్ సీ'. దాని భావం మీరు ఎనలైజ్ చేసుకోవాలి. భావం ఏంటి అంటే మనిషి వినగలడు, దేవతలు చూడగలరు. అంటే ఏమిటి, అని అర్థమైనప్పుడు ఈ కలర్స్ అర్థమౌతాయి మీకు. అందుచేత మీరు రంగు ఊహించేసి, ఇలా చేయి పెట్టేసేసి మేము ప్రాణ శక్తిని ఊహించేస్తున్నాం, ఎర్ర రంగు ప్రాణ శక్తి పంపించేస్తున్నాం. ఓ కే, అది చెయ్యాల్సిందే మీరు. కానీ ఫిజికల్‌గా కాదు, ఈథరిక్ బాడీలోకి పంపించాలి మీరు. అప్పుడు మీరు ట్రెమండస్ హీలర్స్‌గా మారుతారు. స్పిరిచ్యుయల్ వరల్డ్ చేయగల్గినంత ఇంక ఎవ్వరూ చేయలేరు. మీరు కనుక ఈ వైలట్ కలర్‌ని ఒక చోట ఉండి పంపించగలిగితే! అరబిందో, కంట్రోల్డ్ ది సెకండ్ వరల్డ్ వార్ బై సిట్టింగ్ ఎట్ పాండిచెరి. చాలా మందికి ఆ విషయాలు తెలియదు. చర్చిల్‌ని, స్టాలిన్‌ని, హిట్లర్, ద ఎంటైర్ వార్ వాజ్ ద వన్ మ్యాన్ షో. బికాజ్ ఆఫ్ దిస్. వన్ మ్యాన్ షోయే. అరబిందో ఒక్కడే యుద్ధం చేసాడు సెకండ్ వర్ల్డ్ వార్ మొత్తం. ఆయన అంటారు "నేను భారతదేశం గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు, భారతీయులు చాలా తెలివైనవాళ్ళు అనుకున్నాను" మీకు ఇక్కడ ఒక హింట్ ఆయన ఏమిస్తాడు అంటే ఈ మూడు కూడా హిందూ, ముస్లిం, క్రిష్టియన్ ఆ ఏకీకరణ, అది ఇప్పటివరకు ఏకీకరణ ఏం రాలే, ఏకీకరణ అంటే మీకు ఎక్కడ చాలా కన్ఫ్యూజన్ వస్తోంది, అంటే వీళ్ళందరు కలసిపోతారు అని, కలవరు. వీళ్ళందరూ కూడా కలసినటువంటి ఏకైక మార్గంలోకి వెళ్తారు. భావం అర్థమైందా ఏం చెప్తున్నానో? హిందూ, హిందూగా రీటేన్ అయితే, క్రిష్టియన్, క్రిష్టియన్‌గా రీటేన్ అయితే, ముస్లిం, ముస్లింగా రీటేన్ అయితే అసలు ఏకీకరణే లేదు. కావల్సింది డెవలప్‌మెంట్. అంటే ఈ కిందకి వెళ్ళిపోతున్నటువంటి దీని వల్ల దెబ్బలాటలు. ద లోయర్ ఎనర్జీస్ ఆర్ ఆల్‌వేస్ ఫైటింగ్. ఇది కిందకి వెళ్ళకుండా కనుక ఇఫ్ ఎనీ మ్యాన్ కెన్ ట్రాన్స్‌లేట్ ఇట్.



గాంధీ కుడ్ డూ ఇట్. గాంధీకి ఆ పేరు ఎందుకు అంటే కొట్టేసుకుంటున్నారు, చంపేసుకుంటున్నారు, కోల్‌కత్తా దగ్గర, సెపరేషన్ అయిపోయాకా, వెన్ నెహ్రూ బికేమ్ ది ప్రైమ్మినిష్టర్ ఎక్కడో అక్కడ వాళ్ళు కొట్టుకుంటున్నారు. ఎవ్వరికి ధైర్యం చాలటంలేదు వెళ్ళటానికి, మిలట్రీని పంపించడానికి కూడా మిలట్రీవాళ్ళు నో అంటున్నారు. ఈ నైజాం వైపుకైతే వాళ్ళు రాగలిగారు కానీ, అటు వెళ్ళలేదు వాళ్ళు. అప్పుడు ఈయన ఒక్కడు వెళ్ళాడటు. అంటే ఏంటక్కడ జరుగుతోన్నది? ఈ మూడు కరక్ట్‌గా ఉంటే స్టిమ్యులేషన్ ఆఫ్ ఎఫెక్ట్స్, దాని తరువాత ఏంటది? ఇన్టెన్సిఫైడ్ ఇన్టలెక్ట్, క్వికెన్డ్ స్పిరిచ్యుయాలిటీ. ఈ మూడు ఎప్పుడైతే కలుస్తాయో, వాటిముందు అసలు మనిషి నుంచోడు.

అరబిందో డిపెండెడ్ ఆన్ గాంధీ, గాంధీ డిపెండెడ్ ఆన్ అరబిందో. వీళ్ళిద్దరి డిపెండెన్స్‌లో కూడా, ఇదంతా ఎందుకు చెప్తున్నాను అంటే, స్పిరిచ్యుయల్ సైన్స్ ఈజ్ నాట్ ఇమ్‌పాజిబుల్. వాడెవడో యోగి కనుక తప్పులు చేయడు, వాడు చెప్పింది జరిగిపోతుంది అనుకోవద్దు. ఇటీజ్ ఆల్‌సో ఎ సైన్స్. వాడు ఎక్సపెరిమెంట్ చేసాడు. ఎక్సపెరిమెంట్ చేసిన తరువాత, అరబిందో చెప్పిన మాట ఏంటి అంటే దిస్ డివిజన్ మస్ట్ గో. కొద్ది సంవత్సరాల లోపల ఈ డివిజన్ వెళ్ళకపోతే, మళ్ళీ ఇండియా స్లేవరీలోకి వెళ్ళిపోతుంది. ఇండిపెండెన్స్ వచ్చి ఎన్ని సంవత్సరాలైంది, కొలది సంవత్సరాలా? ముసలితనం కూడా వచ్చేసిందేమో. మరి ఎందుకు నేనిదంతా పని కట్టుకు చెప్తున్నాను అంటే మీలో కొంతమందైనా నిద్రలేచి కొంచెం సీరియస్‌గా కనుక దీన్ని టేకప్ చేయగలిగితే, ఇండియా ఫేట్ మారిపోతుంది. ఖచ్చితంగా మారిపోతుంది.

డిఫ్లెక్షన్ ఫ్రం మూలాధార టు సహస్రారా. ఇది టర్మినేట్ అవ్వాలి. ఈ చిన్న బిట్ కనక మనం అర్థం చేసుకోగలిగితే మొత్తం మారిపోతుంది. సరే అలాగే నావెల్ సెంటర్‌లో వచ్చేటటువంటిది గ్రీన్ కలర్ (బొమ్మ 16). హార్ట్ సెంటర్, టెన్ స్పోక్స్ (బొమ్మ 17), థ్రోట్ సెంటర్, సిక్స్టీన్ స్పోక్స్ (బొమ్మ 18), దాని టాబ్యులేషన్. ఇక్కడ, ఇది అసలు యాక్చుయల్‌గా యోగి వల్ల రిజల్ట్స్ ఎలా వస్తాయి? ఒక యోగి యొక్క ఆశ్రమంలో మనం ఏం చెప్పుకుంటాం అంటే సింహము, ఆవు కూడా ఒకే చోట నీళ్ళు తాగుతాయి అని. కారణం ఏంటి అంటే స్ప్లీన్ నుంచి వాడు వైటాలిటీ గ్లోబ్యూల్‌ని లాక్కున్నారు. స్ప్లీన్ నుంచి లాక్కున్న వైటాలిటీ గ్లోబ్యూల్స్‌లో బ్లూయిష్ వైట్ ఎండ్, రోజీ పింక్ గ్లోబ్యూల్స్, గ్రీన్ గ్లోబ్యూల్స్, రెడ్, ఆరంజ్ గ్లోబ్యూల్స్, ఇవన్నీ బయటికి వస్తాయి. ఇక్కడ చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఇదంతా ఏ బాడీలోంచి వస్తున్నాయి, ఈథరిక్ బాడీ లోంచి

వస్తున్నాయి. ఫిజికల్ బాడీ లోంచి రావటంలే, కానీ ఈథరిక్ బాడీ ఎక్కడుంది అంటే, దీన్ని అంటిపెట్టుకునే ఉంది. ఆల్‌మోస్ట్, డబుల్ ఆఫ్ దిస్ ఫిజికల్ బాడీ. ఇందులోంచి వస్తున్నటువంటి ఈ గ్లోబ్యూల్స్ అన్నీ కూడా అదే కలర్‌లో ఉంటాయి (బొమ్మ 30). అంటే మన బాడీ ఉపయోగించుకున్న తరువాత కూడా, ఈ వైటాలిటీ గ్లోబ్యూల్స్‌లో ఈ ఐదు రకాలైనటువంటి ప్రాణశక్తులు ఉన్నాయి. అర్థమౌతోంది కదా. ఎక్స్‌క్రీటెడ్ బై ఈథరిక్ బాడీ. ఇక్కడేమున్నాయి, బ్లూయిష్ వైట్ ఎండ్ రోజీ పింక్ గ్లోబ్యూల్ బయటకి వచ్చాయి. మన బాడీ ఉపయోగించుకున్నాక మిగిలిపోయింది. అలాగే ఇవి మన బాడీ ఉపయోగించుకున్నాకా మిగిలిపోయినవి. భావం అర్థమౌతోందా. అందుచేత ఎవడైనా ఒక రోగి ఉన్నాడనుకోండి, ఈ వైటాలిటీ గ్లోబ్యూల్స్‌ని ఆకర్షించుకొని తన శరీరంలోంచి బయటకి తెస్తోన్నటువంటి ఒక యోగి ఉన్నాడనుకోండి, ఆ యోగి దగ్గరకి వీడు వెళ్ళాడనుకోండి, ఏం జరుగుతుంది? క్యూర్ అయిపోతాడు కదా. యోగుల దగ్గరకు వెళ్ళి దణ్ణం పెట్టుకోమనడంలో కారణం ఇది. అంటే దే ఆర్ కేపబుల్ ఆఫ్ దిస్. ఆటోమాటిక్‌గా దాని లో ఈ గ్లోబ్యూల్స్ ఫైవ్ ట్రైప్స్ ఆఫ్ గ్లోబ్యూల్స్ ఎక్స్‌క్రీట్ అవుతూ ఉంటాయి, బయటకివచ్చేస్తూ ఉంటాయి. ఉదాహరణకి బీ-కాంప్లెక్స్ వేసుకుంటే యూరిన్ పచ్చగా వస్తుంది అంటారు. అంటే బాడీ ఏం చేసింది తనకి కావలసిన బీ-కాంప్లెక్స్‌ని యూజ్ చేసుకుంది. మిగతా కాంప్లెక్స్ ఎక్స్‌క్రీట్ చేసింది. కానీ, ఇక్కడ మీరు ఆ అట్మాస్ఫియర్‌లో ఉంటేనే చాలు. అందుచేత సత్సంగం యొక్క మహత్యము, వాళ్ళు మాట్లాడారా మాట్లాడలేదా అనేది కాదు, ఇంపార్టెంట్, అసలు యాక్చుయల్‌గా, ఇంపార్టెంటే ఏంటనేది బీయింగ్ నియర్ దెం అనేది. అర్థమౌతోంది కదా.

స్ప్లీన్ సెంటర్ నుంచి ఎల్లో హార్ట్‌కి వెళ్ళింది, ఈ హార్ట్ నుంచి ఎల్లోది బ్రెయిన్‌కి వెళ్ళింది. అలాగే ఇక్కడ నుంచి ఆరంజ్, రెడ్ బేస్ ఆఫ్ ద స్పైన్‌కి వెళ్ళింది, బేస్ ఆఫ్ ద స్పైన్ నుంచి ఎక్స్‌క్రీట్ అయ్యింది. థ్రోట్‌లోనికి బ్లూ ఎండ్ వైలట్ వెళ్ళింది. ఎక్స్‌క్రీషన్ ఏమైంది. వైలట్, బ్లూ ఎక్స్‌క్రీట్ అయాయి. దాని తరువాత స్ప్లీన్ సెంటర్ నుంచి గ్రీన్ నావల్ సెంటర్‌కి వెళ్ళింది. నావల్ సెంటర్ నుంచి యబ్డమన్‌కి వెళ్ళింది. యబ్డమన్ నుంచి ఎక్స్‌క్రీటరీ ఆర్గన్స్ ద్వారా బయటకు వచ్చేసింది. భావం అర్థమౌతోంది కదా. స్ప్లీన్ సూర్యుడినుంచి ప్రాణ శక్తిని తీసుకుని పంచ ప్రాణాలను శరీరంలోకి పంపించి, ఆ పంచ ప్రాణాలనే మళ్ళీ ఇతర జీవాలు ఉపయోగించుకోవటానికి వీలుగా బయటికి ఎక్స్‌క్రీట్ చేసేస్తుంది. స్ప్లీన్ సెంటర్ నుంచి వచ్చే డిఫరెంట్ కలర్స్ మీకు మెడిటేషన్‌లో చాలా



ఉపయోగపడతాయి. మీరు కనక ఇక్కడ నుంచి ఇక్కడకు వెళ్ళేటటువంటి శక్తి ధారలు గమనించుకోగలిగితే క్లైయిర్ ఆడియన్స్, అంటే దివ్య శ్రవణము, సిద్ధిస్తుంది (బొమ్మ 23)

ఇక్కడనుంచి వెళ్ళేటటువంటి ఈ బ్లూ వైలట్ కనక మీరు చూసుకోగలిగితే క్లైయిర్‌వాయన్స్. హార్ట్ సెంటర్‌లోకి కనక వెళ్ళగలిగితే అండర్‌స్టాండిగ్. ఇదంతా ఎందుకు చెప్తున్నాను అంటే, రామకృష్ణ పరమహంస తన సాధన చేస్తున్నప్పుడు కొన్ని ఎక్స్పీరియన్స్‌సస్ గురించి చెప్పాడు. ఒకసారి ఏం చెప్తాడు అంటే, నాకు చీమల భాష కూడా అన్డర్‌స్టాండ్ అవుతోంది అన్నాడు. అంటే ఏం జరిగిందన్నమాట. ఈ సెంటర్ యాక్టివేట్ అయ్యింది. ఎక్కడో జరుగుతోన్నది వినగలగటం, క్లైయిర్ ఆడియన్స్. ఎక్కడో జరుగుతోన్నది చూడగలగటం, క్లైయిర్‌వాయన్స్. ట్రావెలింగ్, ఉన్న చోట నుంచి ఇంకో చోటకి తను కదలకుండా, శరీరం కదలకుండా వెళ్ళగలగటం, దాన్నే యాస్ట్రల్ ట్రావెలింగ్ అంటారు. దీనిని లెడ్ బీటర్, విత్తనాన్ని ఎలా ఉపయోగించుకోవాలి అనేటటువంటి ఒక బుక్ ఉంది, ఇన్విజిబుల్ హెల్పర్స్‌లో చెప్పాడు. ఇన్విజిబుల్ హెల్పర్స్ అనేటటువంటి పుస్తకం కనుక మీరు థరోగా చదివితే ఇది చేయగలుగుతారు, ట్రావెలింగ్, ఇక్కడ ఫీలింగ్, ఈ ఫీలింగ్ అనేటటువంటిది రామకృష్ణపరమహంస ఎలా చూపిస్తాడు అంటే, తను దక్షిణేశ్వర్‌లో ఒక టెంపుల్‌లో కూర్చున్నాడు, గదిలో కూర్చుని ఉన్నాడు, బయట బోట్‌లో ఎవడో ఒకడిని కొడుతున్నాడు. కొడుతూ ఉంటే ఆ దెబ్బలు హీ కుడ్ ఫీల్ ఇట్. ఆ దెబ్బలని తన శరీరం మీద చూపించుకోగలిగాడు. అంటే, ఇదంతా ఎందుకు చెప్తున్నాను? నేను ముందే హింట్ ఇచ్చాను కదా, రామకృష్ణ పరమహంస చేసినటువంటి ప్రైమరీ సాధనలన్నీ కూడాను, ఈ ఈథరిక్ బాడీని డెవలప్ చేసుకునేటటువంటి సాధనలే. మీరు కూడా స్పిరిచ్యుయలిజంలో ఏ సాధన చేయదలచుకున్నా కూడా ఖచ్చితంగా ఈథరిక్ బాడీని మీరు ప్యూరిఫై చేసుకోవలసివస్తుంది. అందుకే పతంజలీ సూత్రాలలో ఇవి రెండూ డబుల్ అంటున్నాం కదా, ఫిజికల్ బాడీ, ఈథరిక్ డబుల్, అందుచేత యమ నియమాల విషయంలో కనుక మనము కరక్ట్‌గా ఉంటే ఆటోమేటిక్‌గా ఈథరిక్ బాడీ క్లియర్ అవుతుంది. ఎందుకు క్లియర్ అవ్వాలి? ఈ కిందకు వచ్చేటటువంటి డార్క్ రెడ్, పర్పుల్ రిఫ్లెక్ట్ అవ్వాలి. అది రిఫ్లెక్ట్ అవ్వాలంటే యమ నియమాలు తప్ప ఇంకో మార్గము లేదు. సో ఇది ఈథరిక్ బాడీ యొక్క కన్‌స్ట్రక్షన్ చెప్పాను, రేపు వీ విల్ టాక్ ఎబౌట్ హౌ టు డెవలప్ ఇట్ ఎండ్ హౌ టు యూజ్ ఇట్.

# సెషన్ - 4

ఎలక్ట్రిసిటీ – ప్రాణ కలిస్తే వచ్చే వాక్‌శక్తి, కుండలిని. ఎప్పుడెప్పుడు ఈ జ్ఞానము – ప్రాణము కలిసి వాక్కుగా ఏర్పడుతుందో ఆ వాక్కు జరిగితీరుతుంది. అంటే, వాక్కుని బాహ్య జగత్తునుంచి విడదీసి, దానికి కావలసిన పదార్థము – ప్రాణము ఇస్తే అది జరిగిపోతుంది. దిస్ ఈజ్ ద సీక్రెట్ ఆఫ్ ఆల్ యోగ సాధన. ఇది అంతా కూడా ఈథరిక్ డబుల్ యాక్టివ్ అయితేనే జరుగుతుంది. యాక్టివేషన్ జరగాలంటే ఈ విధానాలను అనుసరించాలి.

1. ఉపవాసము
2. తపశ్చర్య
3. తత్వశుద్ధి
4. ఆసన ప్రాణాయామాలు
5. సోఽహం ధ్యానం

**1. ఉపవాసము:** ఆది తలము నుంచి కామమయ తలము వరకు వచ్చే శక్తిధారలు మన భౌతిక శరీరము తట్టుకోలేకపోతే, దానిని దాటనివ్వకుండ చేసేటటువంటిది ఈథరిక్ డబుల్ యొక్క మొదటి పాయింట్. పైనుంచి వచ్చే శక్తిధారలను అడ్డుకునేటటువంటి షీల్డ్‌ని వదులు చేసుకుని వాటిని అందుకునే ప్రక్రియ ఉపవాసము.

గీతలో 'విషయావినివర్తన్తే నిరాహారస్య దేహినః' అనే శ్లోకంలో ఉపవాసమువలన విషయవికారాలు నివృత్తి చెందుతాయని చెప్పబడింది. మనస్సును విషయవికార రహితము చేయడం వల్ల గొప్ప మానసిక లాభం కలుగుతుంది. ఇది మనస్సులో ఉంచుకొని మన పూర్వులు అన్ని శుభలాభాలకు ఉపవాసము జోడించారు. కన్యాదానం రోజున మాతాపితలు ఉపవశిస్తారు. దేవీనవరాత్రులలో ఎందరో స్త్రీ, పురుషులు సంపూర్ణంగాను, లేక పాక్షికంగాను ఉపవాసము చేస్తారు. ఇటువంటి ఉపవాసాలు చిత్తశుద్ధిని పెంచుతాయి.

అన్నమయకోశము శుద్ధిచేయాలంటే, ఉపవాసానికి విశేష ఆవశ్యకత ఉంది. శరీరములో ఉండే "ఉపత్యికా" కేంద్రాలను, శరీర శాస్త్రజ్ఞులు 'నాడీగుచ్ఛకాల'ని పిలుస్తారు.



కొన్ని స్థానాలలో సూక్ష్మనాడి తంత్రులు కలవడంవల్ల, కొన్నిచోట్ల గోళీలాగ ముడివేసుకోవడం వల్ల ఈ కేంద్రాలు ఏర్పడతాయి. కొన్ని చోట్ల ఈ నాడులు సర్పంలా సమాంతరముగా ఉండి, శిరస్సు కలుసుకుని ఉంటుంది. కొన్ని చోట్ల వటవృక్షంలా శాఖోపశాఖలుగా విచ్చుకొని ఉంటాయి. కొన్ని కలిసి విస్తృతమండలాలను ఏర్పరుచుకుంటాయి.

వైజ్ఞానికులకు ఈ నాడీగుచ్ఛకాల కార్యక్రమాల గురించి విశేష పరిచయం లేదు. కానీ, యోగులకు ఈ ఉపత్యికలు శరీరమందలి అన్నయమకోశాన్ని బంధించు గ్రంధులుగా తెలును. మరణ సమయంలో ఈ బంధాలు విడిపోయి ఒక్క గ్రంధికూడ కనిపించకుండాపోతుంది. కొన్నింటి వివరాలు:

"ఇంధక" జాతి ఉపత్యికలు చంచలత్వము, అస్థిరత్వము, ఉద్విగ్నతలకు ప్రతీకలు. ఈ ఉపత్యికలు శరీరములో ఎక్కువగా ఉన్నవాళ్ళు ఒకచోట కూర్చుని పనిచేయలేరు. ఎప్పుడూ తిరుగుతూ ఉంటారు.

"దీపికా" జాతి ఉపత్యికలు ఆవేశము, కోపము, వేడి, ఆకలి మొదలైనవాటికి కారణము. ఇవి ఎక్కువగా కలవారికి చర్మరోగాలు, కురుపులు, వ్రణాలు, ముక్కువెంట రక్తము కారడం, పసుపుపచ్చటి మూత్రము, కళ్ళు మంటలు మొదలైన వ్యాధులు వస్తాయి.

"మోచక" ముల ఆధిక్యతవలన చెమట ఎక్కువగా పట్టడం, చొంగ, మూత్రము, మలము ఎక్కువగా విసర్జింపబడటం జరుగుతుంది.

"అప్యాయిని" జాతి గుచ్ఛకాల వలన సోమరితనము, అధికనిద్ర, ఉత్సాహం లేకపోవుట, శరీరము లావెక్కిపోవుట సంభవిస్తాయి. ఆ వ్యక్తి ఏ మాత్రము శ్రమకు ఓర్చుకోలేడు. మానసిక కార్యకలాపాలలో ఉత్సాహం తగ్గిపోతుంది.

ఇలా చెప్పుకుంటూ పోతే, పుషా, చంద్రికా, కపిల, ధూస్వారీ, అమాయ, ఉద్గీయ, హిస్రా వంటివి ముఖ్యమైనవి. ఇంకా 96 జాతుల ఉపత్యికలు ఉన్నాయి.

మనిషి తన శరీరాన్ని ఈ విధంగా ఉంచుకోవాలి అని అనుకోవడానికి కారణము, ఈ ఉపత్యికలు లోలోపల తమ విలక్షణ క్రియలు, ప్రేరణలు ఉత్పన్నం చేయడం. బాహ్య ప్రయత్నాలతో వీటిని అదుపు చేయలేం అనే అసహాయత వ్యక్తము చేయవల్సి వస్తుంది.

అన్నమయకోశాన్ని శరీరంతో బంధించి ఉంటే ఈ ఉపత్యికలు శారీరక, మానసిక వికర్మలవలన చిక్కుపడి వికృతమౌతాయి. కాని, సత్కర్మలవలన సువ్యవస్థితంగా ఉంటాయి.

రోగ, శోక, చిక్కుల నుండి విడివడడానికి ఆహార విహారాలను సాత్వికంగా సంయమపూర్వకంగా ఉంచడం అవసరం. దినచర్యలో క్రమశిక్షణ పాటించడం, ప్రకృతి యొక్క ఆదేశాల ప్రకారం సంచరించడం అవసరం. కొన్ని యోగిక ఉపచర్యల ద్వారా కూడ అంతరంగంలో వికారాలను అదుపు చేయవచ్చు. కేవలం బాహ్యోపచారాలతో సరిచేయడం కష్టము.

ఉపవాసాలతో ఉపత్యికల సంశోధనము, పరిమార్జనము, సంతులనానికి, చాలా సంబంధముంది. ఈ సమయంలో, ఈ మాసంలో, ఈ ముహూర్తంలో, ఈ ప్రకారము ఉపవాసముంటే ఈ ఫలితం లభిస్తుందని చెప్పడానికి గల కారణము, ఋతువులను అనుసరించి శరీరంలోని ఆరు అగ్నులు న్యూనాధికంగా ఎక్కువ, తక్కువగా ఉంటాయి. ఉష్మ, ఖిహ, వృచ, హ్రావాధీ, రోహితా, ఆతృతా, వ్యాతి ఈ షడగ్నుల పేర్లు. గ్రీష్మం నుంచి వసంతం వరకు ఈ ఆరు అగ్నులు క్రియాన్వితంగా ఉంటాయి. వీటి ప్రత్యేకమైన గుణాలు, క్రింద పేర్కొనబడిన అంశాలపై ఆధారపడి ఉంటాయి.

1) ఉత్తరాయణ దక్షిణాయనాల గోళార్థస్థితి (2) చంద్రుని యొక్క వృద్ధి క్షీణ కళలు (3) నక్షత్రాల నుండి భూమి మీద పడే శక్తి ప్రభావము (4) సూర్యుని అంశకిరణాల మార్గము. ఈ నాల్గింటికీ శరీరంలోని ఋతు అగ్నులకి గల సంబంధము వలన ఏ పరిణామాలు కలుగుతాయో, వాటిని మనస్సులో ఉంచుకొని ఋషులు పుణ్యపరాలను నిశ్చయించారు.

మన అన్నమయకోశ స్థితి, ఏ ఏ ఉపత్యికలు వికృతమయ్యాయో ఏ మర్మస్థానాలని సక్రియము చేయాలో మొదలైన అంశాలను బట్టి శోధన, శామిక, అనాస, పావక మొదలైన రకాల ఉపవాసాలను చేయొచ్చు. ఏ ఉపవాసమయినప్పటికీ, ఉపవాస కాలములో స్వాధ్యాయము, ఆత్మచింతన, ఏకాంతము, సేవనము, మౌనము, జపము, ధ్యానము, పూజ, ప్రార్థన మొదలగు ఉపచారాలు చేస్తేనే ఉపవాసలబ్ధి ఎక్కువగా ఉంటుంది.

**2. తపశ్చర్య:** యోగ్యతననుసరించి మన ధర్మాన్ని పాటిస్తున్నప్పుడు వచ్చే శారీరక, మానసిక కష్టాలను ఆనందంతో సహించటమే "తపస్సు". వ్రతాలు, ఉపవాసాలు కూడా వీటిలోకే వస్తాయి. దీనితోపాటు నిష్కామభావంతో తన కర్తవ్యాన్ని నిరంతరం పాటించటం కూడా తపస్సులోని భాగమే.

**తపస్సు యొక్క స్వరూపము:** తపస్సు యొక్క సరిహద్దు కేవలము శరీరము మాత్రమే కాదు. ఇందులో ప్రాణము మరియు మనస్సు కూడా తన మొత్తం రూపంతో కలిసి



ఉంటుంది. ఇందువల్లనే మానవీయ వికాసం కొఱకు తపఃస్సాధన ఎక్కువ మహత్వపూర్ణమైనది. తపో ప్రక్రియకు మూడు చరణాలున్నాయి. అవి,

(ఎ) సంయమనము

(బి) పరిశోధన

(సి) జాగరణ.

**(ఎ) సంయమనము:** జీవన ఊర్జ, నిత్యక్రమంలో అనేక విధాలుగా తరిగిపోతూ ఉంటుంది. ఈ తరుగుదలను ఆపడానికి ఊర్జను మహత్వపూర్ణ కార్యాలలో నిలపడాన్ని సంయమనము అంటాము. సంయమనము నాలుగు విధాలుగా చెప్పబడింది. అ) సమయ సంయమనము ఆ) ఇంద్రియ సంయమనము ఇ) వాక్కు లేక విచార సంయమనము ఈ) అర్థ సంయమనము. వీటిని 'SIVA' ప్రిన్సిపల్‌గా గుర్తుంచుకోవచ్చు.

**(అ) సమయ సంయమనము:** కాలం మానవునికి అప్పగించబడిన ఈశ్వరీయ విభూతి. ఇది ఒకే ఒక విశేషము. దీని ఆధారంగా అనేక రకాలైన భౌతిక, ఆత్మిక విభూతులు, సఫలతలు - సంపదలను సంపాదించుట సంభవం. దీనిని సరిగ్గా వినియోగించుకోకపోతే జీవనఊర్జ అటూ ఇటూ చెల్లాచెదురై నష్టమైపోతుంది.

**(ఆ) ఇంద్రియ సంయమనము:** జ్ఞానేంద్రియాలు ఐదు. కర్మేంద్రియాలు ఐదు. ఇంద్రియ సంయమనంతో వీటన్నిటి యొక్క సామర్థ్యాలను పరిష్కృతం, సునియోజితం చేయవలసి ఉంటుంది. అనగా శారీరగత, మనోగత సామర్థ్య భాండాగారాన్ని అపవ్యయాన్ని నిరోధించి, ప్రచండ ఊర్జను పోగు చేసుకోగలగాలి. ఈ పోగు చేసిన దానిని ఆత్మబలానికి కావలసిన ఉచ్చస్తరీయ ప్రయోజనాలలో వినియోగించాలి.

**(ఇ) వాక్కు లేక విచార సంయమనము:** మనస్సుకున్న అపరిమితమైన ఊర్జ, విచార సంయమనము యొక్క లోటు వలన చెల్లాచెదురై నష్టమైపోతుంది. అవినీతితో కూడిన ఆలోచనలు మనస్సును గుల్లచేయడమే కాక ఎల్లప్పటికీ ఆత్మవికాస మార్గాన్ని అడ్డుకొనే మనోగ్రంధులకు జన్మనిస్తుంది.

**(ఈ) అర్థ సంయమనము:** ఇంద్రియ సంయమనంతోనే అర్థసంయమనం వికసిస్తుంది. ధనం ఒక శక్తి, అది శ్రమ, సమయం మరియు మనోయోగం యొక్క సూక్ష్మవిభూతుల స్థూలరూపము ఇది. దీని సంయమనముతో సూక్ష్మ విభూతుల యొక్క

ఉచ్చస్తరీయ ఉపయోగం సంభవం. ధనాన్ని, జీవనానికి, సమాజానికి ఉపయోగపడే శక్తిగా భావించాలి.

**(బి) పరిశోధన:** పరిశోధన అనేది తపస్సు యొక్క మహత్వపూర్ణ చరణము. జీవన ఊర్జను అవశ్యకమైనంత వోగు చేసుకోకపోతే పరిశోధన సంభవం కాదు. సంగ్రహించిన ప్రాణ, ఊర్జా ద్వారా అచేతనంగా ఉన్న గ్రంధులను విడదీసి జన్మ జన్మాంతరాల కర్మ బీజాలను దగ్ధం చేయడమనేది పరిశోధన వల్లే సాధ్యము.


యోగవాసిష్ఠకారుడు ఈ తథ్యమును గురించి ఈ విధంగా వివరిస్తూ- "చిత్తములో ఉత్పన్నమైన వికారాలతోనే శరీరంలో దోషాలు ఏర్పడతాయి" అని అన్నారు.

**(సి) జాగరణ:** అచేతనంగా ఉన్న గ్రంధులలో అవరోధము, జీవన ఊర్జ విడుదల కాగానే అంతరంగాన ఉన్న సామర్థ్యాల యొక్క జాగరణ క్రమం ప్రారంభమౌతుంది. దీని మొదటి చరణంలో ప్రతిభ, సాహసం, ఆత్మబలం వంటి విభూతులు ప్రస్ఫుటితమౌతాయి. దాని వెంట మానవీయ అస్తిత్వం యొక్క శక్తి సంస్థానాలు జాగృతం అయ్యే క్రమం ప్రారంభమౌతుంది. దీని ద్వారా మనిషి అనంత బ్రాహ్మీ చేతన యొక్క ప్రవాహాన్ని స్వయంగా ధారణ చేయడంలో సమర్థుడవుతాడు. ఆ సమస్త శక్తులు మానవసత్తాలో ప్రకటితమవ్వడం జరుగుతుంది. శాస్త్రకారులు దీనినే 'రిద్ధిసిద్ధులని' చెప్పారు. మనిషి లోపల ఉన్న దివ్యత్వము, అలౌకికము, మరియు అద్భుతాలను వెలికితీయడం కోసం తపశ్చర్య చాలా అవసరం.


**తపస్సు యొక్క విధానాలు:**

**(1) మానసిక తపస్సు:** కామ, క్రోధ, లోభ, మోహములు, మొదలైన ఆంతరంగిక శత్రువులతో ప్రభావితమైన మనస్సులో ఉత్పన్నమయ్యే దుర్భావాలను ఉత్పన్నం జరగనీయక దైవీ భావాల ద్వారా అసురీ వృత్తులను నశింపచేయడమే మానసిక తపస్సు. మనస్సు మరియు బుద్ధి శాంతంగా, స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంచుకోవడం, ఆనందంగా ఉండడం, మౌనంగా ఉండడం అంతఃకరణాలను వశంలో ఉంచుకోండం, భావ సంశుద్ధి కలిగి ఉండడం అవసరం. మానసిక తపస్సు చేయకుండా సాధకుడు సమాధిస్థితిని పొందలేడు.

**(2) వాచక తపస్సు:** సత్యభాషణం, మితభాషణం, ప్రియంగా మాట్లాడటం, మరియు శాస్త్రోక్త పద్ధతిలో శుద్ధమైన ఆలోచనలను వాక్కు ద్వారా మాట్లాడటం, వ్యాకరణాత్మక, శుద్ధభాషను ఉపయోగించడం, ఎగతాళిగా కూడా అసత్యాన్ని, కపట వాక్యాలను ఉపయోగించకుండా ఉండడం మొదలైనవన్నీ వాటి యొక్క తపస్సు.



బొమ్మ 29 : పంచ ప్రాణాలు



బొమ్మ 30 : ఆరోగ్యవంతమైన శరీరము నుండి విసర్జించబడుతున్న ప్రాణ



**(3) శారీరకతపస్సు:** చలి, వర్షం, ఉష్ణాలను సహించే శక్తి, ఆకలిదప్పికలను ఓర్చుకోవడం, మరియు బ్రహ్మచర్యపాలన కోసం ఆసన, వ్యాయామ, ప్రాణాయామాలు చేయడం శారీరక తపం యొక్క లక్షణాలు. శారీరక తపస్సు, మానసిక పాపాలను నాశనం చేయడంలో సహాయపడుతుంది.

**తపస్సు యొక్క ఫలము:** సామవేదానుసారంగా అన్ని రకాల తపస్సులతో తృప్తి చెందిన తపస్వియే పరమాత్మను పొందడానికి సమర్థుడు అని చెప్పబడింది. తపస్సు వలన అశుచి నశించి, శరీరానికి, ఇంద్రియాలకు సిద్ధులు పొందుటకు కావలసిన సామర్థ్యం లభిస్తుంది. దీని ద్వారా చిత్తము యొక్క క్లేశాలు నశిస్తాయి. వాటి క్షయంతోటే ఇంద్రియాల సూక్ష్మ, అవ్యక్తము, దూరదర్శనం మున్నగు సామర్థ్యాలు ఆవిర్భవిస్తాయి. అప్పుడు శరీరాన్ని ఇష్టం వచ్చినట్లుగా సూక్ష్మంగానూ, విశాలంగానూ చేసుకోవటం యోగికి సిద్ధిస్తుంది.

**తపస్సు యొక్క పన్నెండు కిరణాలు:**

దేనిని అవలంబించడం వలన అంత:కరణలో దాగిఉన్న, నిద్రాణమై ఉన్న శక్తులు జాగృతమౌతాయో, దివ్యమగు సత్వగుణం వికసిస్తుందో ఆ తపస్సు యొక్క విభిన్న కిరణాలు ఏమిటంటే,

**(1) అస్వాద తపస్సు:** రుచి మీద కోరిక, చంచలతకు కారణాలైన తీపి, ఉప్పులో ఒకదాన్ని కానీ లేక రెండింటినీ కానీ భోజనంలో తొలగించాలి.

**(2) తితీక్షా తపము:** చలిని, వేడిని సహించడమే ఈ తపస్సు. దీనిని ఆచరించటం వలన కేవలం సహిష్ణుతేకాక సంకల్పబలం వికసిస్తుంది.

**(3) కర్షణ తపస్సు:** తనపని తాను చేసుకొనె అలవాటుని కర్షణ తపస్సు అంటారు. దీని వలన ఆత్మనిర్భయత, సమానతలనే సత్‌ప్రవృత్తులు వికసిస్తాయి.

**(4) ఉపవాసము:** ఉపవాసము శారీరిక, మానసిక వికారాలు తోలగిపోవడానికి శ్రేష్టమైనది. వివరంగా ముందు పేజీలలో తెలుపబడింది.

**(5) గవ్యకల్ప తపస్సు:** ఆవుపాలు, పెరుగు, నెయ్యి, మజ్జిగలతో మూడు నెలలు మానవుడు ఉండగలిగితే, శరీరం ఒక విధంగా కల్పం అవుతుంది.

**(6) ప్రదాతవ్య తపస్సు:** కష్టం స్వయంగా అనుభవిస్తూ, లేమిలో ఉండి కూడా ఇతరులకు సహాయము చేయడము ప్రదాతవ్య తపస్సు.

**(7) నిష్కాసన తపస్సు:-** తన మనోగ్రంధులలో దాచబడిన అపరాధాలను మార్గదర్శకుని ఎదుట బయటపెట్టి, ఇకపై అలా చేయనని సంకల్పం చేయటమే నిష్కాసన తపస్సు అంటారు.

**(8) సాధనా తపస్సు:** 24 వేల గాయత్రి జపము 9 రోజులలో పూర్తిచేయడము, లక్షాపాతికవేల జపం 40 రోజులలో పూర్తి చేయడం వంటి సాధనలను సాధనా తపస్సు అంటారు.

**(9) బ్రహ్మచర్య తపస్సు:** కామవికారాలను అదుపులో ఉంచుకోవడం బ్రహ్మచర్యతపస్సు. ఈ తపస్సుతో ప్రాణ ఊర్ధ్వ వృధాకావడం అనేది ఆగిపోతుంది.

ఈ విధంగా (10) చంద్రాయణ తపస్సు, (11) మౌనతపము, (12) అర్చన తపస్సు కూడా ఉన్నాయి.

ఇవి కాకుండా, పరను తపస్సును వ్యక్తి ప్రయోజనం కోసమే కాక సమిష్టి ప్రయోజనాల కోసమే జరుగుతుంది. రామకృష్ణపరమహంస, యోగి అరవిందులు మరియు మహర్షి రమణులు, తమ అనుపమానమైన సాధనలతో భారతదేశ భాగ్యంలో మార్పు తెచ్చారు అనేది సునిశ్చిత తథ్యము.

**3. తత్వశుద్ధి:** ఈథరిక్ షీల్డ్ బ్రేక్ అవ్వాలి అంటే మనవలన జరగదు. దేవతల అనుగ్రహము కావాలి. స్వాధిష్ఠాన చక్రము యాక్టివేట్ అవ్వాలి అంటే, ఈథరిక్ ఫోర్స్ నుంచి, యాస్ట్రల్ ఫోర్స్ నుంచి లింక్ రావాలి, అంటే వరుణ దేవత యొక్క శక్తి కావాలి. ఈథరిక్ బాడీలో ఉన్న మణిపూరక చక్రానికి యాస్ట్రల్‌కి మధ్య షీల్డ్ బ్రేక్ అవ్వాలి అంటే అగ్ని దేవత యొక్క అనుగ్రహము కావాలి. ఈథరిక్‌లో ఉన్నటువంటి హార్ట్ సెంటర్‌కి, యాస్ట్రల్‌లో ఉన్న హార్ట్ సెంటర్‌కి మధ్య ఉన్నటువంటి షీల్డ్ చెదిరిపోవాలి అంటే హనుమంతుడు లేక వాయుదేవుడి యొక్క అనుగ్రహమే కావాలి. అందుకు ఈ దేవతల గురించి మాట్లాడుతున్నాను. మనము ఈనాడు అనుకున్నటువంటి దేవతల గురించి మాట్లాడటం లేదు. ఈ తత్వాల గురించి మాట్లాడుతున్నాను. పృథ్వి, జల, అగ్ని, వాయు, ఆకాశము, మనస్సు, బుద్ధి అనే తత్వాలన్నిటినీ కూడా సరిగా డెవలప్ చేయగలిగే శక్తి, గాయత్రి మంత్రము ఇస్తుంది. గాయత్రి మంత్రాన్ని ప్రతిరోజు 1000 సార్లు చేస్తే సహస్రారంతో పాటు అన్ని తత్వాలు డెవలప్ అవుతాయి.



జలతత్వము, అగ్నితత్వము, వాయుతత్వము ఆకాశతత్వమును మనము ఉపయోగించుకోగలిగి, పృథ్వితత్వములో మనము మార్పు చేసుకోవచ్చు. దానినే పంచోపచార పూజగా మనము చేస్తూ ఉంటాము. పంచోపచార పూజలో ఈ ఈథరిక్ ఫోర్స్ సెంటర్స్, యాస్ట్రల్ ఫోర్స్ సెంటర్స్ యొక్క యోగము జరగాలి. ఈ పంచోపచార పూజ ప్రతిరోజు చేస్తూ ఉంటే మెల్లిమెల్లిగా ఈథరిక్ వెబ్ యొక్క పొర చినిగిపోతుంది. అది ఎప్పుడైతే చిరిగిపోతుందో యాస్ట్రల్ కాన్షియస్‌నెస్ ఫిజికల్ కాన్షియస్‌నెస్‌లోకి వస్తుంది. దృష్టి దీని మీద కనుక పెట్టగలిగితే రామకృష్ణ పరమహంస చేసిన సాధన మీకు అర్థమౌతుంది. పుష్పాలు గంధాన్నిస్తాయి. గంధము – వాసన; పృథ్వి తత్వము. ఆయన గంధము కాళికాదేవికి అర్పించేవారు కాదు. తన మీద వేసుకునేవారు. అంటే తన పృథ్వితత్వాన్ని జాగృతము చేసుకొనటము కొరకు ఉపయోగించుకునేవారు. రామకృష్ణ పరమహంస యొక్క జీవితాన్ని ఇలా అర్థము చేసుకోవాలి.

పంచీకరణ విద్య ప్రకారము పంచతత్వాల గురించి ఇంకొద్దిగా వివరణ:

ఈ విద్య ప్రకారం మన శరీరంలోని ప్రతి అవయవము, మెదడులోని ప్రతి భాగము, ప్రతి కోరిక, సమస్త గుణ, కర్మ స్వరూప స్వభావాలు పంచభూతాల నుండి, పంచతన్మాత్రల నుండి కలుగుతాయి. ఇదంతా అనాత్మ తత్వము. దానిపై అధికారము, మోహము మనకు ఉండకూడదు.

**జలతత్వము:** నీటిలోని 'విశ్వ' అను పేరుగల విద్యుత్తుతో దేహము తేజోవంతమవుతుంది. సూర్యుని సప్తకిరణాలు ఆరోగ్యానికి మంచివని నిరూపించబడ్డాయి.

**అగ్నితత్వము:** హవనము ద్వారా అగ్నితత్వ లాభాన్ని పొందవచ్చు. హవనము వాయువును శుద్ధి చేస్తుంది. అగ్నిలో ఏ వస్తువైతే మండుతుందో అది భస్మముకాకుండా వాయుమండలములో సూక్ష్మమై వ్యాపిస్తుంది. వేరు వేరు వృక్ష సమిధల హవన సామాగ్రుల ఉపయోగము వేరు వేరుగా ఉంటుంది. దీనివలన శరీరము, మనస్సు ఆరోగ్యంగా ఉంచగల వాయు మండలం తయారౌతుంది. ఏ సమిధను, ఏ హవన సామగ్రిని అగ్నిలో వేస్తే ఏ ఉపయోగము వస్తుందో తెలపడానికే గాయత్రీయజ్ఞ విధానము వ్రాయబడింది.

**పృథ్వితత్వము:** కేవలము మట్టిలోనే విష నివారణకు ఉపయుక్తమైన అద్భుత శక్తి ఉంది. చేతులను మట్టితో రుద్ది శుద్ధి చేసుకొనే అలవాటు మనకుంది. ప్రాచీనకాలములో ఋషులు, మునులు, భూమిని తొలచి గుహలు తయారు చేసుకొని అందులో నివశించేవారు. అది,

వారి ఆరోగ్యము మీద మంచి ప్రభావం చూపించేది. తీర్థయాత్రల నిమిత్తము, ధర్మకార్యాల నిమిత్తము నడిచి వెళ్ళేవారు. పాదరక్షలు లేకుండా వట్టి కాళ్ళతో నడిచే సాంప్రదాయం ఉంది. తపోనిష్ఠులు కటిక నేలపైనే నిద్రిస్తారు.

**ఆకాశతత్వము:** ఆకాశతత్వము మిగిలిన నాలుగు తత్వాల కంటే సూక్ష్మతరం అవ్వటం వలన అధిక శక్తిశాలి అనొచ్చు. ఆకాశము యొక్క అస్థిత్వము నిస్సందేహంగా సత్యము.

ఈ క్రింది నాలుగు రకాల వాక్కులు లేక వాణి ఆకాశములో తరంగాల రూపంలో ప్రసారితమవుతుంటాయి. వ్యక్తి యొక్క ప్రభావాన్ని అనుసరించి అతడు ప్రసారము చేసిన శబ్దము, భావము, విచారము (ఆలోచన) సంకల్పము ఆకాశములో అంత ప్రబలమై ప్రసారము చేయబడుతుంది.

**వాణి రకాలు:**

1) **వైఖరీవాణి:** ఇది నోటినుండి వెలువడి చెవితో గ్రహింపబడుతుంది. దీనినే శబ్దమని పిలుస్తాము.

2) **మధ్యమావాణి:** పంకేతాలతో, ముఖాకృతితో, నేత్రభావ భంగిమల ద్వారా చెప్పబడుతుంది. దీన్నే భావము అంటాము.

3) **పశ్యంతీవాణి:** మనస్సు చేత ప్రసారము చేయబడి మనస్సు చేతనే గ్రహింపదగినది. దీనినే ఆలోచన అంటాము.

4) **పరావాణి:** ఇది ఆకాంక్ష, కోరిక, నిశ్చయము, ప్రేరణ, శాపము, పరదానము మొదలైన రూపాలలో అంత:కరణ యందు మెదులుతూ ఉంటుంది. దీనినే సంకల్పమని పిలుస్తారు.

మనచే నిర్మితమైన ఆలోచనా విచారధారలో, ఒక మౌలికమైన ఆకర్షణ శక్తి ఉంటుంది. అదే విధమైన ఆలోచనలు ఆకాశము నుండి మనచే ఆకర్షించబడతాయి. రేడియోను ఆన్ చేస్తే, ఆ ప్రత్యేకమైన స్టేషనులో ప్రసారమయ్యే కార్యక్రమాలు మాత్రమే వినిపిస్తాయి. ఇతర రేడియో స్టేషన్లు ప్రసారము చేసే కార్యక్రమాలు వినిపించవు. అదే విధంగా, మనకు తగిన ఆలోచనలను మాత్రమే మనము ఆకర్షించుకోగలుగుతాము.

**4. ఆసన ప్రాణాయామాలు:** ఆసనాలకు ఋషులు యోగసాధనలో చాలా పెద్ద పీఠం వేశారు. ఆరోగ్య రక్షణకేగాక వీటివలన మర్మస్థానము నందలి "హవ్యవాహ" "కవ్యవాహ" అనే నిద్రాణమై ఉన్న శక్తులను తట్టి లేపి క్రియాశీలము చేస్తాయి. ఆ మర్మస్థానాలు అతి కోమలమైనందున ప్రకృతి వాటిని చాలా సురక్షితంగా అట్టిపెట్టింది. సాధారణంగా బాహ్య ప్రభావము వాటివరకు ప్రసరించదు. అసనాల వలన వీటి సంరక్షణ జరుగుతుంది.



ఈ మర్మస్థానాల సంరక్షణలో ఎలాంటి బాధ కలిగినా, జీవితము సంకటంలో పడుతుంది. ఈ మర్మస్థానాలు ఛాతిలోను, కడుపులోను, ఎక్కువగా ఉన్నాయి. కంఠకూపము, స్కంధములు, పుచ్ఛము, మేరుదండము మరియు బ్రహ్మరంధ్రానికి సంబంధించి 33 మర్మస్థానాలున్నాయి. వీటికి ఎలాంటి అఘాతము కలిగినా, రోగ విశేష కారణాల వికృతి కలుగుతుంది.

శిరస్సులో, మొండెంలో ఉన్న మర్మస్థానాలలో 'హవ్యవాహ' ధన విద్యుత్తు ఉంటుంది. చేతులలో, కాళ్ళల్లో "కవ్యవాహ" ఋణ విద్యుత్తు ఉంటుంది. వీటి రెండింటి సంతులనము చెడిపోతే పక్షవాతము, అర్ధాంగము, సంధివాతము మొదలైన ఉపద్రవాలు సంభవిస్తాయి. మంచి ఆహారవిహారాలు, విశ్రాంతి, వ్యాయామము అన్నీ సక్రమంగా ఉన్నప్పటికి అప్పుడప్పుడు మనిషిలోని మర్మస్థానాలు అజ్ఞాత సూక్ష్మ కారణాల వల్ల వికృతి పొందే అవకాశము ఉంది. తాడిత శక్తులు సంతులనాన్ని కోల్పోవడం వల్ల వ్యాధులు, బలహీనతలు చుట్టుముట్టి యోగసాధన చేసే సమయంలో బాధలు కలుగుతాయని, వాటిని దూరము చేయడానికి దీర్ఘకాలము ప్రయోజనాలు, అనుభవము ద్వారా "అసనక్రియను" ఆవిష్కరించారు.

ఆసనాల యొక్క ప్రభావము సరాసరి మన మర్మస్థలాలమీద పడుతుంది. నిల్వ ఉన్న వికారాలు తొలగిపోయి, ఎల్లప్పుడూ పరిశుద్ధంగా ఉండటం వల్ల కొత్త వికారాలు చేరవు. మర్మస్థానం యొక్క శుద్ధి, స్థిరత్వము, పరిపుష్టి కోసం ఆసనాలు వాటి పద్ధతిలో అవి సర్వోత్తము ఉపచారాలుగా పేర్కొనబడ్డాయి.

మర్మస్థానాల యొక్క సంరక్షణకు ఉపకరించే కొన్ని రకాల ఆసనాలు:

1. సర్వాంగాసనము

2. బద్ధపద్మాసనము

3. పాదహస్తాసనము

4. ఉత్కటాసనము

5. పశ్చిమోత్తాసనము

6. సర్వాసనము

7. ధనురాసనము

8. మయూరాసనము

వీటన్నింటివలన కలిగే లాభము ఒక్క సూర్యనమస్కారంతో లభిస్తుంది. ఈ ఒక్క ఆసనము అనేక ఆసనాలకు సమానము.

గాయత్రీ సాధకులు ఎక్కువగా సూర్యనమస్కారాలు చేస్తే మంచిది. సూర్యనమస్కారం వలన కలిగే లాభం చాలా మహత్యాన్ని కలిగి ఉంటుందని యుగద్రష్ట, వేదమూర్తి, తపోనిష్ట పండిత శ్రీరామ శర్మ ఆచార్య, అఖిల గాయత్రీ పరివార్ సంస్థాపకులు వారి అనుభవంగా తెలిపారు. కానీ, మిగతా ఆసనాలు కూడా అవసరమే. లాభదాయకము కూడ. శ్రీ రామ్‌దేవ్ బాబా గారి ఆసన ప్రాణాయామాలు ప్రస్తుత కాల పరిస్థితులలో విశిష్టమైనవిగా చెప్పవచ్చు.

**5. సోఽహం ధ్యానము:-** సోఽహం అనగా, సా - ఒ - హ - మ్, అంటే 'సహ' ఇంకా 'ఓం'. శ్వాస తీసుకున్నప్పుడు, 'స', 'హ' ని, 'ఒ' మరియు 'మ్' తో కలిసినప్పుడు 'సోహం' అవుతుంది.

భౌతిక శరీరములో గుండె లబ్, డబ్ కొట్టుకున్నట్లుగా, ప్రాణమయ శరీరము సోహం తరంగాలకు స్పందిస్తుంది. ఈ తరంగాలు 24 గంటలు ప్రాణమయ శరీరంలో ప్రవహిస్తుంటాయి. గాయత్రీ మంత్ర సాధనతో ప్రాణశక్తిని పెంచుకోవచ్చని పూజ్యగురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్య గారు గాయత్రీ మహావిజ్ఞాన్‌లో తెలియజేసారు.

సమయము ⇌ డబ్బు ⇌ ప్రాణము:

సమయానికి, డబ్బుకి, ప్రాణానికి సంబంధముంది. గుప్త విజ్ఞానానికి చెందిన అతి గొప్ప గురువు, జ్వాలాకుల్ మహర్షి ఏమన్నారంటే, డబ్బే సమయమని. అందుకేనేమో, మన పెద్దలు అంటుంటారు, మనిషి ముందుగా సమయాన్ని వృధా చేస్తాడు, తరవాత సమయము మనిషిని వృధా చేస్తుంది అని. అంటే, దివ్యమైన ఈ ప్రాణాని కూడా వృధాచేసినట్లే కదా!




ఈ విషయంలో పూజ్య గురుదేవ్ శ్రీరామ శర్మ ఆచార్య గారు ఒక అడుగు ముందుకు వేసి అన్నదేమంటే, "ఘనీభవించిన ప్రాణ రూపమే డబ్బు" అని. వారి మాటల్లో "నా జేబులో చిల్లిగవ్వలేదు, కాని కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయి". ఈ విధంగా, ఒక్క జీవిత కాలంలో, ఐదు జీవిత కాలాలు పనిచేసి 19 వ శతాబ్దపు గురువులలో ఆణిముత్యంగా నిలిచారు.

గురుదేవులు 24 కోట్ల గాయత్రీ అనుష్ఠానముతో సాధించిన విజయమిది. దేవ మానవులకు తప్ప, సాధారణ మనిషికి దుస్సాధ్యమైన విజయము ద్వారా సమయము ⇌ డబ్బు ⇌ ప్రాణలకి మధ్య సంబంధముతో కేవలము మనిషినే కాదు, యుగాన్నే పరివర్తనము చేయవచ్చని నిరూపించిన యుగఋషి.

రాబోయే రోజుల్లో ఈథరిక్ డబుల్ మెడిసిన్‌లో చాలా ప్రముఖ పాత్ర వహిస్తుందనడంలో సందేహము లేదు.

'సర్వేజనా సుఖినోభవంతు'

ఓం శాంతిః శాంతిః శాంతిః




**జీవాత్మ పరమాత్మల కలయిక**